తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 25.03.2025 | సంపుటి : 11 సంచిక : 251 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంపు

**పెన్షన్లును కూడా..**

**24శాతం మేర పెంచుతూ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**పార్లమెంటు సభ్యులకు ప్రతి నెలా అందే వేతనాలు, పెన్షన్లును కేంద్రం పెంచింది. ద్రవ్యోల్బణ సూచీ ఆధారంగా ఎంపీల జీతాన్ని దాదాపు 24 శాతం మేర పెంచుతూ

మిగతా 2లో..





## శ్రవణ్‌కుమార్‌కు సుప్రీంలో ఊరట

**ఫోన్ ట్యాపింగ్ కేసులో కఠిన చర్యలు తీసుకోవద్దని ధర్మాసనం ఆదేశం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రైవేటు ఛానెల్ ఎండీ శ్రవణ్ కుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.పిటిషన్‌పై విచారణ చేపట్టిన

మిగతా 2లో..



# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు

## ఢిల్లీలో అధిష్టానంతో సీఎం రేవంత్‌రెడ్డి చర్చలు

- రాహుల్,ఖర్గే,కేసీ వేణుగోపాల్‌తో ముఖ్యమంత్రి కీలక సమావేశం
- హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్
- తెలంగాణలో తాజా పరిస్థితులపై అమలవుతున్న కార్యక్రమాలపైనా ఢిల్లీ పెద్దలకు వివరించిన సీఎం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**

తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలు ఢిల్లీలోని ఇందిరాభవన్‌లో ఆ పార్టీ అగ్రనేతలతో భేటీ అయ్యారు. ఢిల్లీకి వెళ్లిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా ఉన్నారు. తెలంగాణలో ప్రస్తుతం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, కేబినెట్ విస్తరణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.మరోవైపు, తెలంగాణలో అమలవుతున్న కార్యక్రమాలపైనా ఏఐసీసీ అధిష్ఠానంలోని పెద్దలతో చర్చించనున్నట్లు సమాచారం. ఎన్నికల సమయంలో

మిగతా 2లో..

## తానా సదస్సుకు సీఎంకు ఆహ్వానం

**హైదరాబాద్(జనంసాక్షి):**ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖలును ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను

మిగతా 2లో..

## ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయకచర్యలను వేగవంతం చెయ్యండి

**సీనియర్ ఐఏఎస్‌కు పర్యవేక్షణ బాధ్యతలు**

**సీఎస్‌ను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**ఎస్ఎల్‌బిసి ఘటనలో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. సహాయక చర్యల్లో పురోగతిపై సీఎం మంత్రులు, ఉన్న తాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు చేపట్టిన చర్యలను అధికారులు

మిగతా 2లో..

## రుణమాఫీపై చర్చించే నైతిక అర్హత బీఆర్‌ఎస్‌కు లేదు

**అకాల వర్షంతో 11,298 ఎకరాల్లో పంట నష్టం జరిగింది**

**ఈ మేరకు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది**

**పూర్తి నివేదిక వచ్చాక పరిహారం చెల్లిస్తాం:మంత్రి తుమ్మల**



**హైదరాబాద్(జనంసాక్షి):** రైతులకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాలన్నింటినీ మొదటి పంటకాలంలోనే మాఫీ చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్రంలో అస్తవ్యస్త ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ సాహసోపేతంగా రూ.20,616.89 కోట్ల రుణాలను మాఫీ చేసి, 25,35,964 మంది రైతులకు రుణవిముక్తి కల్పించి నిబద్ధతను చాటుకుందని వివరించారు. రుణమాఫీ పథకాన్ని అమలుచేయలేక రెండు పర్యాయాలు చేతులెత్తేసిన భారాస నేతలకు తమ ప్రభుత్వాన్ని విమర్శించే నైతికహక్కు లేదన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో మంత్రి తుమ్మల విలేకరు లతో మాట్లాడారు. "రూ.లక్ష వరకు రుణమా ఫీ చేస్తామని 2014లో హామీ ఇచ్చిన భారాస ప్రభుత్వం.. దాని అమలులో నాలుగేళ్లపాటు జాప్యం చేసింది. ఫలితంగా

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీఎన్నికకు షెడ్యూల్ విడుదల



- 28 న నోటిఫికేషన్.. అదే రోజు నామినేషన్ల స్వీకరణ
- ఏప్రిల్ 4న నామినేషన్లకు చివరి తేదీ.. 7న పరిశీలన
- 9న ఉపసంహరణకు చివరి గడువు
- 23న పోలింగ్.. 25న కౌంటింగ్

2లో



## ఆర్‌ఎస్‌ఎస్ నీడలో దేశీయ విద్య

**జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నాలో రాహుల్ గాంధీ ఆగ్రహం**

**న్యూఢిల్లీ,మార్చి 24(జనంసాక్షి):**భారతీయ విద్యావ్యవస్థను రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ నాశనం చేస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ధ్వజమెత్తారు. ఎన్ఇపి 2020, యుజిసి ముసాయిదా నిబంధనలు, పేపర్ లీక్‌లకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో చేపట్టిన నిరసనలో రాహుల్‌గాంధీ పాల్గన్నారు. విద్యార్థులనుద్దేశించి రాహుల్‌గాంధీ మాట్లాడారు. మన విద్యావ్యవస్థ

మిగతా 2లో..

## 'గ్రూప్-1' పేపర్ల రీవాల్యుయేషన్ జరిపించాలి



**మూల్యాంకనంలో నాణ్యత లేదని హైకోర్టులో అభ్యర్థుల పిటిషన్**

**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ధర్మాసనం నోటీసులు**

**హైదరాబాద్,మార్చి 24(జనంసాక్షి):** గ్రూప్-1 అభ్యర్థులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష పేపర్లను రీవాల్యుయేషన్ జరిపించాలంటూ హైకోర్టులో అభ్యర్థులు పిటిషన్ వేశారు. మూల్యాంకనం లోపభూయిష్టంగా జరిగిందని పిటిషనర్లు తెలిపారు. 18 రకాల సబ్జక్టులుంటే 12 సబ్జక్టుల నిపుణులతోనే దిద్దించారన్నారు.

మిగతా 2లో..



## జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తేయాలి

**స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వినతి**

**హైదరాబాద్(జనంసాక్షి):**సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిపై ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిసి విజ్ఞప్తి చేశారు. స్పీకర్‌ను కలిసిన వారిలో జగదీశ్ రెడ్డి, హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్

## నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు?

**అందుకు ఆధారాలు ఏవీ?:జగదీశ్‌రెడ్డి**

వార్త 2లో

## ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడిగించేది లేదు

**నెలాఖరు వరకు 25శాతం రాయితీతో అమలు**

**త్వరలోనే భూముల విలువ పెంపు : మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్(జనంసాక్షి):**ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడగించే ఆలోచన లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ పర్మిషన్ ఇప్పుడు కాకుండా ఇళ్ళు కట్టేటప్పుడు కావాలంటే అప్పుడు వందశాతం ఎల్‌ఆర్‌ఎస్ కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు ఆశించిన మేర స్పందన ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌పై మంత్రి పొంగులేటి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ గడువు మార్చ్ 31 వరకు ఉందని.. ఆలోపు చేసుకున్న వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని తెలిపారు. సోమవారం మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో భూవిలువలను పెంచబోతున్నామని తెలిపారు. త్వరలో భూ సర్వే కోసం ప్రతీ మండలానికి సర్వేయర్, డిప్యూటీ-సర్వేయర్‌ను నియమిస్తామని.. అలాగే లైసెన్డ్ సర్వేయర్‌లకు అవకాశం ఇస్తామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్డ్ సర్వేయర్లు ఉన్నారని వీరికి శిక్షణ ఇచ్చి అవకాశం కల్పిస్తామన్నారు. సాదాబైనామాల విషయంలో కొత్త దరఖాస్తు లను స్వీకరించమని తేల్చి చెప్పారు. పాత దరఖాస్తులలో 13 లక్షల అప్లికేషన్లను గత ప్రభుత్వం తరస్కరించిందని దరఖాస్తు తిరస్కరణకు గురైనవారు అప్పిలేట్ ఆథారిటిలో అప్పీల్ చేసుకోవచ్చని తెలిపారు. కేంద్రం ప్రధాని అవాస్ యోజన కింద అర్బన్ ఏరియాలో 1 లక్ష 13 వేల ఇళ్లను మంజూరు చేశామని చెప్పారు. అర్బన్ ఏరియాలో కట్టే ఇళ్లకు కేంద్రం రూ.1.50 లక్షలు మాత్రమే ఇస్తుందని.. మిగతాది రాష్ట్ర ప్రభుత్వం భరిస్తోందని తెలిపారు.

మిగతా 2లో..



## అభిషేక్ మహంతికి హైకోర్టులో ఊరట

**క్యాట్‌లో విచారణ తేలేవరకు రిలీవ్ చేయవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు**

**హైదరాబాద్(జనంసాక్షి):**

ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ తేలేవరకు తెలంగాణ నుంచి ఆయన్ను రిలీవ్ చేయవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఇటీవల అభిషేక్ మహంతిని కేంద్ర హెూంశాఖ ఏపీకి వెళ్లాలని ఆదేశించింది. కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన క్యాట్‌ను ఆశ్రయించారు. క్యాట్‌లో విచారణ ముగిసేవరకు రిలీవ్ చేయవద్దని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈక్రమంలో ఆయన పిటిషన్‌ను త్వరగా తేల్చాలని క్యాట్‌ను హైకోర్టు ఆదేశించింది. అక్కడ విచారణ తేలేవరకు తెలంగాణ నుంచి రిలీవ్ చేయవద్దని తెలిపింది.



## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ..

**సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం**

వార్త 9లో

## విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు టాస్క్‌ఫోర్స్..

**ఏర్పాటుకు 'సుప్రీం' ఆదేశాలు**

వార్త 2లో

## విద్యార్థి వీసాల్లో భారీ కోత

**41% దరఖాస్తులు తిరస్కరించిన అమెరికా**

**వాషింగ్టన్(జనంసాక్షి):**విదేశాల్లో పైచదువులు చదవాలన్నది చాలామంది కల. అందులోనూ అమెరికాలో ఉన్నతవిద్య అభ్యసించేందుకు మరింత ఎక్కువ ఇష్టపడుతుంటారు. అలా చాలా దేశాల నుంచి ఏటా ఎంతోమంది విద్యార్థులు అగ్రరాజ్యానికి వెళ్తుంటారు. అయితే, గత కొంతకాలంగా ఈ విద్యార్థి వీసాల సంఖ్యకు అమెరికా సర్కారు భారీగా కత్తెర వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41శాతం వీసా దరఖాస్తులను తిరస్కరించింది. దశాబ్దం క్రితంతో పోలిస్తే వీసాల తిరస్కరణ దాదాపు రెట్టింపు కావడం గమనార్హం. అమెరికా విదేశాంగ శాఖ గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసాల కోసం 6.79 లక్షల దరఖాస్తులు రాగా.. ఇందులో 2.79 లక్షల (దాదాపు 41శాతం) దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు.అంతకుముందు 2022-23 ఆర్థిక సంవత్సరంలో 6.99 లక్షల దరఖాస్తుల్లో 2.53 లక్షల (36శాతం) అప్లికేషన్లకు అధికారులు ఆమోదం తెలపలేదు.2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థి




వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా.. 1.73లక్షల (23 శాతం) అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. నాటితో పోలిస్తే గతేడాది సంఖ్య దాదాపు రెట్టింపుగా ఉంది. అయితే, దేశాలవారీగా తిరస్కరణకు గురైన వారి సంఖ్యను అమెరికా వెల్లడించలేదు. కానీ, గతేడాది డిసెంబరు 9 నాటి వరకు ఉన్న గణాంకాల ప్రకారం.. 2024 సంవత్సరం తొలి 9 నెలల్లో భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలు 38శాతం తగ్గినట్లు తెలిసింది. కొవిడ్ తర్వాత భారతీయ

మిగతా 2లో..



## ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం

**దాడిలో తొమ్మిది మంది మృతి**


**కీవ్(జనంసాక్షి):**ఓవైపు కాల్పుల విరమణ చర్చలకు సిద్ధమవుతూనే ఉక్రెయిన్‌పై రష్యా దాడులను కొనసాగిస్తోంది. తాజాగా ఆదివారం తెల్లవారుజామున జరిపిన డ్రోన్ల దాడిలో తొమ్మిది మంది మృతి చెందారు.పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఖార్కివ్, సుమి, చెర్నిహివ్, ఒడెసా, డొనెట్స్క్ ప్రాంతాలతోపాటు రాజధాని కీవ్‌పైనా ఐదు గంటలకు పైగా రష్యా దాడులు కొనసాగాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు.గగనతల

మిగతా 2లో..

## గాజా విలవిల

**ప్రముఖ ఆస్పత్రిపై ఇజ్రాయెల్ ముప్పేట దాడులు**

**ఇద్దరు హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యులు మృతి**




**దేర్ అల్ బల్(జనంసాక్షి):** గాజాపై ఇజ్రాయెల్ నిరంతర దాడులకు తెగబడుతోంది. తాజాగా ఇజ్రాయెల్ సైన్యం దక్షిణ గాజాలోని ప్రముఖ ఆస్పత్రిపై దాడి చేసింది.ఈ దాడిలో ఒకరు మరణించగా, పలువురు గాయపడ్డారు. ఇజ్రాయెల్ దాడుల అనంతరం ఆసుపత్రిలో భారీ అగ్నిప్రమాదం సంభవించిందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. అంతకుముందు దక్షిణ గాజా ప్రాంతంలో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో హమాస్ సీనియర్ నాయకునితో సహా 26 మంది పాలస్తీనియన్లు మృతిచెందారు. ఖాన్ యూనిస్ నగరంలోని నాసర్ ఆసుపత్రిని లక్ష్యంగా చేసుకుని తాజాగా దాడి జరిగిందని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఇటీవల ఇజ్రాయెల్ వైమానిక దాడులతో గాజాలో యుద్ధాన్ని తిరిగి ప్రారంభించింది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో మృతులు, గాయపడిన వారిని నాసర్ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మరోవైపు ఇజ్రాయెల్ సైన్యం ఆసుపత్రిపై దాడిని ధృవీకరించింది. యాక్టివ్‌గా ఉన్న హమాస్ ఉగ్రవాదులపై దాడి జరిగిందని తెలిపింది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో ఇప్పటివరకూ 50 వేల మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని గాజా ఆరోగ్య

మిగతా 2లో..



# మహిళలు ఉన్నతంగా ఎదగాలి

## ఉప్పల శ్రీనివాస్ గుప్త



**హైదరాబాద్(జనంసాక్షి):** మహిళలు ఉన్నతంగా ఎదగాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.కీర్తి ఆర్ట్స్ అకాడమీ బిందు ప్రియా ఆధ్వర్యంలో జీపీ బిర్లా సైన్స్ సెంటర్ కాంప్లెక్స్ హైదరాబాద్లో జరిగిన ఉగాది ఫెస్టివల్ , ఉమెన్ డే సెలబ్రేషన్స్ -2025 బహుమతుల ప్రధానోత్సవం లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " మహిళలు సమాజానికి మూలస్తంభాలు. వారు కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని ముందుకు నడిపించే శక్తివంతమైన వ్యక్తులు. వారి కృషి, త్యాగం, అభిప్రాయ స్వాతంత్ర్యం మన అందరికీ ప్రేరణ. ప్రతి మహిళకు గౌరవం, సమానత్వం, ప్రోత్సాహం అందించేందుకు మనమందరం కృషి చేద్దాం.మహిళా శక్తి దేశ అభివృద్ధికి పునాది అని స్త్రీ సమాజానికి ప్రేరణ, పురోగతికి మార్గదర్శి అని స్త్రీలు ముందుకెళ్తే సమాజం అభివృద్ధి చెందుతుంది.మహిళా శక్తికి దారి చేసేద్దాం అని ప్రతి మహిళ గౌరవించబడే, స్వేచ్ఛగా తన కలలను నెరవేర్చుకునే సమాజాన్ని నిర్మించేందుకు మనమందరం కృషి చేద్దాం అని ఆయన అన్నారు.ఫిలిం టీవీ ఆర్టిస్ట్ రాజేంద్ర, దైవజ్ఞ శర్మ, మెట్రో టీవీ సీఈవో జయ ప్రసాద్ వసంత రాయులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణకు కసరత్తు

ప్రజలకు ఇచ్చిన హామీలు, అమలు చేసినవి, పెండింగ్లో ఉన్నవాటిపై ఈ భేటీలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిశాక ఉగాది నాటికి మంత్రివర్గ విస్తరణ పూర్తయ్యే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.ఇటీవల రెండు రోజుల కిందట సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర నాయకులు దాదాపు రెండు గంటలపాటు చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇవాళ ఉన్నఫలంగా పార్టీ అధిష్ఠానం పిలుపుతో ఈ సాయంత్రం కాంగ్రెస్ పెద్దలతో జరిగే సమావేశంలో మంత్రివర్గ విస్తరణే ప్రధాన అంశంగా చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీ మేరకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్‌లను మంత్రి వర్గంలోకి తీసుకోవాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్న ఆరింటిలో రెండు మంత్రి పదవులు అధిష్ఠానం కోటా కింద పోతే మరో నాలుగు మాత్రమే మిగులుతాయి. అందులో ఒకటి ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రాతినిథ్యం లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని రాష్ట్ర కమిటీ యోచిస్తోంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజక వర్గం నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్ ఒక్కడికి అందరి నుంచి మద్దతు లభిస్తోంది. ఒక మైనార్టీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని యోచిస్తున్నప్పటికీ ఆ స్థాయిలో ఎవరు కనిపించకపోవడంతో అందుబాటులో ఉన్న మండలి సభ్యులను ఇందుకు రంగంలోకి దింపుతారా అనేది స్పష్టత రాలేదు. ఇప్పటి వరకు జరిగిన సంఘటనలను బట్టి చూస్తే విజయశాంతి పేరు బాగా ప్రచారం జరుగుతోంది. పార్టీ అధిష్ఠానంతో చర్చించిన తర్వాత వాస్తవ పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉంది.



# ఎస్ఎల్‌బిసి టన్నెల్ సహాయకచర్యలు వేగవంతం చెయ్యండి

సీఎంకు వివరించారు. అనంతరం అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. టన్నెల్ వద్ద సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ఆదేశించారు. నిపుణుల కమిటీ సూచనలను తీసుకుంటూ కేంద్రం నుంచి అవసరమైన అనుమతులు తీసుకుని రెస్క్యూ ఆపరేషన్‌లో ముం దుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఆయా విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్ దగ్గర ఫిబ్రవరి 22వ తేదీ ఉదయం ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రిటైనింగ్ వాల్ కడుతుండగా 14వ కిలో మీటర్ వద్ద 3 మీటర్ల మేర పైకప్పు కుంగిపోయింది.. రిటైనింగ్ వాల్ కూలి టన్నెల్‌లో రింగులు విరిగిపడడంతో.. విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ ఘటనలో 8 మంది కార్మికులు టన్నెల్‌లో చిక్కుకుపోయారు. భారీగా బురద, నీరు ఉబకడంతో పాటు- ధ్వంసమైన టన్నెల్ బోరింగ్ మిషన్ పరికరాలు రెస్క్యూ ఆపరేషన్ ఛాలెంజింగ్‌గా మారాయి. అయినప్పటికీ సహాయక బృందాలు తీవ్రంగా కృషి చేసి ఘటన స్థలం వద్దకు చేరుకున్నాయి. టన్నెల్ వద్ద దాదాపు నెల రోజులుగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నాయి. ఎట్టకేలకు 16వ రోజు ఓ కార్మికుడి డెడ్ బాడీని వెలికితీశాయి. మిగిలిన ఏడుగురి మృతదేహాలను బయటకు తీసేందుకు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది.

# తానా సదస్సుకు సీఎంకు ఆహ్వానం

కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

# హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామి నేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

# శ్రవణ్‌కుమార్‌కు సుప్రీంకోర్టులో ఊరట

సర్వోన్నత న్యాయస్థానం.. శ్రవణ్ కుమార్‌పై కఠిన చర్యలు తీసుకోవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. పోలీసుల విచారణకు సహకరించాలని శ్రవణ్‌ను ఆదేశించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను జస్టిస్ బీవీ నాగరత్న ధర్మాసనం ఏప్రిల్ 28కి వాయిదా వేసింది. భారాస ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో శ్రవణ్ కుమార్ నిందితుడిగా ఉన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు... హైకోర్టు న్యాయమూర్తుల ఫోన్లు కూడా అక్రమంగా ట్యాపింగ్ చేసిన వ్యవహారంలో శ్రవణ్ కీలకంగా వ్యవహరించినట్లు ఆరోపణలున్నాయి.శ్రవణ్ కుమార్ తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపించారు. ఆయనకు అరెస్టు నుంచి మధ్యంతర రక్షణ కల్పించాలని కోర్టును కోరారు. శ్రవణ్ కుమార్ అందుబాటులో ఉంటారని, విచారణకు సహకరిస్తారని శేషాద్రి నాయుడు పేర్కొన్నారు. ఇప్పటివరకు పోలీసులు సీఆర్‌పీసీ సెక్షన్ 41%ూ% కింద ఒక్క నోటీసు కూడా ఇవ్వలేదని వెల్లడించారు. అయితే, నిందితుడికి ఎలాంటి రక్షణ ఇవ్వొద్దని రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టును కోరారు. శ్రవణ్ కుమార్ తప్పించుకుని అమెరికా వెళ్లిన నేపథ్యంలో ఆయనపై రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసినట్లు ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఏడాది కాలంగా పరారీలోనే ఉన్నారని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు.ఇవాళ శ్రవణ్ కుమార్‌ను అరెస్టు చేస్తున్నారా.. అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రస్తుతం ఆయన అమెరికాలో ఉన్నందున రాష్ట్ర ప్రభుత్వం అరెస్ట్ చేయలేదని శేషాద్రి నాయుడు తెలిపారు. శ్రవణ్ కుమార్‌కి మధ్యంతర రక్షణ ఇవ్వకపోతే అతను భారతదేశానికి రాడని.. ముందు అతన్ని దేశానికి రానివ్వండి అని ధర్మాసనం పేర్కొంది. విచారణకు రావాలని నోటీసు అందితే భారత్‌కు వచ్చి విచారణకు సహకరించాలని శ్రవణ్ కుమార్‌ను ధర్మాసనం ఆదేశించింది.

# ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించేది లేదు

రూరల్ ఏరియాకు సంబంధించి కేంద్రం ఇంకా ఎలాంటి క్లారిటీ- ఇవ్వలేదని పేర్కొన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డితో విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపై మంత్రి పొంగులేటి స్పష్టత ఇచ్చారు. తనకు, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డికి మధ్య ఎలాంటి సమస్య లేదని చెప్పారు. అనిరుధ్ రెడ్డితోనే కాకుండా ఇతర ఏ ఎమ్మెల్యేతో కూడా విభేదాలు లేవన్నారు

# ఆర్ఎస్ఎస్ నీడలో దేశీయ విద్య

ఆర్ఎస్ఎస్ చేతుల్లోకి వెళితే దేశం నాశనమౌతుందని, ఉపాధి అంతరించిపోతుందని అన్నారు. ఆర్ఎస్ఎస్ నామినేట్ చేసిన అభ్యర్థులే ఇప్పుడు దేశమంతటా యూనివర్శిటీ-ల్లో వైస్ ఛాన్సలర్లుగా ఉన్నారని, ప్రస్తుతం రాష్ట్ర యూనివర్శిటీ-ల్లోనూ విసిలను ఆర్ఎస్ఎస్ నామినేట్ చేస్తోందని అన్నారు. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం అతిపెద్ద సమస్యగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని రోజుల క్రితం ప్రధాని కుంభమేళా గురించి ప్రస్తావించారు, కానీ ఉపాధి గురించి మాత్రం మాట్లాడలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ యువతను నిరుద్యోగులుగా మార్చిందని మండిపడ్డారు. ఉపాధి గురించి మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని విద్యార్థులకు సూచించారు. దేశంలోని సంపదనంతా అంబానీ, అదానీలకు పంచిపెడుతోందని, అన్ని ప్రభుత్వ సంస్థలను ఆర్ఎస్ఎస్‌కు అప్పగించడం బిజెపి-ఆర్ఎస్ఎస్ మోడల లక్ష్యమని అన్నారు. మనమందరం ఐక్యంగా వారిని తిప్పికొట్టాలని అన్నారు.

# పార్లమెంటు సభ్యుల వేతనాలు పెంపు

పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది.దీంతో ఒక్కో ఎంపీ వేతనం నెలకు రూ.లక్ష నుంచి రూ.1.24లక్షలకు పెరగనుంది. అలాగే, సిట్టింగ్ సభ్యుల రోజువారీ భత్యాన్ని రూ.2వేల నుంచి 2,500కు పెంచుతున్నట్లు పేర్కొంది. మాజీ పార్లమెంటు సభ్యులకు ప్రస్తుతం ఇస్తున్న పెన్షన్‌ను రూ.25వేల నుంచి రూ.31వేలకు పెంచుతున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించింది. పెంచిన ఈ వేతనాలను 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపజేస్తున్నట్లు తెలిపింది.

# విద్యార్థి వీసాల్లో భారీ కోత

విద్యార్థులకు వీసాలు ఈ స్థాయిలో తగ్గడం ఇదే తొలిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల డేటా ప్రకారం.. 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య 64 వేల మంది భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాలను జారీ చేశారు. అంతకుముందు 2023 ఇదే సమయంలో ఈ సంఖ్య 1.03 లక్షలుగా ఉండటం గమనార్హం. ఎఫ్-1 వీసా అనేది నాన్-ఇమిగ్రెంట్ వీసా. ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు అమెరికాలో ఫుల్ టైమ్ విద్యను అభ్యసించేందుకు ఈ వీసా అనుమతినిస్తుంది.

# విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు టాస్క్‌ఫోర్స్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**విద్యాసంస్థల్లో విద్యార్థులు తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతుండడంపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఐఐటీ-దిల్లీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడబానికి గల కారణాలపై విచారణ చేపట్టాలని జస్టిస్ జె బి పార్దివాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పోలీసులను ఆదేశించింది. ఉన్నత విద్యాసంస్థల్లో విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు, ఆత్మహత్యలను నివారించేందుకు 'నేషనల్ టాస్క్‌ఫోర్స్'ను ఏర్పాటు చేయాలని న్యాయస్థానం అధికారులకు ఆదేశాలు జారీ చేసింది."విద్యార్థుల భద్రత, శ్రేయస్సు కోసం చర్యలు తీసుకునే బాధ్యత ప్రతి విద్యాసంస్థపై ఉంది. కాబట్టి క్యాంపస్ పరిధిలో ఆత్మహత్య వంటి ఏదైనా దురదృష్టకర సంఘటన జరిగినప్పుడు యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి.. ఎఫ్ఐఆర్ నమోదు చేయాలి. అది వారి ప్రాథమిక విధి. దీనికి పోలీసులు కూడా సరైన సమయంలో స్పందించి వేగంగా చర్యలు తీసుకోవాలి" అని ధర్మాసనం పేర్కొంది. విద్యార్థులు మానసిక కుంగుబాటు, ఒత్తిడికి లోనవ్వకుండా వివిధ కార్యక్రమాలు నిర్వహించడం, సామాజిక సంస్థలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మొదలైన చర్యలు చేపట్టాలని సూచించింది.ఇటీవల కాలంలో విద్యార్థుల్లో తీవ్రమవుతున్న ఒత్తిడి, మానసిక సమస్యలను వారు ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని కోర్టు పేర్కొంది. వాటికి దారితీసే అంతర్గత కారణాలను నివారించడానికి సరైన మార్గదర్శకాలను రూపొందించాల్సిన సమయం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేసింది. విద్యార్థుల మానసిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి, ఉన్నత విద్యా సంస్థల్లో ఆత్మహత్యలను నివారించడానికి జాతీయ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ విభాగానికి సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎస్ రవీంద్ర భట్ నాయకత్వం వహిస్తారని పేర్కొంది.

# రుణమాఫీపై చర్చించే నైతిక అర్హత బీఆర్ఎస్‌కు లేదు

**- 11,298 ఎకరాల్లో పంట నష్టం జరిగింది**
**- ఈ మేరకు ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది**
**- పూర్తి నివేదిక వచ్చాక పరిహారం చెల్లిస్తాం:మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

రైతులపై రూ.2,630 కోట్ల వడ్డీ భారం పడింది. 2018లో కూడా రుణమాఫీ పథకాన్ని నాలుగేళ్లు ఆపి ఆఖరి సంవత్సరంలో ఎన్నికలకు ముందు సగం మందికే అమలు చేసింది. గత ఎన్నికల సందర్భంగా రైతులకు ఇచ్చిన మాట ప్రకారం మా ప్రభుత్వం 2024లో రుణమాఫీ పథకాన్ని అమలు చేసి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచింది. అందుకు మా ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి విమర్శించడం భారాస కుటిలబుద్ధికి నిదర్శనం. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను ఈ సంవత్సరం పునరుద్ధరిస్తున్నాం. ఇష్టారాజ్యంగా మాట్లాడితే భారాస నేతలను ప్రజలే తరిమికొడతారు" అని తుమ్మల పేర్కొన్నారు. ఈ ఏడాది మార్చి 21 నుంచి 23 వరకు వడగళ్ల వానలతో పంట నష్టం సంభవించింది. పంట నష్టంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక అందింది. దీనికి సంబంధించి తుది నివేదిక రూపొందించాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. 13 జిల్లాల్లోని 64 మండలాల్లో 11,298 ఎకరాల్లో నష్టం జరిగినట్లు అంచనా వేశామని ఆయన తెలిపారు. 6,670 ఎకరాల్లో వరి, 4,100 ఎకరాల్లో మొక్కజొన్న పంటలకు నష్టం జరిగిందన్నారు. 309 ఎకరాల్లో మామిడి, ఇతర పంటలకు నష్టం జరిగిందని పేర్కొన్నారు. పూర్తి నివేదిక వచ్చాక పరిహారం చెల్లింపునకు చర్యలు చేపడతామన్నారు.

# జగదీశ్‌రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తేయాలి

గడ్డం ప్రసాద్‌కుమార్ మార్చి 13న అసెంబ్లీలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సెషన్ పూర్తయ్యే వరకు సభ నుంచి జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఈ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకు జగదీశ్‌రెడ్డి సభకు హాజరయ్యే అవకాశం లేదు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తీర్మానాన్ని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సభలో ప్రవేశపెట్టగా, జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

# నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు?

## అందుకు ఆధారాలు ఏవీ?:జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):**శాసనసభ సమావేశాలను ఇష్టారీతిన నిర్వహిస్తున్నారని భారాస ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి ఆరోపించారు. ఈనెల 27 వరకు బడ్జెట్ సమావేశాలకు హాజరుకాకుండా ఆయనపై వేటు పడిన సంగతి తెలిసిందే.అయినప్పటికీ సోమవారం ఆయన అసెంబ్లీకి వచ్చారు. దీంతో సభ లోపలికి వెళ్లకుండా జగదీశ్ రెడ్డిని చీఫ్ మార్షల్ అడ్డుకున్నారు.అనంతరం జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. అసెంబ్లీకి రావొద్దనడానికి ఎలాంటి ఆంక్షలు ఉన్నాయని ప్రశ్నించారు. "నన్ను ఏ కారణంతో సస్పెండ్ చేశారు. దీనిపై ఇప్పటివరకు ఎలాంటి బులెటిన్ విడుదల చేయలేదు. సస్పెండ్ చేశారో, లేదో కనీసం ఆధారాలు లేవు. బులెటిన్ ఇస్తే నేను రాను. లేదంటే సభాపతిని కలుస్తా. నేను కోర్టుకు వెళ్తానన్న భయంతో బులెటిన్ ఇవ్వట్లేదు. ఎలాంటి రాజ్యాంగ విలువలు, నిబంధనలు పాటించకుండా సమావేశాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అరాచకత్వానికి ఇది పరాకాష్ట. మంత్రులు జవాబివ్వలేక .. ప్రశ్నోత్తరాలు రద్దు చేస్తున్నారు. దావత్‌లకు కూడా మంత్రులు ప్రభుత్వ హెలికాప్టర్లలో వెళ్తున్నారు" అని జగదీశ్ రెడ్డి దుయ్యబట్టారు.



# గాజా విలవిల




మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ యుద్ధంలో ఇప్పటివరకు ఒక లక్షా 13 వేల మందికి పైగా జనం గాయపడ్డారని పేర్కొంది. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఈ దాడుల్లో 673 మంది మృతిచెందారు. మృతుల్లో 15,613 మంది చిన్నారులు ఉన్నారు. వీరిలో 872 మంది ఏడాది లోపు వయసు కలిగినవారు. ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధం 2023, అక్టోబర్ 7న ప్రారంభమైంది.

### ఇద్దరు హమాస్ పొలిట్‌బ్యూరో సభ్యులు మృతి

దక్షిణ గాజాలోని నాజర్ ఆసుపత్రిపై ఇజ్రాయెల్ బలగాలు తీవ్రస్థాయిలో దాడులు చేశాయి. వీటిల్లో ఐదుగురు మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతుల్లో హమాస్ రాజకీయ విభాగం నాయకుడు ఇస్మాయిల్ బర్హూమ్‌గా గుర్తించారు. ఆ గ్రూపు పొలిట్ బ్యూరోలో అతడు సభ్యుడు కూడా. ఈ దాడితో ఆసుపత్రిలో శస్త్రచికిత్సలు చేసే ప్రాంగణంలో భారీగా మంటలు వ్యాపించాయి. మరోవైపు ఈ దాడిపై ఇజ్రాయెల్ కూడా స్పందించింది. ఆసుపత్రి నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న హమాస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేశామని పేర్కొంది. ఈ వాదనను మాత్రం ఆ మిలిటెంట్ సంస్థ కొట్టిపడేసింది. బర్హూమ్‌కు ఆ వైద్యశాలలో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించింది.ఇజ్రాయెల్ ఇటీవల తన దాడులను తిరిగి ప్రారంభించడంతో నాజర్ ఆసుపత్రి క్షతగాత్రులతో కిక్కిరిసిపోయింది. వరుస వైమానిక దాడులతో వందల మంది మృతి చెందడంతో వారి మృతదేహాలను ఇక్కడే భద్రపర్చారు.ఈ యుద్ధం మొదలైన నాటినుంచి కనీసం 50,000 మంది పాలస్తీనీయులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆదివారం గాజా ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ మాత్రం పౌరుల మరణాలకు హమాస్ కారణమని చెబుతోంది. అత్యంత రద్దీ ప్రదేశాల్లో అది కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. ఇక ఆదివారం ఇజ్రాయెల్ చేసిన దాడిలో ఆ మిలిటెంట్ సంస్థ పొలిట్ బ్యూరో సభ్యుడు సలా బర్దావిల్ కూడా మరణించినట్లు ప్రకటించింది. గాజాలోని వేల మందిని ఇళ్లు ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ సైన్యం పేర్కొంది. దీంతో రఫా నుంచి చాలా కుటుంబాలు కాలినడకన మువాసి అనే ప్రాంతానికి వెళుతున్నారు.

# 'గ్రూప్-1' పేపర్ల రీవాల్యుయేషన్ జరిపించాలి..



3 భాషల్లో పరీక్ష జరిగినా తగిన నిపుణులతో దిద్దించలేదని వెల్లడించారు. ఒకే మాధ్యమంలో నిపుణులైన వారితో రెండు భాషల పేపర్లు దిద్దించారని.. దీంతో మూల్యాంకణంలో నాణ్యత కొరవడిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో 563 పోస్టుల భర్తీకి గాను.. గత ఏడాది అక్టోబరు 21 నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు జరిగాయి. ఈ మెయిన్స్‌కు 21,093 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ క్రమంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని పిటిషనర్లు తెలిపారు. పిటిషనర్ల వాదనలు విన్న హైకోర్టు.. టీ-జీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటర్ వేయాలని టీజీపీఎస్సీని హైకోర్టు ఆదేశించింది. గ్రూప్-1 మెయిన్స్‌పై తదుపరి విచారణను హైకోర్టు ధర్మాసనం నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈనెలలోనే గ్రూప్-1 మెయిన్స్ ఫలితాలతో పాటు- గ్రూప్-2, గ్రూప్-3 ఫలితాలను కూడా టీజీపీఎస్సీ విడుదల చేసిన విషయం తెలిసిందే. మార్చి 10, 11 తేదీల్లో గ్రూప్ 1 మెయిన్స్, గ్రూప్-2 రాత పరీక్షల మార్కులు విడుదలయ్యాయి. అలాగే మార్చి 14న గ్రూప్-3 ఫలితాలను కూడా విడుదల చేసింది. అలాగే గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షకు మొత్తం 2.36 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇక 1,365 గ్రూప్-3 సర్వీస్‌ల పోస్టుల భర్తీ కోసం రాత పరీక్షలు నిర్వహించింది. గత ఏడాది నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 రాత పరీక్షలు జరిగాయి. ఈనెల 14న గ్రూప్-3 ఫలితాలను టీ-జీపీఎస్సీ విడుదల చేసింది.

# ఉక్రెయిన్‌పై రష్యా డ్రోన్ల వర్షం

రక్షణ వ్యవస్థల నుంచి తప్పించుకునేందుకు తక్కువ ఎత్తులో ఎగిరిన రష్యా డ్రోన్లు నివాస భవనాలపై పడ్డాయి. కీవ్‌పై జరిపిన డ్రోన్ దాడిలో ఐదేళ్ల చిన్నారి సహా ముగ్గురు మృతి చెందారు. మరో 10 మంది గాయపడ్డారు. డ్రోన్ శిథిలాలు పడటంతో డ్నిప్రో జిల్లాలోని రెండు నివాస భవనాలకు మంటలు అంటుకున్నాయి.డ్రోన్ శిథిలాలు పడటంతో డ్నిప్రో జిల్లాలోని రెండు నివాస భవనాలకు మంటలు అంటుకున్నాయి.9 అంతస్తుల భవనంపై అంతస్తులో మంటలు చెలరేగడంతో ఒక మహిళ మృతి చెందింది. పొదిల్ జిల్లాలో 25 అంతస్తుల భవనంలోని 20వ అంతస్తులో అగ్నిప్రమాదం సంభవించింది. హొలోసివ్‌స్కీలో గోదాము, కార్యాలయ భవనంలో మంటలు చెలరేగి ఒకరు మృతి చెందారు. డొనెట్‌స్క్ ప్రాంతంపై జరిపిన దాడుల్లో నలుగురు చనిపోయారు.

**బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారం..**

# పోలీసుల విచారణకు హాజరైన యాంకర్ శ్యామల

**హైదరాబాద్(జనంసాక్షి):**బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్‌చేసినందుకు పలువురి యూట్యూబర్లపై కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో యాంకర్ శ్యామల న్యాయవాదితో కలిసి విచార ణకు వచ్చారు శ్యామల. అయితే విచారణకు వచ్చిన యాంకర్ నుంచి పోలీసులు స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. ఒక సామాజిక కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు యాంకర్ శ్యామలపై పంజాగుట్ట పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసిన తర్వాత విచారణకు రావాల్సిందిగా గతంలో పోలీసులు ఒకసారి నోటీసులు ఇచ్చారు. ఆ నోటీసులకు ఆమె స్పందించలేదు. ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ హైకోర్టులో పిటిషన్ వేశారు.

# పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీపై అధికారుల విచారణ

## పరీక్షా కేంద్రం చీఫ్ గోపాల్, డిపార్ట్‌మెంట్ అధికారి సస్పెండ్



**హైదరాబాద్(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 21 నుంచి ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే తొలి పరీక్ష రోజే.. ఎగ్జాం ప్రారంభమైన 10 నిమిషాలకే తెలుగు ప్రశ్నపత్రం సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడం రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లీకేజ్ వ్యవహారంపై పోలీసులు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. నకిరేకల్ గురుకుల పాఠశాలలో తెలుగు ప్రశ్నపత్రం లీకైనట్లు అధికారులు ఇప్పటికే గుర్తించారు కూడా. అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని తొలుత తేల్చినా.. పోలీసులు విద్యాశాఖ అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకున్నప్పటికీ పరీక్ష సెంటర్లోకి ఫోన్ ఎలా వచ్చిందనే దానిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనలో ఇద్దరు అధికారులను విధుల నుంచి తొలగించారు. పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ గోపాల్‌ను, డిపార్ట్‌మెంటల్ అధికారి రామ్మోహన్‌రెడ్డిని సస్పెండ్ చేశారు. పరీక్ష కేంద్రం ఇన్విజిలేటర్‌గా ఉన్న టీజీటీ సుధారాణిని కూడా సస్పెండ్ చేశారు. అంతేకాకుండా ప్రశ్నాపత్రం ఇచ్చిన విద్యార్థిని కూడా డీబార్ చేశారు. ఇప్పటికే ప్రశ్నపత్రం లీక్ కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల్లో ఓ బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. పరీక్ష జరుగుతున్న గది వద్దకు బాలుడు గోడ దూకి వచ్చినట్లు తెలుస్తుంది. అనంతరం విద్యార్థి పరీక్ష రాస్తుండగా కిటికీలో నుంచి ప్రశ్నపత్రం ఫొటో తీసి, అనంతరం ఈ ప్రశ్నపత్రం కాపీని ఆ బాలుడు జిరాక్స్ కేంద్రంలో ఇచ్చినట్లు సమాచారం. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుల నుంచి 5 సెల్‌ఫోన్లు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్ స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు తన ప్రమేయం లేకపోయినా డిబార్ చేశారని బాధిత విద్యార్థి ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు పరీక్షలు రాసే అవకాశం ఇవ్వాలని, తానేం తప్పుచేశానని లబోదిబోమని విలపిస్తున్నాడు.

# 'శ్రీపాల్' డైట్‌మేట్స్ ఘనసన్మానం



**హైదరాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** వరంగల్.ఖమ్మం,నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ గా ఇటీవల ఘనవిజయం సాధించిన పింగిళి శ్రీపాల్ రెడ్డికి డైట్ కళాశాల 1992-93 క్లాస్ మేట్స్ ఘనంగా సన్మానించారు. ఈరోజు ఎర్రగట్టు గుట్టలోని మిత్ర పంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ నా విజయంలో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి నేను లైఫ్ టైం రుణపడి ఉంటానని, అదేవిధంగా టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అవకాశంతో 24/7 అందుబాటులో ఉండి విద్య,సామాజిక సమస్యలపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ సమావేశానికి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మా చిన్న నాటి మిత్రుడు, క్లాస్ మేట్ శ్రీపాల్ పది సంవత్సరాల సర్వీస్ తృణప్రాయంగా వదిలి పెట్టి ప్రజాక్షేత్రంలోకి రావడం చాల సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ముందుగా హాజరైన మిత్రులు అందరు ప్రతి ఒక్కరు ఆయా సంఘాలకు,వ్యక్తిత్వాలకు అతీతంగా 32సంవత్సరాల మధురస్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం హర్షధ్వానాల మధ్య సన్మాన పత్రం మిత్రుడు ఆనందాచారి పఠనం చేయగా శ్రీపాల్,అయన సతీమణి డాక్టర్ నవితను శాలువా,గజమాల మెమెంటో తో ఘనంగా సత్కరించారు,ఈ కార్యక్రమంలో డి రమేష్ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్,బిల్లా సుధీర్ రెడ్డి, శ్రీనాథ్, డాక్టర్ సదయ్య, ఏ.మల్లయ్య, సౌభాగ్యలక్ష్మి వేదికను అలంకరించగా స్టేజి యాంకరింగ్ కృష్ణవేణి, సరళ, శ్రీధర్, వసుందర చేసారు. ఇంకా కార్యక్రమంలో భానుప్రకాష్ రెడ్డి, చల్లా రాజిరెడ్డి, గోలి నవీన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రమేశ్, కోలా శంకర్, అలివేలు మంగ, శ్రీనివాస్, సరిత,లక్ష్మారెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు. శ్రీపాల్ సన్మానం కనుల నిండా తిలకించిన తల్లి,తండ్రులు ఉబ్బితబ్బై పోయారు. సభ ప్రాంగణం మిత్రుల కేరింతల మధ్య అంగరంగ వైభవంగా కమనీయంగా జరిగింది.

# విరిగిపడ్డ స్టీరింగ్ రాడ్

- పొలాల్లోకి దూసుకెళ్లిన బస్సు



**సిద్ధిపేట, మార్చి24 (జనంసాక్షి) :** జిల్లాలో పెద్ద ప్రమాదం తప్పింది. బస్సు స్టీరింగ్ రాడ్డు విరగడంతో పంటపొలాల్లోకి దూసుకెళ్లింది ఆర్టీసీ బస్సు. దీంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రయాణికుల ప్రాణాలు కాపాడటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని ముత్తన్నపేట స్టేజి సమీపంలో బస్సు స్టీరింగి విరిగింది. సరిగ్గా కల్వర్టు వద్దకు వచ్చే సరికి స్టీరింగ్ రాడ్డు విరిగి పల్లెవెలుగు బస్ పంట పొలంలోకి దూసుకెళ్లింది. దీంతో ప్రయాణికులు భయాందోళనతో కేకలు వేశారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నారు. స్టీరింగ్ రాడ్డు విరగడంతో వెంటనే రోడ్డు దింపడం జరిగిందని డ్రైవర్ తెలిపాడు. ప్రమాదాన్ని ఊహించి రోడ్డు దింపడంతో బస్సు పొలాల్లోకి దూసుకువెళ్లిందని, ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదం జరగలేదని చెప్పడు. ఏ ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఇండిగో విమానం ఆలస్యం

- సెటైర్లు వేసిన హర్షాభోగ్లే




**న్యూఢిల్లీ, మార్చి24 (జనంసాక్షి) :** ఇండిగో విమానయాన సంస్థ మరోసారి విమర్శలు ఎదుర్కొంది. ప్రముఖ క్రికెట్ వ్యాఖ్యాత హర్ష భోగ్లే ఆ సంస్థపై తనదైన శైలీలో సెటైర్లు వేశారు. ఆయన ఎక్కాల్సిన విమానం ఆలస్యం కావడమే అందుకు కారణం. ఏదో ఒక రోజు ఇండిగో సిబ్బందిని భోజనానికి పిలుస్తాను.. ఆహారం సిద్ధమయ్యే వరకూ, టేబుల్ రెడీ చేసే వరకూ బయటే ఎదురుచూడమని చెబుతాను అంటూ హర్ష ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనిపై ఇండిగో స్పందించింది. వీల్‌చైర్ వినియోగదారులు విమానం ఎక్కేందుకు ప్రాధాన్యత ఇవ్వడమే ఆలస్యానికి కారణమని తెలిపింది. ఆలస్యానికి చింతిస్తున్నామని.. ఈ విషయానికి తమ వద్దకు తీసుకువచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపింది.

# ఎస్సారెస్పీ స్థిరీకరణతో పంటలకు భరోసా

- ఆ దిశగా చర్యలు అవసరం
- ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి



**నిజామాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** శ్రీరాంసాగర్ స్థిరీకరణతో రైతులకు మేలు జరుగనుందని మాజీమంత్రి బిఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి తెలిపారు. దీంతో ఆయకట్టు పెరగడంతో పాటు అనుకున్న పంటలు వేసుకునే వెసలుబాటు రానుందన్నారు. గతంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అనేక చర్యలు తీసుకున్నదని అన్నారు. గత ప్రభుత్వాలు ప్రాజెక్టులు నిర్మించక పోవడంతోనే రైతులు ఆత్మహత్య లు చేసుకున్నారని, ఆ పాపం వారిదేనన్నారు. ఆనాడు అక్రమంగా పులిచింతల, పోతిరెడ్డిపాడు లాంటి ప్రాజెక్టులను కట్టి ఆంధ్రాకు అక్రమంగా నీళ్లు తరలిస్తుంటే మీ పౌరుషం ఏమైందని నిలదీశారు. తెలంగాణ ప్రాజెక్టులను పండబెట్టి ఆంధ్ర ప్రాజెక్టులను కడుతున్నప్పుడు ఎక్కడ పోయింది ఈ ఆవేశం అని ప్రశ్నించారు. తెలంగాణలో పెట్టాల్సిన విద్యుత్ ప్రాజెక్టులను విజయవాడ, కడపల్లో పెడుతున్నప్పుడు ఎందుకు మూగబోయింది నిలదీశారు. పాలకులను ఆనాడే నిలదీసి ఉంటే ఇప్పటికే మన ప్రాజెక్టులు పూర్తయ్యేవన్నారు. అరవై ఏండ్లలో సాధించని ఎన్నో విజయాలు నాటి సిఎం కెసిఆర్ సాధించారన్నారు. చిల్లర రాజకీయ విమర్శలు ప్రజలు కోరుకోవడం లేదని, కాంగ్రెస్ పాలకులు హుందాగా వ్యవహరించాలని అన్నారు. కాంగ్రెస్ పాలనపట్ల ప్రజల్లో భ్రమలు తొలిగాయని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు ఇప్పుడు మాజీ సిఎం కేసీఆర్ పాలన గుర్తొస్తున్నదని అన్నారు. పదేళ్లపాటు బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధికి కెసిఆర్ పాటుపడ్డారని, 16 నెలలుగా ప్రతిపక్ష పాత్రలో కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరికలు చేస్తున్నా మార్పు కనిపించడం లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని విమర్శించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలని మోదీ, ఆరు గ్యారంటీలు, 420 హామీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేశాయని వేముల ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పుడు ఎవరిని అడిగినా కేసీఆర్ సీఎంగా ఉంటే బాగుండేదని అంటున్నారని చెప్పారు. వచ్చే నెలలో వరంగల్‌లో నిర్వహించే పార్టీ రజతోత్సవ సభ విజయవంత్ కోసం బిఆర్ఎస్ కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు.

## బెట్టింగ్ యాప్ ఓనర్లపై కేసునమోదు

**హైదరాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** సంచలనం సృష్టిస్తోన్న బెట్టింగ్ యాప్స్ కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. యాప్ యజమానులే టార్గెట్‌గా పోలీసుల చర్యలు చేపట్టారు. ఇప్పటికే 19మంది యాప్ ఓనర్లపై కేసులు నమోదు చేశారు. జంగిల్ రమ్మి డాట్ కామ్, ఏ 23, యోలో 247 ఫెయిర్ ప్లే, జీత్‌విన్, విబుక్, తాజ్ 77, వివి బుక్, ధనిబుక్ 365, మామ247, తెలుగు365, ఎస్365 జై365, జెట్‌ఎక్స్, పరిమ్యాచ్, తాజ్777బుక్, ఆంధ్రా365 యజమానులపై కేసులు ఫైల్ అయ్యాయి. ఇల్లీగల్ బెట్టింగ్‌కు నిర్వాహకులే బాధ్యులని ప్రాథమిక ఆధారాలు సేకరించారు. వారందరిని నిందితులుగా చేర్చి మియాపూర్ కోర్టులో మెమో దాఖలు చేశారు. యాప్‌ల యజమానులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

## బీఆర్ఎస్ వేడుకలకు రూ. 1,02,003 విరాళం

**ఆదిలాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** ఆ గ్రామంల బీఆర్ఎస్ పాలనలో జరిగిన మేలు మరువలేదు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయినా.. ఆ పార్టీ చేసిన మంచిని మరువలేదు. దీంతో ఆ పార్టీ నిర్వహించే రజతోత్సవ వేడుకులకు తమవంతు సాయాన్ని ప్రకటించి పార్టీకి ఆదర్శంగా నిలిచారు. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం ముక్రా (కే) గ్రామస్థులు ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు రూ.1,02,003 విరాళాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అందజేయాలని నిర్ణయించారు సోమవారం మాజీ సర్పంచ్ మీనాక్షి ఆధ్వర్యంలో గ్రామస్థులు ఇంటింటికి విరాళాలు సేకరించారు. బీఆర్ఎస్ 10 సంవత్సరాల పాలనలో గ్రామంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్తులు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాల ఫలితంగా తమకు ఉపాధి ఎంతో మెరుగుపడిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి రుణపడి ఉన్న తాము వరంగల్ సభకు అందరం వెళ్తామని నిర్ణయించారు.

## ఎస్ఆర్‌నగర్‌లో భారీపేలుడు

- క్రిసెంట్‌కేఫ్ అండ్ బేకర్స్‌లో పేలిన సిలిండర్
- ఐదుగురికి గాయాలు



**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** ఎస్ఆర్‌నగర్ వద్ద భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి చుట్టూపక్కల ఉన్న వారు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. సోమవారం ఉదయం క్రిసెంట్ కేఫ్ అండ్ బేకర్స్‌లో సిలిండర్ భారీ శబ్ధంతో పేలింది. పేలుడు ధాటికి షాప్‌లోని సామాగ్రి పూర్తిగా ఛిద్రమవ్వగా, ఐదుగురికి గాయాలయ్యాయి. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అయితే ప్రమాద సమయంలో కేఫ్‌లో కస్టమర్లు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## నగరంలో వరుస హత్యలపై హడల్

- పట్టపగలే లాయర్ హత్య

**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే.. చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి సోమవారం ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు.



# కరువులు, జలదోపిడీ ఇంకెంత కాలం?

- కృష్ణానది నీటిలో న్యాయమైన వాటా సాధించుకుందాం
- కృష్ణాపరివాహక నదీ పరీవాహక తెలంగాణ ప్రాంత రైతాంగాన్ని కాపాడుకుందాం
- పాలమూరు అధ్యయన వేదిక డిమాండ్

కరువులు, జలదోపిడీకి చరమగీతం పాడాలని, కృష్ణానది నీటిలో న్యాయమైన వాటా సాధించుకుందామని పాలమూరు అధ్యయన వేదిక అధ్యక్షులు జి.హరగోపాల్, కన్వీనర్ ఎం.రాఘవాచారి సూచించారు. మన ప్రాంతం నుండి గోదావరి, కృష్ణ రెండు మహానదులు అనేక చిన్న నదులను వాగులు, వంకలను కలుపుకొని వందల కిలోమీటర్లు ప్రవహిస్తూన్నా మనం ఆ నీటిని సమృద్ధిగా ఉపయోగించుకున్న చరిత్ర లేనే లేదన్నారు. తెలంగాణకు కృష్ణానది నీటిలో న్యాయమైన వాటా కావాలని పోరాడుతున్నపుడు నీరు ప్రభుత్వాలకు పంచుతారు కానీ ప్రాంతాలకు కాదన్నారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత కృష్ణా నది నుంచి న్యాయమైన నీటి వాటా సాధించుకోలేదన్నారు. జస్టిస్ బచావత్ ట్రిబ్యునల్ తెలంగాణకు నీరు పంచలేదన్నారు. రాష్ట్రంలో కృష్ణానదీజలాల పునఃపంపిణీ ఉద్యమం అనే ఉద్యమ సంస్థ ఏర్పడి పనిచేసి నిర్దిష్టమైన విధానాలు రూపొందించి ప్రభుత్వాలకు తెలియజేసిందని, ఉపయోగించుకుంటున్న వాళ్ళ హక్కులు కాపాడటం అనే పద్ధతి కాకుండా ఉపయోగించుకోలేక పోయిన వారికి న్యాయం చేయటం కోసం నీటి పంపిణీ జరగాలని, తెలంగాణకు తాగటానికి, సాగుకు, పరిశ్రమలకు, నీటికోసం కేంద్రంతోనూ ట్రిబ్యునల్‌ను దిగువ కనబరచిన ఆరు ప్రధాన అంశాల ప్రాతిపదికన వాదనలు వినిపించాలని, యావత్తు తెలంగాణ సమాజాన్ని జల సాధన ఉద్యమంలో, చర్చలో భాగం చేయాలని, నీరు సాధించుకోకపోతే, సాధించుకున్న నీటిని అంతర్గతంగా న్యాయంగా పునఃపంపిణీ చేయకపోతే తెలంగాణలో అసమానతలు తీవ్రమవుతాయని, ప్రగతి దెబ్బతింటుందని తెలిపారు. గత ప్రభుత్వాల వైఫల్యాలవల్ల ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల మధ్య నీటి వినియోగంలో ఎంతగా అసమానతలు పెరిగినాయో తెలంగాణ లోపలకూడా జిల్లాల మధ్య అంతగా అసమానతలు పెరిగాయని, రంగారెడ్డి జిల్లాకు నిజాంకాలం నాటి చెరువులు తప్ప మరో దిక్కులేదని, మహబూబ్‌నగర్ జిల్లా తెలంగాణలో అతిపెద్ద జిల్లా అయినప్పటికీ సాగునీటి కల్పనలో తీవ్ర అన్యాయం జరిగిందని, కె.సి కాలువకు తుంగభద్ర నీరు మలిపే సుంకేశులను భారీ స్థాయిలో నిర్మించిన గత పాలకులు ఆర్డీఎస్ ను నాశనం చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆర్డీఎస్ బాగుపడలేదని, నీరు రావటం లేదని, కానీ ఆంధ్రవైపు నీటి తరలింపు కోసం కాలువ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఎస్.ఎల్.బి.సి. పనులు ఎస్.ఆర్.బి.సి.కి సమాంతరంగా పూర్తి కాలేదని, ఎ.ఎం ఆర్ ఎత్తిపోతలతో శ్రీశైలం ఎడమ కాలువలో నీరు పారుతున్నది కదా అని సమాధానపరిచారని, ఆపకుండా పనులు పూర్తి చేయకపోవటం వల్ల ఎంత నీరు కోల్పోయామని, ప్రాణాలు సైతం కోల్పోవలసి వచ్చిందని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాలో వున్న సాగునీటి పథకాలు ఆర్డీఎస్ నుండి కల్వకుర్తి ఎత్తిపోతల దాకా అన్నీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోనే వున్నందువల్ల కొత్తగా ఆ నియోజక వర్గాంలోకే మార్చిన పాలమూరు-రంగారెడ్డి పథకాన్ని రెండుగా విభజించి ఒక దాన్ని జూరాల ఎగువకు మార్చి సాగునీటి కటకటలో వున్న మహబూబ్ నగర్, చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గాలకు నీరివ్వమని కోరామని, ప్రాతినిధ్యాలు ఉద్యమాలు చేశాం ప్రభుత్వం పట్టించుకోలేదని, ఇంతలో కేంద్ర ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఒక గెజిట్ విడుదల చేసి కృష్ణా, గోదావరి నదులను తన చేతిలోకి తీసుకుందని, ఈ పదకొండేండ్లుగా తెలంగాణ తన వాటా నీరు కోల్పోతూనే ఉందని, నీళు ్ళ తీసుకునే వ్యవస్థలు లేకుండానే మహబూబ్‌నగర్ పచ్చబడిందని, తిరుగు వలసలు సాధించారని ప్రచారం చేసుకుందని తెలిపారు. న్యాయంగా సాధించుకోవలసిన కృష్ణానది నీటిని తక్షణం సాధించుకోవాలన్నారు. సాధించుకున్న నీటిని తెలంగాణ రాష్ట్రంలో అంతర్గతంగా పున: పంపిణీ చేసి పరీవాహక ప్రాంతంలో ప్రతి ఎకరాకు ఒక పంటకైనా సాగునీరందించి రైతాంగాన్ని నీటి అప్పుల బారినించి కాపాడాలని కోరారు. అందుకు శాశ్వత ప్రణాళిక రూపొందించాలని, కృష్ణానదీ పరీవాహక ప్రాంతంలో ఏ జిల్లాకు అవసరమైన సాగునీటిని ఆ జిల్లా నీటి ఆధరువుల నుండి తీసుకోవాలని, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలకు ఆయా జిల్లాల సోర్సు నుండి, రంగారెడ్డి జిల్లాకు సోర్సు పాయింట్ లేదని, మహబూబ్‌నగర్ సోర్సునుండి తీసుకోవాలని, రంగారెడ్డి జిల్లాకు రావలసిన ప్రాణహిత - చేవెళ్ళ పథకాన్ని రీడిజైన్ పేరున కాళేశ్వరంగా మార్చి నష్టం చేశారని, పాలమూరు- రంగారెడ్డి పథకంలో లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ కట్టకుండా నష్టం చేశారని, ఈ నష్టాలు నివారించాలని, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వెంటనే నిర్మించాలని, ఈ రిజర్వాయర్కు జూరాల, శ్రీశైలం ప్రాజెక్టుల నుండి కృష్ణానది నీటితోపాటు గోదావరి నీటిని కూడా తరలించే చర్యలు తీసుకొని రంగారెడ్డి జిల్లా నీటి హక్కు కాపాడాలని తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండు భాగాలుగా విభజించి అమలు చేయాలని తెలిపారు. మొదటి భాగాన్ని జూరాల ఎగువ నుండి చేపట్టి ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న భీమా1, కోయిల్సాగర్ లిఫ్టులతో సమన్వయపరుస్తు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్తో లింక్ చేసి మహబూబ్ నగర్, చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ భూములకు నీరివ్వాలని, రెండవ భాగాన్ని ప్రస్తుతం చేపట్టిన శ్రీశైలం నుండి కొనసాగిస్తు, కల్వకుర్తి లిఫ్టుతో సమన్వయ పరుస్తు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్తో లింక్ చేసి నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజక వర్గ భూములకు, తూర్పు రంగారెడ్డి జిల్లా భూములకు నీరివ్వాలని, పాలమూరు - రంగారెడ్డి లిఫ్టు పథకం నుండి డిండి లిఫ్టు స్కీం పేరుతో నీరు తరలించటానికి పనులకోసం విడుదల చేసిన జీ.వో. ఆర్టి నెం. 11 తేది: 22.1.2025 ను వెంటనే రద్దు చేయాలి. రెండు జిల్లాలకు సాగునీటి న్యాయం చేయాలని కోరారు. అచ్చంపేట లిఫ్టులో భూములు ముంచి రైతాంగాన్ని నిర్వాసితుల్ని చేసే ఉమామహేశ్వరం అనే గత ప్రభుత్వ తప్పుడు రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన రద్దుచేసి రామగిరి, రుసుల్ చెరువు, తెగిన కొత్త చెరువులను రిజర్వాయర్లుగా నిర్మాణం చేస్తు నీటి హక్కును, రైతాంగాన్ని కాపాడాలని, భూముల ముంపు నివారించాలని కోరారు. చంద్రసాగర్ నుండి అమ్రాబాద్ లిఫ్టు చేపట్టి అక్కడి రైతుల సాగు, తాగునీటి హక్కులు కాపాడాలని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ఏకైక గ్రావిటీ కాలువ ఆర్.డి.ఎస్.కు కేటాయింపు ఉన్న 15.9 టీ.ఎం.సీల నికర జలాలను తెలంగాణ సరిహద్దు దగ్గర కొలిచి తీసుకోవాలని, కాలువ చివరి భూముల దాకా నీరు ఇవ్వాలని, దో-ఆబ్ సుప్రసిద్ధమైన గద్వాల అలంపూర్ నియోజకవర్గాల 'నడిగడ్డ' నీటి సౌకర్యం కోసం నెట్టెంపాడు, జూరాల కుడికాలువ, స్థానిక అవసరాల మేరకు గట్టు ఎత్తిపోతల పూర్తి చేసి సమన్వయంతో నిర్వహించాలని, ఎగువన ఉన్న కర్నాటక భూములకు నీరు తరలించే ఆలోచన ప్రతిపాదన మానుకోవాలని కోరారు. జూరాల ప్రాజెక్టు దిగువన కృష్ణానది మీద వెల్లూరు - గొందిమల్ల బ్యారేజి వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఎక్కడి వాననీరు అక్కడ నిలువరించాలి, ప్రతి మండలంలో, శాసనసభ నియోజకవర్గంలో అవసరమైన మధ్యస్థాయి రిజర్వాయర్లు నిర్మించాలని, నీటి మీది నమ్మకంతో సేద్యం చేసుకునే పరిస్థితులు కల్పించాలని డిమాండ్ చేశారు.

# దొంగతనం కేసులో దంపతులకు జైలు శిక్ష

**బెల్లంపల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** దొంగతనం కేసులో బెల్లంపల్లి మేజిస్ట్రేట్ ముకేష్ దొంగతనం చేసిన దంపతులకు ఆరు నెలల జైలు శిక్ష, 50 రూపాయల జరిమానా విధించినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దేవయ్య తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బెల్లంపల్లి పట్టణంలోని ముకేష్ డ్రెస్సెస్ షాపులో 6-11-2022 రాత్రి షాపు మూసివేసి తాళం వేసి వెళ్లగా బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎండీ బద్రుద్దీన్, అస్పియా దంపతులు షాపు తాళం పగలగొట్టి షాపులోని 250 గ్రాముల బంగారు బిస్కెట్స్, రెండు శాంసంగ్ మొబైల్ ఫోన్లు, 5000 రూపాయల నగదు దొంగలించారు. బాధితుడు పిర్యాదు చేయగా అప్పటి స్టేషన్ హౌస్ ఆఫీసర్ రాజు కేసు నమోదు చేసి సమగ్ర విచారణ జరుపగా బద్రుద్దీన్, అస్పియా దంపతులు దొంగతనం చేసినట్టు నిర్ధారించారు. ఈకేసులో కోర్టు కానిస్టేబుల్ సురేష్ ఏడుగురు సాక్షులను ప్రవేశపెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అజయ్ కుమార్ బెల్లంపల్లి మేజిస్ట్రేట్ ముకేష్ ముందు ప్రవేశపెట్టగా నిందితులపై నేరం రుజువు కావడంతో ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, 50 రూపాయల జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

# వాణిజ్య మైనింగ్ ద్వారా 12 గనులను దక్కించుచున్న బొగ్గు గనులు

(ఎండి. మునీర్, ప్రత్యేక ప్రతినిధి జనం సాక్షి)

కమర్షియల్ మైనింగ్ కింద 11వ రౌండ్‌లో 12 బొగ్గు గనులను వేలం వేశారు. ప్రైవేట్ కంపెనీలతో పాటు, ప్రభుత్వ రంగ మరియు రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలు కూడా బొగ్గు బ్లాకులను పొందాయి. వాణిజ్య మైనింగ్ కోసం బొగ్గు గనుల 11వ రౌండ్ వేలాన్ని బొగ్గు మంత్రిత్వ శాఖ డిసెంబర్ 05, 2024న ప్రారంభించింది. ఈ-వేలం ద్వారా వేలం వేయబడిన 12 గనులలో దాదాపు 5,759.23 మిలియన్ టన్నుల భౌగోళిక బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఈ వేలంలో గట్టి పోటీ నెలకొంది, సగటు ఆదాయ వాటా 36.27 శాతంగా ఉంది. బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రకారం, వేలం వేయబడిన గనులు వార్షికంగా దాదాపు రూ.3,330 కోట్ల ఆదాయాన్ని (పాక్షికంగా అన్వేషించబడిన గనులను మినహాయించి) ఆర్జిస్తాయని మరియు దాదాపు రూ.2,319 కోట్ల మూలధన పెట్టుబడిని ఆకర్షిస్తాయని అంచనా. అదనంగా, ఈ గనులు 20,902 ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని భావిస్తున్నారు.

ఇప్పటివరకు 125 బొగ్గు గనులను వేలం వేశారు. 2020 సంవత్సరంలో వాణిజ్య బొగ్గు తవ్వకం ప్రారంభమైనప్పటి నుండి, బొగ్గు మంత్రిత్వ శాఖ మొత్తం 125 బొగ్గు గనులను విజయవంతంగా వేలం వేసింది, వీటి మొత్తం ఉత్పత్తి సామర్థ్యం సంవత్సరానికి 273.06 మిలియన్ టన్నులు. ఈ గనులు ఒకసారి పని ప్రారంభించిన తర్వాత, దేశీయ బొగ్గు ఉత్పత్తిని పెంచడంలో మరియు భారతదేశ ఇంధన భద్రతను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ గనులు సమిష్టిగా వార్షికంగా రూ.38,767 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తాయని, రూ.40,960 కోట్ల మూలధన పెట్టుబడులను ఆకర్షిస్తాయని, దాదాపు 4,69,170 మందికి ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని అంచనా.

### వాణిజ్య బొగ్గు గనుల నుండి ఉత్పత్తి

వాణిజ్య బొగ్గు గనుల నుండి ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో బొగ్గు ఉత్పత్తి 12.55 మెట్రిక్ టన్నులు కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 22.35 మెట్రిక్ టన్నులకు పెరిగి 78.14 శాతం వృద్ధిని నమోదు చేసింది. 11వ రౌండ్‌లో రాష్ట్రాల వారీగా వేలం వేయబడిన బొగ్గు బ్లాకులు మరియు విజయవంతమైన బిడ్డింగ్ కంపెనీలు:

**జార్ఖండ్ :** జవర్ధహా నార్త్ (బొగ్గు నిల్వ - 510 మెట్రిక్ టన్నులు) : జార్ఖండ్ అన్వేషణ, మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, సెరెగర బొగ్గు నిల్వ (బొగ్గు నిల్వ 187.290 ఎంటీ) : రుంగ్టా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.

**మహారాష్ట్ర :** దహెగావ్/మకర్ధోక్రా-4(బొగ్గు నిల్వ 121 మెట్రిక్ టన్నులు) : వెస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, భండక్ వెస్ట్ (కోల్ రిజర్వ్ 36.178 ఎంటీ) : న్యూ ఎరా క్లీన్‌టెక్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్, **ఒడిశా :** శారదాపూర్ జలతప్ తూర్పు (బొగ్గు నిల్వ 3257.89 ఎంటీ) : జిందాల్ స్టీల్, పవర్ లిమిటెడ్, **అరుణాచల్ ప్రదేశ్ :** నామ్చిక్ ఈస్ట్ (బొగ్గు నిల్వ 22.165 ఎంటీ) : ఇన్నోవేటివ్ మైన్స్, మినరల్స్ లిమిటెడ్, నామ్చిక్ వెస్ట్ (బొగ్గు నిల్వ 8.802 ఎంటీ) : ప్రైవేట్ సూర్య కోల్ మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్యప్రదేశ్ మార్వాటోలా-2 (బొగ్గు నిల్వ 119.718 ఎంటీ) : సింఘాల్ బిజినెస్ ప్రైవేట్ లిమిటెడ్., సహపూర్ తూర్పు (కోల్ రిజర్వ్ 63.363 ఎంటీ) : మైన్‌వేర్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఛత్తీస్‌గఢ్ : 10-11. బనై, భలుముండా (బొగ్గు నిల్వ 1376.0757 ఎంటీ) : జిందాల్ పవర్ లిమిటెడ్, విజయ్ సెంట్రల్ (బొగ్గు నిల్వ 56.750 ఎంటీ) : రుంగ్టా సన్స్ ప్రైవేట్ లిమిటెడ్.

# నేటి తరానికి స్ఫూర్తి... సునీతా విలియమ్స్!



అంతరిక్షంలో అద్భుతాలు సృష్టించే క్రమంలో అనేక ఆటుపోటులు ఎదురవుతాయి.వాటిని మొక్కవోని మనోధైర్యంతో అధిగమించింది సునీత విలియమ్స్, బూచ్ విల్ మోర్.వీరి గురించి ఎంత చెప్పినా తక్కువే.అంతరిక్షంలో అద్భుతాలు తెలుసుకునేందుకుగాను చాలా మంది ప్రయత్నాలు చేస్తారు.అలాంటి ప్రయత్నాల్లో అనేక సమస్యలు, అనేక ప్రమాదాలు పొంచి ఉంటాయి. తాము ప్రయాణించేటువంటి అంతరిక్ష నౌకలో సాంకేతిక సమస్యలు ఏర్పడినట్లయితే వ్యోమగాముల ప్రాణాలు సైతం పోతుంటాయి.అలాంటిది ఏమీ పట్టించుకోకుండా భవిష్యత్ తరాలకు అంతరిక్షాలలో అద్భుత విజయాలను అందించడానికి మన శాస్త్రవేత్తలు ప్రతిరోజు ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ఈ విధంగా వారు శ్రమిస్తూ,అంతరిక్ష సాహసికుల అద్భుత విజయాలు నుంచి నేటితరం స్ఫూర్తి పొందాలనేటువంటి ఉద్దేశ్యంతో ఒకరికి మించి మరొకరు, ఒక దేశానికి మించి మరొక దేశం నిరంతరము,నిత్యము శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో అంతరిక్షంలో జీవించడానికి కృత్రిమ యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకొని,అనుకూల పరిస్థితులు లేని చోట కూడా అనుకూల పరిస్థితులను ఏర్పాటు చేసుకొని అక్కడ పరిశోధనలు చేస్తున్నారు.అంతరిక్షంలో జీవించాలంటే అక్కడ అనుకూల పరిస్థితు లు ఉండవు.కాళ్లు, చేతులు శూన్యంలో స్విమ్మింగ్ చేస్తున్నట్టు ఉంటాయి. వారికి సమాచారాన్ని పంపించడానికిగాను ఏర్పాట్లు ఉంటాయి. నిరంతరము చదువుకోవడానికి ల్యాప్ టాప్ లు, పుస్తకాలు అందుబాటులో ఉంటాయి.వారు తినడానికి నిరంతరం ఇక్కడి నుండి పంపించడం జరుగుతుంది. నిద్రపోవడా నికి స్లీపింగ్ బ్యాగులు ఉంటాయి. అన్నింటికంటే ముఖ్యం వారికి మనోధైర్యం అవసరం. ఇవన్నీ అనుకున్న సమయానికి వారికి చేరినట్లయితేనే వారు జీవించి ఉన్నారు అనే విషయం తెలుస్తుంది. వారికి చేరకపోతే వారు జీవించి లేరని విషయం మనం అర్థం చేసుకోవాలి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ద్వారా వివిధ అవకాశాలు ఉండి పరిశోధనలు చేయడానికి గాను 2024 జూన్ 5న ప్రయోగించినటువంటి బోయింగ్ వ్యోమ నౌక స్టార్ లైనర్ లో సునీతా విలియమ్స్, విల్మోర్లు ఐఎస్ఎస్ కు చేరుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ఎనిమిది రోజుల మిషన్ కోసం బోయింగ్ స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో చేరుకున్నారు.దానిలో తలెత్తిన సమస్యల కారణంగా తొమ్మిది నెలల బసగా మారింది.వ్యోమగాములు సురక్షితంగా తిరిగి రావడానికి నాసా, స్పేస్ ఎక్స్ సహకారంతో 2025 మార్చి 15న క్రూ-10 మిషన్‌ను ప్రారంభించింది.వారు 286 రోజుల అంతరిక్ష ప్రయాణం తర్వాత 2025 మార్చి 18న భూమికి తిరిగి క్షేమంగా వచ్చారు.క్షేమంగా వచ్చారని అనుకుంటున్నాం కానీ వారు రికవరీ కావడానికి చాలా సమయం పడుతుందని డాక్టర్లు చెబుతున్న మాట.గురుత్వాకర్షణ లేని ప్రాంతంలో వారు ఉండడం వల్ల శారీరక సమస్యలు ఎదుర్కొనేటువంటి అవకాశం ఉంటుంది. ఎముకలు, గుండె,మెదడు రక్తప్రసరణ వ్యవస్థ పై కూడా ప్రభావం చూపుతాయి. అక్కడ నడవడం ఉండదు. కాబట్టి కండరాల క్షీణత వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. వినికిడి లోపం, దృష్టిలోపం వంటి కూడా తలెత్తవచ్చు.స్పేస్ ఫ్లైట్ అసోసియేటెడ్ న్యూరో కోకిలర్స్ వ్యాధి కూడా రావచ్చు.వ్యోమగాముల పైన రేడియేషన్ ప్రభావం వల్ల క్యాన్సర్,కేంద్ర నాడీ వ్యవస్థ కు సంబంధించినటువంటి సమస్యలు కూడా రావచ్చు.దాన్ని అంతరిక్షంలోకి వెళ్ళినటువంటి వ్యోమగాములు గుండె ధైర్యంతో ఎదుర్కోవాలి. సునీత విలియమ్స్ 1998లో వ్యోమగామిగా ఎంపికై, 2006 లో అంతరిక్షంలో మొదటిసారి ప్రయాణం చేశారు. మొదటి ప్రయాణం డిసెంబర్ 2006లో స్పేస్ షటిల్ డిస్కవరీలో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి ప్రయాణించారు అప్పుడు 195 రోజులు యాత్ర చేశారు.రెండోసారి 2012లో ప్రయాణించి నాలుగు నెలల పాటు గడిపి అక్కడ 127 రోజులు ఉండి పరిశోధనలు చేశారు. మూడోసారి జూన్ 2024లో బోయింగ్ స్టార్లైన అంతరిక్ష నౌక ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం కి వెళ్లారు. ఇలా మూడు పర్యాయాలు విజయవంతంగా అంతరిక్షయానం చేసి విజయం సాధించినటువంటి వీర వనితగా, కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన రెండవ మహిళగా ఆమె అందరి ప్రశంసలు పొందారు.ఇలా సాంకేతిక సమస్య కారణంగా 286 రోజులు అంతరిక్షంలో గడిపి, 62 గంటల 6 నిమిషాల పాటు స్పేస్ వాక్ చేసి, అత్యధిక సమయం స్పేస్ వాక్ చేసినటువంటి మహిళగా చరిత్ర సృష్టించారు. అనేక ఇబ్బందులను ఎదుర్కొని తొమ్మిది నెలల పాటు అక్కడ ఉన్నవారు ఇక రారు అనుకునేటువంటి సమయంలో క్రూ-10 మిషన్లో వెళ్లినటువంటి నలుగురు వ్యోమగాములు ఒక్కొక్కరిగా అంతరిక్ష కేంద్రంలోకి ప్రవేశించారు.దీంతో సునీత విలియమ్స్ రాకకు మార్గము సుగమమైందని చెప్పవచ్చు.60 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి సునీత విలియమ్స్ 63 సంవత్సరాల వయస్సున్న విల్మోరుతో కలిసి అంతరిక్షంలో పరిశోధనలు చేశారు. సాహసమే జీవితమనుకుని, గగన తలంపై పరిశోధనలే తన లక్ష్యంగా పెట్టుకుని, ప్రయాణంలో ఎదురైనటువంటి కష్టాలను, కన్నీళ్లను దిగమింగి అనుకున్న లక్ష్యాన్ని చేరిన ఓ మహిళ మార్గదర్శి సునీత విలియమ్స్.అందరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి.భావితరాలకు ఆమె చరిత్రను ఒక పాఠ్యాంశంగా అందించాలి.అప్పుడే చదువుకునేటువంటి విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొంది,పరిశోధనలపై మక్కువ పెంచుకుంటారని ఆశిద్దాం.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

## అమెరికా చర్యలపై భారత తటస్థ దృక్పథం



అమెరికా పనామా కాలువను రక్తపాతం లేకుండా స్వాధీనం చేసుకుంటే, భారత ప్రభుత్వం ఎంతో సమతుల్యంగా, మౌనంగా స్పందించే అవకాశం ఉంది. ప్రపంచ రాజకీయాల్లో భాగస్వామ్యమే అయినా, భారత్ సార్వభౌమత్వాన్ని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే దేశంగా ఉంది. అయితే, అదే సమయంలో అమెరికాతో ఉన్న వ్యూహాత్మక సంబంధాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. మోదీ ప్రభుత్వం అంతర్జాతీయ ఒప్పందాలను గౌరవించాలని సూచించే ఒక సంతులిత ప్రకటన చేయవచ్చు. అయితే, ఇది అమెరికాపై నేరుగా విమర్శ చేసేలా ఉండదని చెప్పొచ్చు. ఈ చర్య వల్ల గ్లోబల్ ట్రేడ్ మార్గాల్లో అస్థిరత పెరిగితే, భారత్ ప్రపంచ వేదికలపై ఆందోళన వ్యక్తం చేయవచ్చు. కానీ, ఏకపక్షంగా ఏ దేశానికీ వ్యతిరేకంగా తీవ్ర వ్యాఖ్యలు చేసే అవకాశం తక్కువ.

అదే విధంగా, అమెరికా గ్రీన్‌లాండ్‌ను "ఎలాగైనా" స్వాధీనం చేసుకుంటే, భారత్ ఇంకా అధికంగా తటస్థంగా ఉండే అవకాశమే ఉంది. గ్రీన్‌లాండ్ భారత వ్యూహాత్మక ప్రయోజనాలకు చాలా దూరంగా ఉంది, అందుకే మోదీ ప్రభుత్వం "అది మన వ్యవహారం కాదు" అనే వైఖరిని ప్రదర్శించే అవకాశం ఉంది. భారతదేశం చారిత్రకంగా పాశ్చాత్య దేశాల భూవివాదాల్లో నేరుగా జోక్యం చేసుకోలేదని అనుసరించే సంప్రదాయాన్ని కొనసాగించవచ్చు. అయితే, ఈ చర్య ప్రపంచ రాజకీయం అస్థిరతకు దారితీస్తే, లేదా అమెరికా-యూరప్ సంబంధాల్లో ఉద్రిక్తత పెరిగితే, భారత్ రాజనాయక సంబంధాలను దృష్టిలో ఉంచుకుని దౌత్యపరంగా స్పందించే అవకాశం ఉంది.

ఈ రెండు సందర్భాల్లోనూ, భారత ప్రాధాన్యత దౌత్య సంబంధాలను సమతులితం చేసుకోవడమే. సార్వభౌమత్వంపై గౌరవం ప్రదర్శించినా, వాస్తవ రాజకీయాలు, ప్రపంచ మైత్రి సంబంధాలు తటస్థంగా ఉండేలా ప్రభావితం చేస్తాయి. భారత వ్యూహం - సంబంధాలను కాపాడుకుంటూ, మౌనంగా సరైన సంకేతాలు పంపడం అనే నిబంధనలోనే ఉండే అవకాశం ఉంది.


డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్.
9849328496.

# చేయి చేయి కలుపుదాం

## క్షయ (టీబీ)ని తరిమికొడదాం

సాంప్రదాయాలను కాపాడుకోవడం కోసం పండుగలు చేస్తాము. సమాజాని కి ఒక నిర్దేశిత సందేశం ఇవ్వడానికి దినోత్సవాలు చేస్తూ ఉంటాం. జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాల సందర్భంగా మన బాధ్యతను గుర్తు చేసుకొంటా ము. ఏది చేసినా, ఎక్కడ చేసినా ప్రపంచ మానవాళి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం చేసే ఆరోగ్య అవగాహనా కార్యక్రమాలు చేపట్టడం హర్షించదగినది.. సూక్ష్మజీవులు మనుషులను చంప గలగడం ప్రకృతి విచిత్రం. మానవ శరీర ము బ్యాక్టీరియాలు, వైరస్‌లు అనబడే ఎన్నో రకాల సూక్ష్మ క్రిములతో పోరాడుతూ ఒక్కోసారి క్రిముల దాడికి తట్టుకోలేక వ్యాధుల బారిన పడుతుంది.

మార్చి 24 ప్రత్యేకత: ప్రతి ఏటా మార్చి 24న టిబి గురించి ఆలోచించి, అవగాహన పెంచడానికి మన బాధ్యత లేమిటో తెలుసుకోడానికి ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం (వరల్డ్ టీబీ కంట్రోల్ డే) జరుపుకుంటాము. బ్యాక్టీరియా వల్ల వచ్చే క్షయ తీవ్రమైన అంటువ్యాధి. క్షయ వ్యాధి రావడానికి కారణమైనది మైకో బ్యాక్టీరియం ట్యూబ ర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా. ఈ సూక్ష్మక్రిమిని 24 మార్చి 1882 లో జర్మనీ దేశానికి చెందిన రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త మొదటిసారి కనుగొన్నాడు. అందువల్ల ఇదే రోజున ప్రతి ఏడాది ప్రపంచ క్షయ నివారణ దినంగా జరుపుకుంటున్నారు. క్షయ క్రిమిని కనుగొన్నందుకు గాను రాబర్ట్ కోచ్ కు 1905లో నోబెల్ పురస్కారం కూడా లభించింది.



**క్షయ అనగా :** మన దేశం ఎదుర్కొంటున్న అతి పెద్ద ప్రజారోగ్య ప్రాణాంతక సమస్య క్షయ. ఇది స్త్రీ పురుషులకు ఎవరికైనా, ఏ వయసులోనైనా, శరీరంలో రక్త ప్రసరణ ఉన్న ఏ భాగానికైనా (తల వెంట్రుకలు, గోళ్లు తప్ప) రావచ్చును. క్షయ క్రిమికి ఆక్సిజన్ అవసరం కాబట్టి సాధారణంగా ఇది ఆక్సిజన్ ఎక్కువగా లభించే ఊపిరితిత్తులకు సోకుతుంది. దీన్ని శ్వాసకోస క్షయ (పల్మనరీ టీబీ) అంటారు. ఊపిరితిత్తులకు కాకుండా ఇతర శరీర భాగాలకు సోకే క్షయను ఎక్స్ట్రా పల్మోనరీ టీబీ అంటారు. ఇతర శరీర భాగాలు అనగా ఎముకలు, శోషరస కణుపులు, ప్లూరా, కీళ్ళు, కాలేయం, క్లోమం (తల వెంట్రుకలు, గోళ్ళు మినహా) మిగిలిన అన్ని అవయవాలకు సోకుతుంది. క్షయ అనగా క్షీణించుట ఈ వ్యాధి వల్ల శరీరం క్రమంగా క్షీణించిపోతుంది. క్షయ వ్యాధి అనాది కాలం నుంచి అనేక సామాజిక , ఆర్థిక ఇబ్బందులకు మరియు మరణాలకు ప్రధాన కారణమవుతుంది. మధుమేహ (షుగర్) వ్యాధిగ్రస్తులకు క్షయ వ్యాధి వచ్చే ప్రమాదం 2 నుంచి 8 రెట్లు ఎక్కువగ్గా ఉంటుంది. ప్రపంచ క్షయ వ్యాధి గ్రస్తుల్లో దాదాపు 15 శాతం మధుమేహం కలిగి ఉన్నారు. క్షయ వ్యాధి కేసుల్లో సుమారు 10 శాతం వరకు మద్యం తీసుకోవడం వల్ల వస్తుంది. ధూమపానం చేసేవారిలో కూడా ఈ క్షయవ్యాధి ప్రభావం ఎక్కువగా ఉంటుంది. రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారిలో ఎయిడ్స్ (హెచ్ఐవి),పోషకాహార లోపం ఉన్న వారు ఈ జబ్బు బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

క్షయ వ్యాధి తీవ్రత: మీకు తెలుసా?భారతదేశంలో ప్రతి 5నిమిషాలకు ఇద్దరు సగటున రోజుకి సుమారు 600 మందికి పైగా, సంవత్సరానికి 2 లక్షల మందికి పైగా క్షయ వ్యాధితో మరణిస్తున్నారు. ప్రపంచంలోని ఐదో వంతు క్షయ కేసులు మన భారత్ లోనే ఉన్నాయి. ప్రతిరోజు దాదాపు 6000 మంది సంవత్సరానికి 20 లక్షల మందికి పైగా క్షయ వ్యాధి బారిన పడుతున్నారు. ఒక నయంకాని క్షయ రోగి ద్వారా ఏడాదికి పది నుండి పదిహేను మందికి ఈ వ్యాధి సోకే ప్రమాదం ఉంది.

టీబీ.ఎలా సోకుతుంది?: క్షయ వ్యాధి అత్యధిక జనసమ్మర్థం ఉన్న చోట్లలో నివసించే వారిలో, మురికివాడల్లో జీవించే వారిలో అధికంగా ఉంటుందని పరిశీలనలో వెల్లడైంది. క్షయ రోగి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు టీబీ.క్రిములు సన్నని తుంపర్ల ద్వారా గాలి లోనికి వ్యాపిస్తాయి. ఈ తుంపర్లను ఆరోగ్యవంతులు పీల్చినప్పుడు వారికి క్షయ వచ్చే అవకాశం ఉంది.

క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించడం ఎలా?: కేవలం దగ్గు ఒక్కటే టీబి లక్షణం కాదు. ఈ వ్యాధి ఉన్నవారికి రెండు వారాలకు మించి ఎడ తెరిపిలేని దగ్గు, సాయంత్రం పూట జ్వరం, ఆకలి మరియు బరువు తగ్గడం, ఉమ్మిలో తెమడ (కఫం) పడటం లేదా రక్తం పడటం, అలసట లేదా నీరసం ఛాతిలో నొప్పి, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు వీటిలో ఏవైనా లక్షణాలు కనిపించినట్లయితే క్షయగా అనుమానించవచ్చు.

టీబీ జబ్బుని నిర్ధారించడం ఎలా?: టీబి. సోకిందేమోనన్న అనుమానం ఉన్న వారు దగ్గరలోని డిఎంసి.(డిసిగ్నేటెడ్ మైక్రోస్కోప్ సెంటర్) పరీక్షా కేంద్రాల ద్వారా మన రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనూ తెమడ (కళ్ళె) పరీక్షలు రెండుసార్లు (ఉదయాన్నే, అప్పటికప్పుడు) పరీక్షలుచేసి వ్యాధిని నిర్ధారిస్తారు. ఒకవేళ రెండుసార్లు పరీక్షలు నెగిటివ్ అయితే ఎక్స్ రే తీస్తారు. ఈ పరీక్షలన్నీ ఉచితంగా చేస్తారు. సిబి నాట్ పరీక్ష ద్వారా రెండు గంటల్లోనే క్షయ వ్యాధి తీవ్రతను నిర్ధారించవచ్చు .

క్షయ వ్యాధి పూర్తిగా నయమవుతుందా? : మనదేశంలో 1962లో జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం (ఎన్.టి.సి.పి.) ప్రారంభమైనప్పటికీ అనుకున్న ప్రగతి సాధించలేక పోయింది. తర్వాత ప్రపంచ ఆరోగ్య సంస్థ 1997లో "ప్రత్యక్ష పర్యవేక్షణ స్వల్పకాలిక చికిత్స (%ణూూ%)" విధానాన్ని రూపొందించింది. దీన్నే డాట్స్ పద్ధతి అంటారు. ఈ డాట్స్ పద్ధతిలో శిక్షణ పొందిన ఆశా కార్యకర్తలు మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న క్షయ రోగులను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ వ్యాధి దశను బట్టి ఆరు నెలలు లేదా ఎనిమిది నెలలు చికిత్సకు అవసరమైన మందులను తమ సమక్షంలోనే దగ్గర ఉండి మాత్రలను మింగించడం, వ్యాధి పూర్తిగా నయమయ్యేలా చూడటం ఈ విధానం ప్రత్యేకత. ఈ విధానం వల్ల క్షయ రోగులు తప్పకుండా సరైన మోతాదులో, సకాలంలో డాట్ ప్రొవైడర్స్ పర్యవేక్షణలో పూర్తికాలం మందులు వాడినట్లయితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. క్షయ రోగులు మందులు వాడుతూ, యధావిధిగా తమ పనులకు పోవచ్చును. వీరు మంచి పౌష్టికాహారం తీసుకోవాలి. మద్యం సేవించడం, పొగతాగడం మానాలి.

క్షయ రోగి- కొన్ని జాగ్రత్తలు: క్షయ తీవ్రమైన అంటువ్యాధి. రోగి ఎక్కడపడితే అక్కడ ఉమ్మి వేయరాదు. దగ్గు వచ్చినప్పుడు గుడ్డ నోటికి అడ్డం పెట్టుకోవాలి. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. మందులు వాడే సమయంలో రియాక్షన్ లాంటి వస్తే భయపడకుండా డాక్టర్ని సంప్రదించాలి. మందులు క్రమంగా వాడటం అతిముఖ్యం. వ్యాధి లక్షణాలు తగ్గినప్పటికీ మందులు మధ్యలో మానెయ్య కూడదు. వ్యాధిగ్రస్తులు ఉన్న ఇంట్లోనే 6 యేళ్ళ లోపు పిల్లలకు మందులు ఇప్పించాలి. కొత్తగా గుర్తించిన రోగుల చికిత్స కాలం ఆరు నెలలు (క్యాట్ 1). సరిగ్గా మందులు వాడకపోవడం వల్ల వ్యాధి ముదిరిన వారికి, ఒకసారి నయమై మళ్లీ వ్యాధి తిరగ బెట్టిన వారికి చికిత్స కాలం 8 నెలలు(క్యాట్2). మొండి ఎం.డి.ఆర్.టీబీ. (మల్టిపుల్ డ్రగ్ రెసిస్టెంట్ ట్యూబర్క్యులోసిస్)కి రెండేళ్ల చికిత్స అవసరమవుతుంది. ఈ మొండి ఎం.డి.ఆర్.టీబీ.కి కూడా పూర్తికాలం (రెండేళ్లు) మందులు వాడనట్లయితే వ్యాధి తీవ్రమై ఎక్స్.డి.ఆర్. టీబీ.గా మారి మరణానికి దారి తీస్తుంది. సాధారణంగా క్షయకు ఆరు నెలలు చికిత్స అవసరమైతే ఈ మొండి క్షయకు చికిత్స దీర్ఘకాలం పడుతుంది. రానున్న కాలంలో కేవలం మూడు నెలల్లోనే క్షయ వ్యాధిని పూర్తిగా నియంత్రించే మందుల తయారీలో శాస్త్రవేత్తలు నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రయత్నాలు సఫలమైతే మొండి క్షయవ్యాధిని కూడా పూర్తిగా నియంత్రించే అవకాశం ఉంది. క్షయ వ్యాధి రాకుండా నివారించడానికి పుట్టిన పిల్లలకు వెంటనే బి.సి.జి. టీకా వేయించాలి. క్షయరహిత ప్రపంచానికై చేతులు కలిపే నేతలు కావాలి. టీబీ.ని అంతం చేసే చరిత్ర సృష్టించాలి. వీలైనంత త్వరగా టీబీ.ని గుర్తించి క్రమం తప్పక డాట్స్ చికిత్సతో అనారోగ్య క్షయని మొగ్గలోనే తుంచివేయాలి. అప్పుడే టీబీ ఓడిపోతుంది, భారత్ గెలుస్తుంది.



నాశబోయిన నరసింహ
(నానకవి), కవి,రచయిత,
ఆరోగ్య విస్తరణ
అధికారి,8555010108.

# జ్ఞానపీఠం పై నిలిచిన 'శుక్లా'

భారతదేశ అత్యున్నత సాహిత్య పురస్కారమైన జ్ఞానపీఠ్ అవార్డును సాహిత్యం, సృజనాత్మకత, విలక్షణమైన రచనా శైలిలో అద్భుతమైన చేసిన కృషికి గాను ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన చిన్న కథా రచయిత, కవి, వ్యాసకర్త, సమకాలీన రచయితలలో ఒకరైన ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లా 59వ గ్రహీతగా ఎంపికయ్యారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి ఈ అత్యున్నత సాహిత్య పురస్కారాన్ని అందుకున్న తొలి రచయితగా వినోద్ కుమార్ శుక్లా నిలిచారు. ఈ అవార్డుకు ఎంపికైన 12వ హిందీ రచయితగా శుక్లా గుర్తింపు పొందారు. జ్ఞానపీఠ్ అవార్డు ఎంపిక సందర్భంగా వినోద్ కుమార్ శుక్లా మాట్లాడుతూ 'ఇది ఒక పెద్ద అవార్డు అని, ఈ అవార్డు తన బాధ్యతను కూడా గుర్తిస్తుందని', తనకు ఇలాంటి గుర్తింపు లభిస్తుందని ఎప్పుడూ ఊహించలేదంటూ శుక్లా ఆనందం వ్యక్తం చేశారు. "నేను జీవితంలో చాలా చూశాను, చాలా విన్నాను, చాలా అనుభవించాను. కానీ నేను కొంచెం మాత్రమే రాయగలిగాను. నేను ఎంత రాయాలో ఆలోచించినప్పుడు చాలా మిగిలి ఉన్నట్లు అనిపిస్తుంది. నేను సజీవంగా ఉన్నంత వరకు, నా మిగిలిన రచనలను పూర్తి చేయాలనుకుంటున్నాను కానీ నా పనిని పూర్తి చేయలేకపోవచ్చు ! దీని కారణంగా నేను చాలా సందిగ్ధంలో ఉన్నాను. నా రచన ద్వారా నా జీవితాన్ని కొనసాగించాలనుకుంటున్నాను. కానీ నా జీవితం వేగంగా ముగింపుకు చేరుకుంటోంది, మరి అంత త్వరగా ఎలా రాయాలో నాకు తెలియదు కాబట్టి నేను కొంచెం విచారంగా ఉన్నాను" 88 ఏళ్ల ఆయన అన్నారు. ఈ గుర్తింపును ఒక బాధ్యతగా అభివర్ణించారు.

శుక్లా 1 జనవరి 1937న ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో జన్మించారు. జబల్‌పూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ కృషి విశ్వ విద్యాలయం నుండి వ్యవసాయంలో యం.యస్సీ పూర్తి చేశారు. ఆ తర్వాత రాయ్‌పూర్‌లోని వ్యవసాయ కళాశాలలో లెక్చరర్‌గా చేరారు. ఆయన కవి ముక్తిబోధ్ చేత చాలా ప్రేరణ పొందారు. ఆయన అప్పట్లో రాజ్‌నందగావ్‌లోని దిగ్విజయ్ కళాశాలలో హిందీ లెక్చరర్‌గా పనిచేశారు.

**ప్రయోగాత్మక రచనలు:**

ఆయన మొదటి కవితా సంకలనం, "లగ్‌భాగ్ జై హింద్", 1971లో ప్రచురించబడింది. "వాహ్ ఆద్మీ చలా గయా నయా గరం కోట్ పెహంకర్ విచార్ కీ తరాహ్" ఆయన రెండవ కవితా సంకలనం. నౌకర్ కీ కమీజ్ (ది సర్వెంట్స్ షర్ట్) ఆయన రాసిన మొదటి నవల. "ఖిలేగా తో దేఖేంగే", "దీవార్ మే ఏక్ ఖిడ్కి", ఉత్తమ హిందీ నవలలుగా చాలా ప్రజాదరణ పొందాయి. చిన్న కథల సంకలనం పెడ్ పర్ కమ్రా (రూమ్ ఆన్ ది ట్రీ), సబ్ కుచ్ హోనా బచా రహేగా, "మహావిద్యాలయ" లాంటివి ఇతర కవితా సంకలనాలు. "ఆకాశ్ ధరీ కో ఖటక్తా హై" "కవితా సే లంబీ కవితా" లు అతని కవితలు. శుక్లా పిల్లల కోసం పుస్తకాలు కూడా రాశారు. దాదాపు యాభై ఏళ్లుగా సాహిత్య రచనలో నిమగ్నమై ఉన్నారు. ఆధునిక హిందీ సాహిత్యంలో ప్రయోగాత్మక రచనల కొత్త స్రవంతికి మార్గదర్శకుడు. తన కవితలు, కథలు రోజువారీ జీవితంలోని సూక్ష్మ నైపుణ్యాలను సంగ్రహించి, సామాన్యుడి భావోద్వేగాలను, సమాజంలోని సంక్లిష్టతలను హృదయ పూర్వకంగా వ్యక్తపరుస్తాయి. వినోద్ కుమార్ శుక్లా కవితలు విస్తృతంగా అనువదించబడ్డాయి. 2015లో ఢిల్లీకి చెందిన రచయిత అఖిల్ కత్యాల్ శుక్ల 'హతాషా సే ఏక్ వ్యక్తి బైత్ గయా'ని ఆంగ్లంలోకి అనువదించారు.

1999లో ఉత్తమ హిందీ రచనగా సాహిత్య అకాడమీ అవార్డును గెలుచుకున్న దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి (ఒక విండో నివసించిన గోడ ) ఉన్నాయి. ఈ నవలను నాటక దర్శకుడు మోహన్ మహర్షి రంగస్థల నాటకంగా రూపొందించారు. వీటిలో గజానన్ మాధవ్ ముక్తిబోధ్ ఫెలోషిప్, రజా అవార్డు ఉన్నాయి. ఆయన రచనలలో నౌకర్ కీ కమీజ్ . దీనిని మణి కౌల్ అదే పేరుతో సినిమాగా రూపొందించారు.

భారతదేశపు సాహితీ పురస్కారాల్లో జ్ఞానపీఠ పురస్కారం అత్యున్నతమైంది. దీన్ని టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తా పత్రిక వ్యవస్థాపకులైన సాహు జైన్ కుటుంబం ఏర్పాటు చేసిన భారతీయ జ్ఞానపీఠం వారు ప్రదానం చేస్తారు. వాగ్దేవి కాంస్య ప్రతిమ, పురస్కార పత్రం, పదకొండు లక్షల రూపాయల నగదు ఈ పురస్కారంలో భాగం.1964లో నెలకొల్పబడిన ఈ పురస్కారం మొదటిసారిగా " ఓడక్కుళల్ ( ది వెదురు వేణువు )" కవితా సంకలనంకు గాను మలయాళ రచయిత జి శంకర కురుప్‌కు 1965లో వచ్చింది.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# ఎంపీలారా దత్తత గ్రామాలు ఎక్కడ!

దేశంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలను దేశంలోని ఎంపిలు అధికారికంగానే దత్తత తీసుకున్నారు.ఇందులో కనీసం 90 శాతం గ్రామాలను సంబంధిత ఎంపిలు కనీసం కన్నెత్తి చూడ లేదు.ముందు ఎంతో ఉత్సాహంగా తీసుకున్న వారు అక్కడ పనులు ఏమి జరిగాయో కూడ చూసిన పాపాన పోలేదు,ఉత్తర ప్రదేశ్,హర్యానా,బెంగాల్,ఝార్ ఖండ్, బీహార్, చెత్తిస్ గడ్, మధ్యప్రదేశ్, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక, రాజస్థాన్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, గోవా, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్‌లలో ఎంపిలు ముందు ఉత్సాహంతో తీసుకున్నారు.తర్వాత అది,ఇదీ అంటూ, నిధులు అంటూ నిర్లక్ష్యం చేసారు.అయితే 10 శాతం గ్రామాలలో కొంత పనులు ఆయా ప్రాంతాల ఎంపిల వల్ల కొంత అభివృద్ధి జరిగినా వంద శాతం మాత్రం జరుగలేదు.అందరికి ఇండ్లు,24 గంటల విద్యుత్,కనీస అవసరాలు ఏవి తీర లేదు. మొత్తం పార్లమెంట్,రాజ్యసభ సభ్యులు 703 మంది వరకు 1000 గ్రామాలు దత్తత తీసుకున్నారు. ఇందులో 99 శాతం గ్రామాల్లో రూల్ అఫ్ లా లేదు. ఆర్థికపరమైన బలం లేదు. ఉపాధి, వ్యవసాయానికి అవసరమైన భూమి 90 శాతం మందికి లేదు.భూమి ఉంటే వ్యవసాయానికి అనువైన వాతావరణం లేదు.తాగడానికి పరిశుద్ధమైన నీళ్లు లేవు,వైద్యం,విద్య సౌకర్యాలు అందుబాటులో లేవు,స్మార్ట్ సిటీల,ఆదర్శ గ్రామాల మాటలన్నీ నీటి మూటలే 2014 నుంచి 2025 దాకా ఇదే పరిస్థితి ఉంది. ఇలాంటి కారణాల చేత దేశంలోని 80 శాతం ఎంపిలు గ్రామాలకు తమ నియోజకవర్గాలలోకి వెళ్లి జనాన్ని పలకరించే ధైర్యం లేనివారే ఉన్నారు.గెలిచిన నాటి నుంచి నియోజక వర్గాల్లో తిరిగి కనీసం 20 గ్రామాల్లో పర్యటించిన వారు 20 శాతం కన్నా ఎక్కువ లేరు.నియోజక వర్గంలోని అసెంబ్లీ హెడ్ క్వార్టర్‌లలో లేదా మండల,తహసీల్దార్ పరిధిలోని హెడ్ క్వార్టర్లకు వెళ్లడమే గగనం అంటే అతిషయోక్తి కాదు.అది కూడ ఏ మంత్రి లేదా ఆ స్థాయి అధికారి,ప్రజా ప్రతినిధి వచ్చినపుడు ఏదైనా ప్రారంభోత్సవం,లేదా శంకుస్థాపన ఉన్నపుడు తప్ప ఎంపి లు కనిపించరు, ఇదీ నేల మీది నిజం,నిత్యం ప్రజలు చూస్తున్నదే అంటే అతిషయోక్తి కాదు.140 కోట్ల జనాభా గల దేశంలో 2 లక్షల కోట్లు ఖర్చు చేసి 80 కోట్ల మందికి కేంద్రం ఉచిత 5 కేజీ ల రేషన్ ఇస్తుంది.బడ్జెట్ లో ప్రతిసారి కొంత శాతం పెంచుకుంటూ ప్రభుత్వం పోతున్నది.రెవెన్యూ,ఖర్చు నడుమ అంతరం అంటే తేడా చాలా ఉంది.ఆ అంతరం 2025 చివరికల్లా పెరిగిపోతుంది అంటున్నారు.దేశం ఆర్థిక పరిస్థితి ఇప్పుడపుడే బాగుపడే పరిస్థితి లేదు.ధరల అదుపు ఆర్బిఐ చేయి దాటింది.రెవిన్యూ పెరిగినా,ఖర్చు పెరగడం,అవినీతి,అక్రమాల పాలు పెరగడం,ఆర్థిక పరమైన కంట్రోల్, పొదుపు లేకపోవడం,పీఎం సహా మంత్రుల లక్జరీ ఖర్చులు పెరుగడం



వల్ల,ఆర్థిక పరిస్థితులు గాడి మీదికి ఇప్పుడపుడే వచ్చే పరిస్థితి లేదు.ప్రాజెక్ట్ ల పూర్తి నిర్దేశిత సమయం దాటడం వల్ల బడ్జెట్ లో ప్రతిపాధిత నిధుల ఖర్చులు పెరిగాయి.ఫలితంగా 100 కు పైగా ప్రాజెక్ట్ ల పనులు జరుగడం లేదు.సిమెంట్,స్టీల్,విద్యుత్,బొగ్గు ఇలా వీటి ధరలు పెరిగి న భారం ప్రాజెక్ట్ ల మీద పడింది.అప్పులు దేశం మీద పెరుగుతూనే ఉన్నాయి.ప్రపంచం లో దేశం లో 5 ట్రిలి యన్ ల ఎకానమీ,విశ్వగురు లాంటి పెద్ద పెద్ద సినిమాలు చూయిస్తున్న మాటలు చెబుతున్న పాలకులు కనీసం నిత్యం జన జీవితంతో సంబంధం ఉన్న,ప్రతీ ఇంటిలో పొయ్యి వెలగడానికి కారణం అయిన కనీసం తినే నిత్యావసరాల ధరలు అదుపులో పెట్టలేక చేతులు లేపేసిన పరిస్థితి ఉంది.కష్టపడి పనిచేసి సంపాదించి కుటుంబం ను నడిపే శక్తి ఉన్న 45 కోట్ల మందికి ఉపాధి చూపే పరిస్థితి లేదు.ఇంతకన్నా దారుణం,దారిద్రియం ఏముంటుంది? దేశంలో ఇంకా కనీసం సొంతం ఇల్లు లేని కుటుంబాలు 40 శాతం ఉంటాయి. అసమానతలు ఏ ఏడాదికి ఆ ఏడాది పెరుగుతూనే ఉన్నాయి.ఈ నేపథ్యంలో ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా ఎంపిలు దత్తత గ్రామాలను వెల్లి చూసిన దాఖలాలు లేవు అంటే వీళ్ళు దేశం ప్రజల హితంలో ఏం పని చేస్తారో బుద్ధి జీవులు గమనించాలి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

# బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు సీఎం రేవంత్ రెడ్డి

**శామీర్‌పేట్, మార్చి 24 (జనంసాక్షి) :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు సీఎం రేవంత్ రెడ్డితో సాధ్య మైందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ అన్నారు.సోమవారం రోజు ఉమ్మడి శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీకి హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్ట బద్ధత కల్పించిన సందర్భంగా మేడ్చల్ నియోజక వర్గంలోని తూంకుంట మున్సిపాలిటీ అంబేద్కర్ విగ్రహం నుండి దొంగల మైసమ్మ వరకు మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్,మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,శామీర్ పేట్



మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కీ శంకర్ గౌడ్ అధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై పలువురు నాయకులతో కలిసి తూంకుంట లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అక్కడ నుండి ర్యాలీ దొంగల మైసమ్మ వరకు చేపట్టి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్,మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూధన్ రెడ్డి, రామాలయం చైర్మన్ పేండం లక్ష్మి నారాయణ, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ మొగుళ్ళ శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్లు ఎద్దు నగేష్ యాదవ్, దోస కాయల వెంకటేశ్,బాలా నర్సింహ,కృష్ణా రెడ్డి,కిషోర్ యాదవ్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకు అజయ్,మేడ్చల్ నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర రాహుల్ యాదవ్,రామాలయం ధర్మకర్తలు నానిగళ్ళ హరిగోపాల్,తూంకుంట జగదీశ్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తుంకి బిక్షపతి,రాజు, మున్సిపల్,మండలాల నాయకులు వేణుగోపాల్ రెడ్డి,జగన్నాథం,లక్ష్మా రెడ్డి,శంకర్ గౌడ్,శ్రీనివాస్ యాదవ్, రాము, మల్లేష్ యాదవ్, రవీందర్ గౌడ్, వెంకటేశ్, మహేందర్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్




**చేవెళ్ల, మార్చి 24 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు సందర్భంగా చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్‌ది ప్రజాపాలనా ప్రభుత్వమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలు భాగంగా ఎన్నికల మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు రూ.18వేలు వేతనం ఇవ్వాలన్నారు. ఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు ఎన్నికల అనంతరం వారి హామిని తుంగలో తొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులు ఇబ్బందాలతో ఉద్యమాలను ఆపాలేరన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, ఉపాధ్యక్షురాలు పావని, చేవెళ్ల సబ్ సెంటర్ అధ్యక్షురాలు మంజుల, సైదమ్మ, కవిత, అలివేలు, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం నుంచి అరియర్స్ విడుదల చేయాలని వినతి పత్రం అందజేత



**రాజేంద్రనగర్, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బోధన సిబ్బందికి కేంద్రం నుంచి రావలసిన ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ ను విడుదల చేయించవలసిందిగా కోరుతూ పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నాయకత్వంలో పార్లమెంట్ సభ్యుల ప్రతినిధి బృందం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్‌ను టిఏఎస్ఏ అధ్యక్షుడు ప్రొఫెసర్ విద్యాసాగర్ కలిసి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ వర్సిటీ బోధన సిబ్బంది యొక్క ఏడవ వేతన సవరణ సంఘం అరియర్స్ విషయంలో సహకరించమని వారికి కేంద్రం నుంచి రావలసిన రూ. 17.5 కోట్లు సెంట్రల్ గ్రాంట్‌గా రిలీజ్ చేయాలని విన్నవించారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం టిఎఎస్ఎ వినతి పత్రాన్ని కూడా జతచేసి అందజేశారు. ఈటెల రాజేందర్ తో పాటు ఇతర పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి నగేష్ కూడా ఆర్థిక శాఖ మంత్రి నీ కలిసి విన్నవించారు. యూనివర్సిటీ బోధన సిబ్బందికి, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఈ పీ ఆర్‌సి ఆరియర్స్ సెంట్రల్ గ్రాంట్ విషయంలో చొరవ తీసుకున్నందుకు ఈటల రాజేందర్ ఇతర పార్లమెంట్ సభ్యులకు వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

## జర్నీ త్రూ స్ప్రింగ్ అండ్ థండర్ పుస్తకావిష్కరణ

**హయత్‌నగర్, మార్చి 24 (జనం సాక్షి) :** వనస్థలిపురం లోని ప్రశాంత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో విశ్రాంత ఆచార్యులు, అడ్వకేట్, రచించిన కట్టా భగవంత రెడ్డి “జర్నీ త్రూ స్ప్రింగ్ అండ్ థండర్” అనే ఆంగ్ల పద్య కావ్యాన్ని పిఓడబ్లు రాష్ట్ర అధ్యక్షులు జి అనసూయ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ జర్నలిస్టు తెలంగాణ వాది పాశం యాదగిరి ఆవిష్కర్తగా, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క, పిఓడబ్ల్యు జాతీయ నాయకురాలు ఝాన్సీ లు ముఖ్య అతిథులుగా హాజరైనారు. జర్ని త్రూ స్ప్రింగ్ అండ్ థండర్ అన్న ఆంగ్ల పద్య కావ్యాన్ని విశ్రాంత ఆంగ్ల ఉపన్యాసకులు ప్రిన్సిపాల్ పెండ్యాల హరేంద్రనాథ్ విశ్లేషించారు. సాహిత్యాన్ని వెనకటి తరం చదివినంతగా ఆదరించినంతగా ఇప్పటి తరం ఆదరించకపోవడానికి కారణం మీడియం తెలుగులో కంటే ఆంగ్లంలో నేటితరం ఎక్కువ చదివే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ పుస్తకం లో 72 పద్యాలు ఉండగా ఒక్కొక్కటి, ఒక్కొక్క అంశాన్ని ప్రస్తావిస్తున్నది. పాలస్తీనా, ఉక్రేన్ యుద్ధాలు, మానవ సంబంధాలు, బంధాలు, మరణం ,తల్లిదండ్రులు అనే కానేక అనుభవాలు ఒక్కొక్కటి ఒక జీవిత పార్శ్వాన్ని తడి మేదిగా ఉందన్నారు. ప్రేమ, కుటుంబం,





సామాజిక బాధ్యతలు నెరవేర్చుతూనే జరుగుతున్న అన్యాయాల మీద సుదీర్ఘ ప్రతిఘటనను సాగిస్తున్న భగవంతరెడ్డి పుస్తకం నూతన తరానికి పరిచయం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీనాథ్, కార్యదర్శి కరుణాకర్ రెడ్డి, డాక్టర్ కట్టా చారు గౌతమ్, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు నారగోని వెంకటయ్య, కాలనీ ప్రముఖులు యుగంధర్ రెడ్డి, దేవి రెడ్డి ప్రభాకర్ రెడ్డి, బాలచందర్, జగన్మోహన్రావు, డి. రాములు, కమలాదేవి, నిర్మల చౌదరి, ప్రేమలత, ఇంజమూరి రఘునందన్, తదితరులు పాల్గొన్నారు.

## బాలాజీ ఆసుపత్రిలో అరుదైన ఆపరేషన్ విజయవంతం

- మహిళకు శస్త్రచికిత్సతో కిడ్నీ తొలగింపు
- మెరుగైన వైద్య సేవలే బాలాజీ ఆసుపత్రి లక్ష్యం
- సంతోషం వ్యక్తం చేసిన డా.సంపత్ కుమార్

**తాండూరు, మార్చి 24 (జనంసాక్షి) :** పట్టణంలోని శ్రీ బాలాజీ ఆసుపత్రిలో అరుదైన కిడ్నీ ఆపరేషన్ జరిగింది. ఓ మహిళ నొప్పితో బాధపడుతుండగా ఆసుపత్రి వైద్యులు శస్త్ర చికిత్స ద్వారా కిడ్నిని తొలగించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ యాలాల మండలం దేవనూర్ అనుసంధానం దుబ్బాల తాండాకు చెందిన బాబ్యా నాయక్ భార్య పుత్లీబాయి గత 9 సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతుంది. ఆమెకు కిడ్నిలో రాళ్లు, తదితర సమస్యలు ఉండడంతో మెరుగైన చికిత్స కోసం పలుమార్లు హైదరాబాద్లో పలు ప్రైవేటు ఆసుపత్రులు, ప్రభుత్వ ఆసుపత్రులలో కూడా చూపించినా ఫలితం లేకుండా పోయింది. ఇటీవల పుత్లీబాయి ఆరోగ్యం మరింత క్షీణించి పోవడంతో కుటుంబ సభ్యులు తాండూరులోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోంకు తీసుకవచ్చారు. ఆసుపత్రి అధినేత డా. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో పుతీబాయికి మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి వైద్య నిపుణులకు చూపించగా కిడ్నీ పనితీరు సక్రమంగా లేక బాధపడుతున్నట్లు గుర్తించారు.




సోమవారం ఆసుపత్రిలో పుత్లీబాయికి డా. రణధీర్, డా. అనీష్, డా. ఆగధ, డా. నాగదివ్యలు, మహబూబ్‌లు సమక్షంలో శస్త్రచికిత్స చేసి కిడ్నీని తొలగించారు. సుమారు 3గంటల పాటు వైద్యులు శ్రమించి ఈ అరుదైన శస్త్రచికిత్స చేశారు. ఆసుపత్రిలో ఆపరేషన్ సక్సెస్ కావడంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. శస్త్రచికిత్స అనంతరం పుత్లీబాయి ఆరోగ్యంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మరోవైపు బాలాజీ ఆసుపత్రిలో ప్రతి. రోజూ మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని డా. సంపత్ కుమార్ తెలిపారు. హైదరాబాద్లో కూడా జరగని శస్త్రచికిత్స పుత్లీబాయికి బాలాజీ ఆసుపత్రిలో నిర్వహించడం విశేషమని పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ దశాబ్దాల కల

- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**బషీరాబాద్, మార్చి 24 (జనం సాక్షి) :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలుకు ఉభయ సభలు పచ్చజెండా ఊపడంతో బషీరాబాద్ మండల పరిధిలో దామర్ చెడ్ గ్రామంలో సీఎం చిత్రపటానికి మండల నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ, దశాబ్దాల కల నెరవేరిందని, సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నాలుగు సిఫార్సులు చేసి,రాష్ట్రంలోని మొత్తం 59 ఎస్సీ కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించి, శాసనసభ, శాసనమండలిలో నివేదికకు ఆమోదం లభించింది. దీంతో దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎదురుచూస్తున్న వారికి లబ్ధి చేకూరనుంది ప్రతిపాదనలను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగాలు,రాజకీయాల్లో ప్రాతినిధ్యం,మెరుగైన



ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి, మాజీ ఎంపిటిసి రాజేందర్ రెడ్డి,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నర్సిములు,శ్రీనివాస్, గ్రామస్తులు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ, త్యాగాలకు నిలువెత్తు నిదర్శనమే రంజాన్ పండుగ

- పిఎసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** రంజాన్ పండుగ అంటేనే ప్రేమ, త్యాగాలకు నిలువెత్తు నిదర్శమని, మహమ్మద్ ప్రవక్త పిలుపు ప్రకారం ప్రపంచంలోని ప్రతి ముస్లిం కూడా పవిత్రమైన రంజాన్ పండుగను ఎంతో వైభవంగా నిర్వహించుకోవాలన్నదే తమ అభిమతమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మాదాపూర్ డివిజన్ నవభారత్ కాలనీ పరిధిలో నిర్వహించిన ‘దావత్-ఎ-ఇఫ్తార్’ విందు కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ వాలీదాసి జగదీశ్వర్ గౌడ్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమని, మహమ్మద్ ప్రవక్తకు ఇష్టమైన ఈ మాసంలో ప్రతి ముస్లిం కఠిన నియమాలను అవలంబిస్తూ



ప్రతిరోజు 5 పర్యాయములు ప్రార్ధనలు చేసుకోవడంతోపాటు ఉపవాస దీక్షలను అవలంబించడం పరిపాటి అన్నారు. ప్రపంచ పండుగ అయిన రంజాన్ మహా పర్వదినం రోజున ఏ ఒక్క నిరుపేద ముస్లిం ఉపవాసం ఉండకూడదు అనేదే తమ అభిప్రాయమన్నారు. రానున్న సోమవారం రంజాన్ మహా పర్వదినాన్ని పురస్కరించుకొని వారు శేర్లింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ పండుగ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త ముస్లిం సామాజిక అభ్యున్నతి కోసం, అల్లాహ్ ప్రవచనాలను ప్రపంచవ్యాప్తం చేయడానికి ఎంతో శ్రమించి యావత్ ప్రపంచానికి ప్రేమానురాగాలను పంచిన మహోన్నత దైవమని అభివర్ణించారు. ప్రేమకు, శాంతి పరిరక్షణకు అల్లా వారసుడైన మహమ్మద్ ప్రవక్త సూచనలను ప్రతి ముస్లిం సోదరుడితోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవ సోదరులంతా పాటించి ప్రపంచ శాంతికి శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశాలు ప్రతి ఒక్కరికి శిరోధార్యం అని, అల్లా ప్రకటించిన విశ్వాసాల ద్వారా ప్రపంచ మానవాళి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని పిఏసి చైర్మన్ అరికెపూడి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మాదాపూర్ డివిజన్ ముస్లిం నాయకులు, సోదరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమానికి అద్భుత స్పందన

- ఫిర్యాదుల వెల్లువ - జెడ్సీ ఉపేందర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారానికి ఊతమిచ్చే విధంగా చేపట్టిన ప్రజావాణి కార్యక్రమం ప్రజల నుండి విశేష ఆదరణను పొందుతూ అద్భుతంగా ముందుకు సాగుతుందని, ప్రతి వారానికి ఆయా అంశాలలో పెరుగుతున్న ఫిర్యాదుల స్థితిగతులే ఎందుకు నిదర్శనమని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణిని పురస్కరించుకొని సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్సీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విశేష ఆదరణను సాధించిందని, ప్రజల నుండి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఎక్కడ, ఏ స్థాయిలో సమస్య పరిష్కారం కాకున్నా... సదరు అర్జీదారులు సోమవారాన్ని ఎంచుకొని ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే తప్పకుండా ఫలితం ఉంటుందని అభిప్రాయానికి వచ్చేశారన్నారు. శేరిలింగంపల్లి జోనల్ పరిధిలో మొత్తం 25 ఫిర్యాదులు అందాయని, ఇందులో ప్రధానంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో 15, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 4, యూసఫ్‌గూడా సర్కిల్ కార్యాలయంలో 2, చందానగర్ సర్కిల్ కార్యాలయంలో నాలుగు ఫిర్యాదులు, వినతులు వివిధ సమస్యలను ఏకరువుపెడుతూ అందజేయడం జరిగిందన్నారు. ఇందులో పట్టణ ప్రణాళిక పన్ను విభాగం ఇంజనీరింగ్ కు సంబంధించిన సమస్యలను ప్రజలు ఆయా ప్రాంతాలలో ఫిర్యాదుల రూపంలో అందించడం జరిగిందన్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ ప్రజావాణిలో అందిన వినతులు ఫిర్యాదులపై ఆయా విభాగాల అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజావాణి ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యతను కల్పిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలని జెడ్సీ ఉపేందర్ రెడ్డి ఆయా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ అధికారులు, ఆయా సర్కిల్‌ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆపన్నహస్తంలా సీఎంఆర్ఎఫ్



**రాజేంద్రనగర్, మార్చి 24 (జనంసాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆపన్న హస్తంలా మారిందని నార్సింగ్ ఎఎంసి చైర్మన్ కోట వేణు గౌడ్ అన్నారు. సోమవారం మణికొండ మున్సిపాలిటీ శివాజీ నగర్ కు చెందిన బొక్క గోవర్ధన్ సునీత లకు రూ.32 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలు మధ్యతరగతి ప్రజలు బ్రతుకు మీద ఆశలు చిగురిస్తున్నాయని, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో పేదలను అక్కున చేర్చుకొని చెక్కులను మంజూరు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి, నరేష్, జయరాజ్, శ్రీరాములు, గంగాధర్, శ్రవణ్, మహదేవ్, అప్పు, శివగంగా పాల్గొన్నారు.

## ప్రజలు నిర్భయంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలి

- జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి




**మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా... పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీడీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా పిర్యాదిదారుల నుండి 15 ఫిర్యాదులను స్వీకరించారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ, సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నాము అని తెలియజేశారు.

## హిత జాగృతి అధ్యక్షులు భాస్కర్ రెడ్డికి అరుదైన గౌరవం

**చేర్యాల, మార్చి 24 (జనంసాక్షి) :** వివేకానంద టీచర్స్ అసోసియేష 14వ వార్షికోత్సవం సందర్భంగా కళ్యాణ్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హిత జాగృతి సేవలను గుర్తించి, ఉత్తమ సేవలు అందించినందుకు వివేకానంద టీచర్స్ అసోసియేషన్ వారు హిత జాగృతి సేవలను గుర్తించి అభినందనీయమని ఇతర జాగృతి అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి అన్నారు.



వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ చేతుల మీదుగా భాస్కర్ రెడ్డికి ప్రశంస పత్రం షీల్డ్ అందజేశారు. ఈ సందర్భంగా కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా హిత జాగృతి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందని ఈ అవార్డు తోటి మరింత బాధ్యత పెరిగిందని అని అన్నారు. తాను చేసిన సేవలను గుర్తించిన వివేకానంద టీచర్స్ అసోసియేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలు వ్యాపార రంగంలోకి రావడం గర్వకారణం

**తూప్రాన్, మార్చి 24 (జనం సాక్షి) :** మహిళలు వారికి నచ్చిన ఉపాధి వ్యాపారాలపై దృష్టి సారించి వారిని ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్న ఐటిసి బంధం బంగారు భవిష్యత్తు పథకం మహిళల ఉపాధికి తోడ్పడుతుందని వ్యాపార రంగంలోకి రావడం గర్వ కారణం అని మెదక్ జిల్లా డిఆర్డిఏ అదనపు డైరెక్టర్ సరస్వతి తెలిపారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి లో తెలంగాణలోబంధన్ కొన్నగర్ ఐటీసీ మిషన్ సునెహ్రా కాల్ ఆధ్వర్యంలో మహిళా వ్యాపారవేత్తల పట్టభద్రుల వేడుక సందర్భంగా ఆమె పాల్గొని ప్రసంగించారు. 24 నెలల పాటు ప్రత్యేకంగా అందించిన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన మహిళా వ్యాపారవేత్తల విజయాలను ఈ వేడుకలో పాల్గొనడం గర్వంగా ఉంది అన్నారు. స్వయం ఉపాధిని సాధించిన ఈ మహిళలు తమ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటూ, స్థానిక ఆర్థిక వ్యవస్థకు కూడా ప్రాధాన్యమైన తోడ్పాటు అందిస్తున్నారు. స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యతను ఆమె వివరిస్తూ సామూహిక శక్తి ఆర్థిక ప్రాప్తి సామాజిక భద్రత ప్రాముఖ్యతను వివరించారు .మహిళలు వ్యాపార రంగంలో సాధించిన అభివృద్ధి సామాజిక మార్పును ఆమె ఈ సందర్భంగా ప్రశంసించారు మనోహరాబాద్ ఎంపీడీవో కృష్ణమూర్తి మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభివృద్ధికి చేస్తున్న ఐటిసి బంధం వారి కృషి మరువలేనిదని అన్నారు. ఈ వేడుకలో 200 మందికి పైగా అతిథులు హాజరయ్యారు. ప్రభుత్వ



అధికారులు, ఐటీసీ ప్రతినిధులు, సమాజ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలను ప్రదర్శించిన ప్రదర్శన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో వారి వ్యాపారాల వైవిధ్యం, విజయం ప్రతిబింబించాయి. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పి, సమూహ శక్తి, ఆర్థిక ప్రాప్తి, మరియు సామాజిక భద్రత పథకాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు వ్యాపార రంగంలో సాధించిన అభివృద్ధి సామాజిక మార్పును ఆమె ప్రశంసించారు. ఎంపీడీవో కృష్ణ మూర్తి మానోహరాబాద్ మహిళా వ్యాపారవేత్తల కృషి, పట్టుదలపై హర్షం వ్యక్తం చేశారు. వీరి వ్యాపారాలను స్థిరంగా కొనసాగించేందుకు స్థానిక పరిపాలనా సంస్థల మద్దతు కీలకమని ఆయన సూచించారు. ఏపీఎం పెంటా గౌడ్ రుక్మిణి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఐటిసి ఐసీఎంఎల్ మెదక్ ఫ్యాక్టరీ ఇన్చార్జి ఆనంద్ జాదీ, మాట్లాడుతూ మహిళా వ్యాపారవేత్తలు భారతీయ ఆర్థిక వ్యవస్థకు అందిస్తున్న కీలకమైన తోడ్పాటును ప్రశంసించారు. స్వయం ఉపాధితో కుటుంబాలను ఆదుకోవడం మాత్రమే కాకుండా, స్థానిక పరిశ్రమలకు, ప్రత్యేకంగా ఐటీసీ ఫ్యాక్టరీలకు, వ్యాపార భాగస్వామ్యాలను కల్పించడం ద్వారా వారు ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆది నారాయణ ఎమ్మెస్ కే ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాశ్ రామస్వామి ఈ కార్యక్రమానికి సంబంధించిన అవలోకనాన్ని అందించి, మహిళల జీవన శైలిలో తెచ్చిన మార్పులను వివరించారు. విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార మద్దతుతో మహిళలు సాధించిన విజయాలను ఆయన ప్రశంసించారు. ఈ వేడుకలో మహిళల విజయాలను ఘనంగా జరుపుకున్నారు. మహిళా శక్తిని సాధికారత దిశగా నడిపించేందుకు తమ కృషిని కొనసాగిస్తుందని, సామాజికాభివృద్ధి లక్ష్యాలకు తమ ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళల పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించండి



**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి 69 దరఖాస్తుదారులు తమ సమస్యల పరిష్కారం కోసం అర్జీలు సమర్పించారు. రెవెన్యూ శాఖ 25 , పౌరసరఫరాల శాఖ 02,సర్వే ల్యాండ్ 3, పంచాయతీ పిటి విభాగం 7, పంచాయతీరాజ్ 4,డి.ఆర్.డి.ఓ 3,మున్సిపల్ 10, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ 5, విద్యాశాఖ 2, వ్యవసాయ శాఖ 3, పశు వైద్య శాఖ 2, వైద్య ఆరోగ్యశాఖ 3, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రతి అర్జీపై తక్షణ చర్యలు తీసుకుని సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అలాగే, ప్రజల ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి, పరిష్కార ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, డీ.ఆర్.ఓ పద్మజ రాణి, జడ్పీసీఈఓ జానకి రెడ్డి, ఆర్.డి.ఓ లు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనప కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యతో కలిసి ప్రజల నుంచి అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి, మంత్రి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు, జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 47 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.



### టీ ప్రైడ్ స్కీం కింద ఇన్సెంటివ్స్ మంజూరు

పరిశ్రమల స్థాపనతోనే జిల్లా ఆర్థిక ప్రగతి సాధిస్తుందని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రీస్ విభాగం జనరల్ మేనేజర్ జ్యోతి ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ టీజీ ఐపాస్ కు సంబంధించి ఆన్లైన్లో అప్లికేషన్లు ఏమైనా పెండింగ్లో ఉంటే పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. డిఐపిసిలో భాగంగా టీ ప్రైడ్ స్కీమ్ కింద ఎస్సీ 6, ఎస్టీ 6, పిహెచ్సి 1 లకు సంబంధించిన ఇన్సెంటివ్స్‌ని కలెక్టర్ మంజూరు చేశారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

● జిల్లా ఎస్పీ యోగేష్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నడుస్తున్నందున చాలామంది యువత ఈజీగా డబ్బులు సంపాదించడం కోసం క్రికెట్ బెట్టింగ్ కు పాల్పడటం జరుగుతుంది. యువత బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆలాంటి వారి పట్ల పోలీసులు కఠిన చర్యలు జరుగుతుందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని, తమ కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది అని తెలిపారు.కావున యువత ఆలాంటి వాటికి దూరంగా ఉండాలని ఎస్పీ కోరారు. ఐ పి ఎల్ క్రికెట్ బెట్టింగ్ పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని అంతేకాక బెట్టింగ్ నిర్వహించే వారిపై కూడా పోలీస్ నిఘా ఏర్పాటు చేయడం జరిగింది అని ఎస్పీ తెలిపారు. ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లల పై ప్రవర్తన నిఘా ఏర్పాటు చేయాలని పిల్లలు ప్రతి రోజూ వారు చేస్తున్న పనుల గురించి ఆరా తియ్యాలని తెలిపారు. క్రికెట్ మ్యాచ్ ప్రారంభమైన తర్వాత పిల్లల్లో ఏదైనా మార్పు కనిపిస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. లేని ఎడల మీ డబ్బులు, పిల్లల ప్రాణాలు



కోల్పోయే ప్రమాదం ఉంటుంది అని తెలిపారు. క్రికెట్ బెట్టింగ్స్ అనేవి చట్టారీత్యా నేరమని అట్టి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.యువకులు క్రికెట్ బెట్టింగ్ మాయలో పడవద్దని జీవితాలు నాశనం చేసుకో వద్దని కోరారు. క్రికెట్ బెట్టింగ్ పాల్పడం కూడా అత్యంత ప్రమాదకరం, నేరం అని వినోదం కొరకు ఆడే ఆటను వినోదముగానే చూడాలనీ, అంతే కాని ఇలాంటి వాటిలో ఇరుక్కొని యువత జీవి తాలను నాశనం చేసుకో వద్దని అన్నారు. క్రికెట్ బెట్టిం గ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్ పట్ల, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఎస్పీ హెచ్చరించారు.

## స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలి



**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** యువత స్వయం శక్తితో వృద్ధిలోకి రావాలని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ,అంబాత్రక్షేత్ర స్వామి డాక్టర్ ఆది పరాశ్రీ అన్నారు.సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో మాజీ కౌన్సిలర్ సుజాత కృష్ణ మోటార్ వాషింగ్ సెంటర్ ను వారు ప్రారంబించారు.ఈ సందర్భంగా నాగురావు నామాజీ మాట్లాడుతు యువకులు తమ కాళ్లపై తాము నిలబడే వృత్తిని ఎంచుకోవాలని అన్నారు.స్వయం ఉపాధికి కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ముద్ర యోజన కింద రుణాలు ఇస్తున్నదని అన్నారు.వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆది పరాశ్రి స్వామీజీ మాట్లాడుతు ప్రతి మనిషి తన స్వయం శక్తిని నమ్ముకోవాలని అన్నారు.అప్పుడే దైవశక్తి అండగా నిలుస్తుందని అభివృద్ధిలోకి వస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండు రెడ్డి,జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,దళిత మోర్చ అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్,రాష్ట్ర నాయకుడు టి. ఆశప్ప,జిల్లా కోశాధికారి సిద్ది వెంకట్ రాములు,మున్సిపల్ మాజీ చైర్మన్ నందు నామాజీ , బిజెపి నాయకులు మిర్చి వెంకటయ్య,శ్యామ్ సుందర్ గౌడ్ ,పోశల్ వినోద్ కుమార్,సాయిబన్న,, లప్ప అశోక్,గోపాల్ యాదవ్,నక్క సత్యనారాయణ, ప్రభంజన్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత తాగునీటి సరఫరా

● ట్యాంకర్‌ను ప్రారంభించిన కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 24 (జనం సాక్షి) :** సంగారెడ్డి పట్టణంలో వాసవి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచిత మంచినీటి సరఫరాను సోమవారం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి జెండా ఊపి ప్రారంభించారు. వేసవిలో సంగారెడ్డి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపాలిటీకి అందజేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్ ను కలెక్టర్ ప్రారంభించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా ఎండాకాలంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం మున్సిపాలిటీకి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు మంచినీటి సరఫరా వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేసేవారని తెలిపారు. చలికాలంలో వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు చలి నుండి కాపాడడం కోసం వాసవి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వాసవి స్వచ్ఛంద సంస్థ జిల్లాలో మంచి గుర్తింపు తెచ్చుకుందన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తోపాజి అనంత కిషన్, మున్సిపల్ కమిషనర్ ఎస్‌సివికె చవాన్, వాసవి స్వచ్ఛంద సంస్థ, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



## పెండింగ్ బిల్లుల కోసం మాజీ సర్పంచుల నిరసన

**వనపర్తి, మార్చి 24 (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ తాజా మాజీ సర్పంచులు కొత్తకోట చౌరస్తాలోని అయ్యప్ప విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కొత్తకోట మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వనపర్తి ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రాన్ని అందజేశారు. మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీనివాసులు నాయకత్వం వహించగ,వనపర్తి జిల్లా జడ్పి మాజీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ,మాజీ జడ్పిటీసి పొగాకు విశ్వశ్వర్, మాజీ సీడిసి చైర్మన్ బీసం చెన్నకేశవ రెడ్డి ,పూర్వ మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఎద్దుల నగేష్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు అయ్యన్న,ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్,విద్యార్థి విభాగం నాయకులు శ్రీనుజీ,మండల యూత్ అధ్యక్షులు పసుపుల నెహ్రూ,మండల మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ లాలూ,బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి వికాస్ లు పాల్గొని సర్పంచుల నిరసనకు సంఘీభావం తెలిపారు. పెండింగ్ బిల్లులు రానందున మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్ ఆదర్శ్ సురభికి తెలిపారు.గ్రామ పంచాయతీల సర్పంచులతో పాటు కొత్తగా ఏర్పాటైన చిన్న చిన్న గ్రామ పంచాయతీలకు..తాండాల గ్రామ పంచాయతీలకు పెద్ద ఎత్తున పెండింగ్ బిల్లులు వచ్చేది ఉందని,పనులు చేయడానికి తెచ్చిన అప్పులకు వడ్డీలు చెలించలేక సతమతమవుతున్నారని,ఆ బిల్లులు రాకపోతే వారికి ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరగా, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలి

● ఆల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఫరూక్ హుస్సేన్

**వనపర్తి, మార్చి 24 (జనంసాక్షి) :** ముస్లీం సమాజానికి తీరని నష్టాన్ని కలిగించే వక్ఫ్ చట్టాన్ని సవరించే బిల్లును వెంటనే మానుకోవాలని ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ (ఆల్ మేవా) రాష్ట్ర అద్యక్షులు షేక్ ఫరూక్ హుసేన్ డిమాండ్ చేశారు. ఆల్ మేవా అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జిల్లా శాఖ అధ్యక్షుడు మహమ్మద్ అయ్యూబ్ అధ్యక్షత వహించగా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఖాదర్ స్వాగతం పలికారు. దేశ వ్యాప్తంగా లక్షల కోట్ల రూపాయల విలువ గల వక్ఫ్ భూములను, ఆస్తులను దోచుకోవడానికి నరేంద్రమోడీ సర్కార్ కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా హక్కులు కలిగి ముస్లింలు ఉన్న దర్గాలను, మసీదులను, ఆశిరా?నాలను, స్మశాన వాటిక లను, ఖాళీ స్థలాలను తన ఆధీనంలో తీసుకునే కుట్రలో భాగంగానే వక్ఫ్ బిల్లును ప్రవేశ పెట్టబోతుందని దీన్ని ముస్లిం సమాజము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు.లౌకిక వాదులు, సామాజిక వేత్తలు, మేధావులు, ప్రజా సంఘాలు, అన్ని పార్టీలు వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లీంలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు .దేశానికి



స్వాతంత్ర్యం రాక ముందు నుంచి వక్ఫ్ బోర్డు, దానికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. మైనార్టీల సంక్షేమానికి వ్యతిరేకంగా చేపట్టే చర్యలను అడ్డుకుంటారన్న దురుద్దేశంతోనే బీజేపీ ఒక్క ముస్లీంను కూడా కేంద్ర మంత్రి వర్గంలోకి తీసుకోలేదని దుయ్యబట్టారు.ఇప్పటికే వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తు జమాతుల్ ఉలేమా హింద్ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించిందని, కేంద్రం దీన్ని నిర్లక్ష్యం చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు. ప్రజా సంఘాలు లౌకికవాదులు రోడ్లపై వచ్చితీవ్రమైన ఆందోళనలు చేస్తారని హెచ్చరించారు అందుకు ప్రతి ఒక్క ముస్లిం ఉద్యోగి సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సయ్యద్ అబ్దుల్ వహీద్ షా ఖాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం. ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారంలో.నిర్లక్ష్యం వహించడం సబబు కాదని, పెండింగ్ లో ఉన్న కరువు భత్యం విడుదల చేస్తూ మెరుగైన ఫిట్మెంట్ తో కూడిన పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర కోశాధికారి ఎండి. రషీద్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ షేక్ ఫరీద్. రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు హబీబ్ అబ్దుర్ రహ్మాన్,సంఘ జిల్లా నాయకులు ముహమ్మద్ ఇష్రత్ అలి, శ్రీ ఎం డీ ఆరిఫ్, ఎండీ. ఖలీల్, జాకీర్, సిరజ్ ఖాన్, ఖాజా నిజాము ద్దీన్, డాక్టర్ సిరాజ్ ,డాక్టర్ ఖుస్రో పాశ, ఖాజా జైనుల అబెడ్డిన్, ఖాజా నిజాముద్దీన్, యూసఫ్ బిన్ నాసర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మదన్ మోహన్ యాదవ్, సుధాకర్ రెడ్డి, టీఎన్ యుఎస్ జిల్లా అధ్యక్షుడు మావిల్ల లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి నర్సింహులు, బీ సీ సంఘం రాష్ట్ర నాయకుడు చింతల బాలయ్య యాదవ్ , శ్రీనివాసులు, కృష్ణయ్య, యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు కిష్టయ్య, ఐఎఫ్టీయూ రాష్ట్ర కార్య దర్శి ఎస్ .ఎం .ఖలీల్ జిల్లా అధ్యక్షుడు విజయ కుమార్, తెరాసా నాయకులు మోహ్సిన్ ఖాన్, రహీమ్,అహ్మద్ అలి సన, నిజాముద్దీన్ ,రజ్జఖ్ రహ్మాన్, హాబీబ్ ముస్లిం ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



● జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలిం చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.సోమవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లోని వీసీ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ నారాయణ పేటను వ్యాధి రహిత జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో 14,707 పరీక్షలు నిర్వహించగా 903 కేసులు నమోదు కాగా వాటిలో 185 టార్గెట్ ఉన్నాయని అందులో 183 కేసులు పరిష్కరించి నట్లు తెలిపారు. టీబీ వ్యాధిని అంతం చేసేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంఎచ్ఓ సౌభాగ్య లక్ష్మి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిష్టమ్మ సూపరింటెండెంట్ సులోచనమ్మ శ్రీధర్, భీష్మ ఫౌండేషన్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సంస్కృతికి ప్రతీకగా నిలిచిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలు





**కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :**

విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని వీటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత, ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కెప్టెన్ డాక్టర్ బి. మధుసూదన్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లతో కలిసి స్థానిక రేకుర్తిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అట్టహాసంగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాలు నిర్వహించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని నరేందర్ రెడ్డి ని ప్రశంసించారు. అల్ఫో ర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియంచాలని సూచిస్తూ అల్ఫోర్స్ విద్యాసంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో, క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు నాటికలు, నృత్యాలు, పాటలు చాలా అలరింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# 210 చలివేంద్రాల ఏర్పాటు




## ములుగు జిల్లా పంచాయతీ అధికారి దేవ్ రాజ్

**ములుగు ప్రతినిధి,మార్చి 24(జనంసాక్షి).**

రాష్ట్ర పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ, కమిషనర్, జిల్లా కలెక్టర్, ములుగు ఆదేశాల మేరకు ములుగు జిల్లాలో ఎండ తీవ్రత దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీ లలో చలి వేంద్రాలు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రదేశాలలో ఏర్పాటు చేయ్యడం జరిగిందని జిల్లా పంచాయితి అధికారి దేవ్ రాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మండుతున్న ఎండల సమయంలో ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటికి వెళ్లినప్పుడు తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అదేవిధంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ, ఆదేశాల మేరకు మూగజీవుల కోసం, పక్షులు కోసం, కోతుల కోసం ప్రత్యేకంగా నీటి తోట్లు, ప్లాస్టిక్ టబ్స్ కలిపి మొత్తం 360 త్రాగు నీటి తోట్లను ఏర్పాటు చేయ్యడం జరిగిందని ఆయన తెలిపారు.

# నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

**బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్.**

**బెల్లంపల్లి, మార్చి 24 (జనంసాక్షి)**



: బెల్లంపల్లి నియోజకవర్గంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన బెల్లంపల్లి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలకు నీటి ఎద్దడి ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని అన్నారు. సీజన్ ప్రారంబానికి ముందే నీటి ఎద్దడి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, పలు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ఎద్దడి నివారణ విషయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నీటి ఎద్దడి నివారణలో ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులు కలిసి పనిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. ఈసమావేశంలో బెల్లంపల్లి ఆర్డీఓ హరికృష్ణ, బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల ఎంపీడీఓలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**
**ఘనంగా వాటర్ షెడ్ యాత్ర ప్రారంభోత్సవం**
**తాటికొండ పాత బస్టాండ్ నుంచి**
**రైతు వేదిక వరకు వాటర్ షెడ్ ర్యాలీ**

**స్టేషన్ ఘన్పూర్, మార్చి 24 ( జనం సాక్షి ) :**



వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం స్టేషన్ ఘనపూర్ మండలం లోని తాటికొండ గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో,మీదికొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి కృషి సించాయా యోజన 2.0 (డబ్ల్యూడిసి- పిఎంకెఎస్ వై 2.0) పథకం అమల్లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర (నీటి పరీవాహక ప్రాంతం/యాత్ర) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్యఅతిథిగా హాజరై వాటర్ షెడ్ ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాకలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్ట్ కింద తాటికొండ, మీదికొండ గ్రామాలు ఎంపికయ్యాయన్నారు. భూమి లోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊట కుంటల ద్వారా భూగర్భ జల మట్టాన్ని పెంచడంతో సాగునీరు అందుతుందని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనికి రోజుకు 300 ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే వాటర్ షెడ్ పథకంలో భాగంగా 50 వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు చేపట్టాలని సూచించారు. అనంతరం మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ని, అధికారులను, పలువురు వాటర్ షెడ్ మార్గద ర్శ కులను జిల్లాకలెక్టర్ శాలువాతో సత్కరించి,ప్రశంసా పత్రాలతో పాటు మొమెంటోలను అందజేశారు. అంత కుముందు తాటికొండ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు నిర్వహించిన వాటర్ షెడ్ ర్యాలీని జిల్లా కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించి, మొక్కలు నాటారు. ఈ సమావేశంలో డీఆర్డీఏ వసంత, డీఏఓ రామారావు నాయక్, డీవైఎస్ ఓ వెంకట్ రెడ్డి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపిడిఓ విజయ శ్రీ, ఏవో చంద్రన్ కుమార్, పిఆర్ ఏఈ రామ కృష్ణ,
ఆర్ఐ శ్రీకాంత్, ఎంపిఓ నర్సింగారావు, ఏపీవో ప్రేమయ్య, వాటర్ షెడ్ డైరెక్టర్ వీరన్న, తాటికొండ పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, మీదికొండ పంచాయతీ కార్యదర్శి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన దర్బార్ దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

## ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా

**ఏటూరునాగారం, మార్చి 24(జనంసాక్షి) :**




ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఆదేశించారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (15) దరఖాస్తులను ఐటీడీఏ పిఓ చిత్ర మిశ్ర కి స్వయంగా దరఖాస్తులు సమర్పించారు. ఈ గ్రీవెన్స్ సెల్ లో వి శ్రీనివాస్ ఆఫీస్ మేనేజర్ ఐటిడిఎ, ఏ అనిల్ డిప్యూటీ తహసీల్దార్ ఎస్డిసి ఐటిడిఏ,ఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్ఐటిఐ, వెంకన్న డిప్యూటీ తహసీల్దార్ ఆర్ఓఎఫ్ఆర్,శేషి కుమార్ జూనియర్ అసిస్టెంట్ జీసీసీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే క్షయ వ్యాధి నిర్మూలన

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మార్చి 24 (జనం సాక్షి):**



క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. క్షయ గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి వరంగల్

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్ ప్రతినిధి, మార్చి 24(జనంసాక్షి):**

ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆధనవు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ విజయలక్ష్మి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమరాణి లతో కలసి జిల్లావ్యాప్తంగా ప్రజల నుండి పలు సమస్యలపై మొత్తం 85 దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో అధిక మొత్తంలో రెవెన్యూ శాఖ ,కలెక్టరేట్ కి సంబందించిన దరఖాస్తులు వచ్చాయి. అవి రెవెన్యూ శాఖకు 20
కలెక్టరేట్ పరిపాలన విభాగం కి 14 రాగా మిగతావి వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మార్చి 25 నుండి 27 వరకు మూడు రోజుల పాటు నిర్వహించ నున్న రాష్ట్ర స్థాయి రైతు ఉత్పత్తి దారుల సంఘం మేళలో సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ పై బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు



**చెన్నూరు మార్చి 24 (జనం సాక్షి)**

: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచిత, అసత్య ఆరోపణలు చేసిన కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కోటపల్లి పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్‌కు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వాల శ్రీనివాస్ రావ్ మాట్లాడుతూ బండి సంజయ్ కేంద్ర కాబినెట్ లో ఉండి కూడా అబద్దాలు, అసత్యాలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన కేసీఆర్ పైన తన హోదా ను మరిచి బండి సంజయ్ చిల్లర మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ సాంబాగౌడ్, డైరెక్టర్ మనిశెట్టి మల్లయ్య, మండల యూత్ అధ్యక్షులు మారిశెట్టి విద్యాసాగర్, నాయకులు కొట్టె నారాయణ, తిరుపతి రావ్, అక్కల మధుకర్, చందు, రాళ్లబండి స్వామి, కామ శ్రీనివాస్, కుమార్, అజ్మీరా పున్నం మారపాక పోచం, గోనె మోహన్ రెడ్డి భూమయ్య, సందీప్ రెడ్డి, హైమద్, మండలసోషల్ మీడియా కన్వీనర్ ఆసంపెల్లి సంపత్ కుమార్, బాపు నాయక్, ఇందూరి మహేష్, కామెర పవన్, కొత్రంగి మల్లేష్, అజయ్,తదితరులు పాల్గొన్నారు .

# సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం

**వనపర్తి బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి)**

2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి 100% సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు, సివిల్ సప్లై కార్పొరేషన్కు మిల్లర్ల నుంచి రావాల్సిన సీఎంఆర్ ధాన్యంపై పౌరసరఫరాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 వానాకాలం సీజన్ కు సంబంధించి 100% సీఎంఆర్ ధాన్యం అప్పగించిన మిల్లర్లకు మాత్రమే తదుపరి సీజన్ ధాన్యం కేటాయించాలని ఆదేశించారు. 2023-24 ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, సివిల్ సప్లై కార్పొరేషన్కు అప్పగించాల్సిన పెండింగ్లో ఉన్న సీఎంఆర్ ధాన్యాన్ని వేగంగా మిల్లర్లు సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సీజన్లలో ధాన్యం తీసుకొని ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వని మిల్లులపై కేసులు బుక్ చేసి, ఆర్ఆర్ ఆక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. గత వానాకాలం సీజన్ కు సంబంధించి ఇంకా 59 వేల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందని, ఈసారి 100% పూర్తి చేసిన వారికే తదుపరి ధాన్యం కేటాయించబడుతుందని చెప్పారు.అదేవిధంగా, రబీ సీజన్ వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, పౌరసరఫరాల డిఎం జగన్, డీటీలు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణికి 38 ఫిర్యాదులు.

**గద్వాల నడిగడ్డ, మార్చి 24 (జనం సాక్షి):**

ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి**

**గద్వాల్ రూరల్ మార్చి 24 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని సోమవారం జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని,ఉన్నత లక్ష్యాలను సాధించి,ఆర్థిక స్వాలంబన కలిగి ఉండి,పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.మహిళలు వారి యొక్క చట్టాల పట్లా అవగాహన కలిగి ఉండాలని వెల్లడించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం



**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**

**మంథని, మార్చి 24 (జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం బస్సు యాత్రలో భాగంగా ఏప్రిల్ 21న హైదరాబాద్ లో జరిగే ప్లీనరీ పోస్టర్ పోస్టర్ ను మంథనిలో మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నూనె రాజేశం, ముదిరాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాటోళ్ళ సురేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి, మీడియా ఇంచార్జ్ సురేందర్, రాష్ట్ర కార్యదర్శి మంథని విజయ్ కుమార్, మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి, తోడేటి శంకర్ గౌడ్, పెద్దపెల్లి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు దొబ్బెట చంద్రకళ, రాష్ట్ర కార్యదర్శి లలితా ఠాగూర్, రాష్ట్ర కార్యదర్శి సీతక్క అనుముల కళావతి, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మంద భాస్కర్, కార్యదర్శి దామ సదయ్య, మంథని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జాడి జంపయ్య, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం దేవేందర్, జిల్లా కార్యదర్శి కంకటి శ్రీనివాస్, రైతు సందీప్ జ్యోతి ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని పంటలకు సమానంగా నీళ్లు ఇవ్వాలంటూ రాస్తారోకో

- రైతుల మధ్య చిచ్చు పెడుతున్న అధికారులు
- పోలీసులు 36ఎల్ కు నీళ్ళొదలడంతో ఆందోళన విరమణ..

**ఆత్మకూర్ ఎస్, మార్చి 24 (జనంసాక్షి) :** రబీ సీజన్లో వరి పంటకు నీళ్ల ఇవ్వలేమని ప్రభుత్వం చెప్పకుండా నేతలు మోసం చేయగా వచ్చే కొద్ది నీటిని రైతులకు అందించడం లో అధికారులు పక్షపాతం నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ నీళ్ల అందక పంట చేతికొచ్చేసమయంలో నీళ్లు రావడం లేదంటూ రైతులు ఆందోళన కు దిగారు. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ ఎస్ మండలం కోటి నాయక్ తండ వద్ద సూర్యాపేట దంతాలపల్లి రోడ్డు పై %౦తీంజూ% కాల్వ వద్ద సోమవారం రాస్తారోకో నిర్వహించారు. వారబంది ప్రకారంగా గోదావరి జలాలు ఇస్తామని చెప్పిన అధికారులు మెయిన్ కాలువ నుండి 2రోజులు 22ఎల్ కాలువకు, 2రోజులు 36ఎల్ కు, 2రోజులు మెయిన్ కాలువ ద్వారా పెన్ పహాడ్ వైపు నీళ్లు వదలాల్సి ఉండగా అధికారులు నిర్లక్ష్యం చేయడం తో ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు గేట్లు తీసి నీటిని మళ్లించడం తో మిగతా ప్రాంతాల పంట పొలాలు ఎండు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే సగానికి పైగా వరి పొలాలు ఎండి పోగా మిగతా పొలాలు కోత దశకు వచ్చాయని కనీసం ఆ కొద్ది నీటితో పొలాలు కాపాడాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత నాలుగు రోజుల మేల్ కెనాల్కు నీళ్లు వెళ్తున్న 36 ఎల్ కెనాల్ కు నీళ్లు రాకపోవడంతో ఆ ప్రాంతానికి చెందిన రైతులు నిరసన వ్యక్తం చేస్తూ కలెక్టర్ రావాలంటూ నినాదాలతో ఆందోళన చేశారు. స్థానిక ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ సమాచారం తెలుసుకొని సంఘటనా స్థలానికి చేరుకునీ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఇరిగేషన్ ఏఈ సురేష్ వెంటనే క్రేన్ తెప్పించి 36యల్ కాలువ గేట్లు ఎత్తివేసి మెయిన్ కెనాల్ గేట్లను మూసివేశారు 36ఎల్ కాలువ ఆత్మకూర్ ఎస్ తో పాటు చివేంల మండలం లోని కొన్ని గ్రామాలకు నీళ్లు వెళ్ళడం తో రైతులు ఆందోళన విరమించారు.

**వేతనాలు అలవెన్సులు వచ్చినా విధులకు హాజరు కాని ఇరిగేషన్ అధికారులు**

రవి సీజన్లో గోదావరి జలాలు అందించడం ప్రభుత్వం విఫలం కాగా వచ్చిన కొద్ది నీటిని రైతులకు అందించటలో ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. భారీ వేతనాలతో పాటు అలవెనుసులు వస్తున్నప్పటికీ కనీసం కాలువల్లో వచ్చే నీరు ఎటు వెళ్తున్నాయి ఎంతవరకు ఉపయోగపడుతున్నాయి అని చూసుకునే పరిస్థితులు లేరు. కింది స్థాయిలో వర్క్ ఇన్స్పెక్టర్లు తప్ప ఏఈ నుండి డిఈ, ఈఈలు కూడా కాలువలో నీటిని పరిశీలించేందుకు సుముఖంగా లేరని తెలుస్తుంది. నీళ్లు సక్రమంగా అందకపోవడంతో రైతుల ఒత్తిడి జరుగుతుందని భయం తో రావడం లేదా లేక ఇతర వ్యాపకాలు ఉండి నీటి సరఫరాను పరిశీలించడం లేదా అని విమర్శలు వస్తున్నాయి. వారబంది ప్రకారం నీళ్లు ఇస్తున్నప్పటికీ ఇంజనీరింగ్ శాఖకు సంబంధించిన అధికారులు నెలకు ఒకసారి కూడా కాలువల వైపు కన్నెత్తి చూడలేదని విమర్శలుస్తున్నాయి. కనీసం రైతులు ఆందోళనకు దిగిన ఉన్నత స్థాయి ఇంజనీరింగ్ శాఖ అధికారులు



స్పందించడం లేదని రైతులు ఆందోళన చేస్తున్నారు. గత రెండు నెలలుగా ఆత్మకూరు మండలంలో ప్రతి వారబంది సమయంలో నీళ్ల పంపిణీలో అధికారులు నిర్లక్ష్యం పక్షపాతం ,వఇస్తున్నారని రైతులు వందలాదిమంది రోడ్డుపై రాస్తారోకోలు ఆందోళన చేస్తున్నప్పటికీ ఏ ఒక్క అధికారి సంఘటన స్థలానికి చేరుకోవడం లేదు. కోటి నాయక్ తండ వద్ద మెయిన్ కెనాల్ కు ఉన్న గేట్లకు ఏకంగా వెల్డింగ్ తో చేసిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారులు నిర్లక్ష్యానికి పరాకాష్టగా మారింది. భారీ వేతనాలతో పాటు ఇతర అలవెన్స్ కారు, అలవెన్స్ కింద ఒక అధికారికి 35 నుంచి 40 వేల రూపాయలు వస్తున్నాయని నెలలో ఒకసారైనా కాలువలను పరిశీలించేందుకు రావడంలేదని రైతులు ఆరోపణ చేస్తున్నారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి కాలువల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆలయాలు ప్రశాంతతకు నిలయాలు



**జడ్చర్ల, మార్చి 24 (జనం సాక్షి) :** ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని, ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చించోడ్ అభిమన్యు రెడ్డి అన్నారు. రాజపూర్ మండల పరిధిలోని సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీలోని అంజమ్మ తండాలో సోమవారం నిర్వహించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి చతుర్థ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో అభిమన్యు రెడ్డి పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన బోగ్ బండారు, అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిమన్యు రెడ్డి మాట్లాడుతూ దేవాలయాలను సందర్శించడానికి ప్రతి ఒక్కరూ కొంత సమయాన్ని కేటాయించాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో దేవాలయ నిర్వాహకులు మాజీ జడ్పిటిసి మోహన్ నాయక్, జడ్చర్ల కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, బుక్క మహేష్, నందకిషోర్ గౌడ్, నాయకులు కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## మాకు రక్షణ కల్పించండి..

- పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట



**జమ్మికుంట, మార్చి 24 (జనం సాక్షి) :** జమ్మికుంట మండలం మాచనపల్లి గ్రామానికి చెందిన జంగం చందు (24) అనే యువకుడు వరంగల్ మిల్స్ కాలనీకి చెందిన గుళ్ళ మహిత (23) అనే యువతిని ప్రేమించి పెళ్లి చేసుకొని సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించారు. చందు, మహిత ల కుటుంబ సభ్యులను పోలీస్ స్టేషన్ కు పిలిపించిన సిఐ వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. మేము ప్రేమించుకుని పెళ్లి చేసుకున్నామని జీవితాంతం కలిసి ఉంటామని వారు ఇద్దరు ఇటు పోలీసులకు అటు కుటుంబ సభ్యులకు తెలపగా వారిద్దరూ మేజర్లు కాబట్టి చట్టపరంగా నేనేమి చేయలేనని మీరే కూర్చొని మాట్లాడుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించినట్లు సిఐ తెలిపారు. అనంతరం నూతన దంపతులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఫిబ్రవరి 15వ తేదీన తిరుపతిలో పెళ్లి చేసుకున్నామని అనంతరం ఎవరి ఇండ్లకు వారు వెళ్లిపోయామని ఇరు వర్గాల కుటుంబ సభ్యులను ఒప్పించిన తర్వాత కలిసిందామని నిర్ణయించుకోగా అమ్మాయి తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో సోమవారం జమ్మికుంట పోలీసులను ఆశ్రయించడం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు పలు సమస్యలపై 131 అర్జీలు రావడం జరిగాయని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన అర్జీల పెండెన్సీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని, 803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క్అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఒ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమానికి సంపూర్ణ సహకారం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- అన్ని మతాల సారాంశం ఒక్కటే
- ప్రముఖ వక్త బ్రదర్ షఫీ
- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆధ్వర్యంలో భారీ ఇఫ్తార్ విందు

**పటాన్చెరు, మార్చి 24 (జనం సాక్షి) :** పటాన్చెరు నియోజకవర్గం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. కులం మతం ప్రాంతాలకు అతీతంగా పరమత సహనం పెంపొందిస్తున్నామని తెలిపారు. ముస్లింల అభివృద్ధికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు.. సొంత నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా మసీదులు, అశీర?నాలు నిర్మించడం జరిగిందని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్లో నియోజకవర్గ స్థాయి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వక్త, బ్రదర్ షఫీ పరమత సహనంపై ప్రత్యేకంగా బోధనలు చేశారు.



అన్ని మతాల సారాంశం ఒక్కటేనని.. కష్టనష్టాలలో ఒకరికొకరు అండగా నిలవాలని కోరారు. ప్రపంచంలోనే భారతదేశం విభిన్నమైనదని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ముస్లింలకు తగు ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు..అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, విందు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాలి అనిల్ కుమార్, నియోజకవర్గ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ముస్లిం మత పెద్దలు, ముస్లింలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణికి 25 ఫిర్యాదులు

**నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 25



ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు అదనపు కలెక్టర్ రెవిన్యూ బెంషాలం, ఆర్. డి. ఓ. రాంచందర్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా పోలీసులు పనిచేయాలి



- జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల నడిగడ్డ, మార్చి 24 (జనం సాక్షి) :** ప్రజలకు పోలీస్ అధికారులు,సిబ్బంది జవాబుదారీగా ఉంటూ బాధ్యత తో పనిచేయాలని జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 10 మంది ఆర్జీ దారుల నుంచి డి .ఎస్పి మోగిలయ్య,గద్వాల,ఆలంపూర్, శాంతినగర్ సర్కిల్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో పోలీస్ స్టేషన్ ఎస్సై లతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి, జవాబుదారీ గా ఉంటూ న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## సీసీ రోడ్డు వేయాలని ఎండలో నిల్చొని మహిళల నిరసన



**చేర్యాల, మార్చి 24 (జనంసాక్షి) :** చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఏడవ వార్డుకు చెందిన మహిళలు అందరూ కలిసి మధ్యాహ్నం ఎండలో నిల్చొని నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామంలోని మా వార్డుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఏ నిధులతో సీసీ రోడ్డు నిర్మించాలని, గ్రామ పంచాయతీలో గత రెండు సంవత్సరాల క్రితమే తీర్మానం చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ గ్రామానికి సిసి రోడ్లుమంజూరు అయ్యాయి. అందులో మా వార్డుకు మంజూరు అయిన రోడ్డును మా కింది వార్డుకు తరలించుకొని పోయి వేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. మా వార్డు నుండే అనేకమంది మెయిన్ రోడ్డుకు రావడం, పాత గ్రామపంచాయతీ వరకు ఇక్కడ నుండే ప్రజలందరూ వెళ్లడం జరుగుతుంది. ఈమధ్య జరిగిన ఎన్నికల్లో మా వార్డులో అందరూ కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసిన కావాలనే కొందరు ఈ గ్రామంలో తప్పుడు ప్రచారం చేస్తూ వార్డు ఎలాంటి అభివృద్ధి చెందకుండా అడ్డుపడుతున్నారు.స్థానిక రాజకీయ నాయకులు భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున ఎవరు ప్రచారానికి వచ్చిన మా వార్డుకు రాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పండుగ పరుశరాములు, వడ్లూరి కనకచారి, కర్ణకంటి లత, వడ్లూరి భాగ్యమ్మ, పండుగ పద్మ, యాడారం మధురమ్మ వడ్లూరి భావన, దారోజు రజిత, యాడారం దేవేంద్ర, కందోజు లక్ష్మి, వడ్లూరి రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# చివరి వ్యక్తి వరకు సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలి

- క్షయ వ్యాధి నిర్మూలనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి, మార్చి 24 (జనంసాక్షి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులందరు ప్రజా సమస్యలను తీర్చటంలో మంచిగా విధులు నిర్వహిస్తున్నారని, ఇలాగే ఎల్లప్పుడూ విధులు నిర్వహించి ప్రజా సమస్యలు పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 22 దరఖాస్తులు,డిఆర్డిఏకి 9 దరఖాస్తులు, పంచాయతీ రాజ్ శాఖకి 6 దరఖాస్తులు, మిగిలిన 21దరఖాస్తులు వివిధ శాఖలకి సంబందించి వచ్చాయని, మొత్తం 58 దరఖాస్తులు వచ్చాయని,



తదుపరి పరిశీలనకై అర్జీలను సంబంధిత అధికారులకి అందజేశారు.ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిక్షయ్ సివిర్ లో భాగంగా డిసెంబర్ 7 నుండి మార్చి 17 వరకు జరిగిన 100 రోజుల కార్యక్రమంలో దుర్బలమైన స్థితిలో ఉన్న స్క్రీనింగ్ టెస్ట్ లు చేశామని,అందులో 17838 అనుమానతులను గుర్తించి, వారిలో 491 మందిని టిబి రోగులను గుర్తించామని అన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో నెలకి రూ.1000 చొప్పున 6 నెలలకి రూ. 6000 లను 1911 మందికి రూ.8501500 లబ్ధిదారుల అకౌంట్ లో వేయటం జరిగిందని, 1983 మందికి న్యూట్రిషన్ కిట్లు అందజేశామని, వారికి టాబ్లెట్స్ , న్యూట్రిషన్ కిట్స్ అందజేశామని చికిత్సను 6 నెలలు కొనసాగేలా ఆశవర్కర్లు, ఎఎన్ఎంలు, మెడికల్ అధికారులు తరుచుగా మాట్లాడాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి టిబి నుండి విముక్తి కల్పించి సూర్యాపేట జిల్లాను టిబి రహిత జిల్లాగా మార్చేందుకు వైద్యాశాఖతో పాటు అన్ని శాఖలు సమన్వయము చేసుకుంటూ ప్రజలలో అవగాహనా కల్పించేందుకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎంహెచ్ఓ డాక్టర్ కోటా చలం, డిపిఓ యాదయ్య, డిఈఓ అశోక్, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు లత, శంకర్, జగదీశ్వర్ రెడ్డి,అధికారులు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరం

- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనం సాక్షి) :** ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్ చేయడం చట్టరీత్యా నేరమని, ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ బెట్టింగ్స్ మానుకోవాలని,బెట్టింగ్స్ వేసి డబ్బులు నష్టపోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని, జిల్లా ఎస్పి యం. రాజేష్ చంద్ర తెలిపారు. క్రికెట్ మ్యాచ్ లు దేశంలో ఈనెల 22 న మొదలు అయ్యాయని.ఇవి సుమారు రెండు నెలల పాటు కొనసాగుతాయని, ఇట్టి విషయములో చాలా మంది యువకులు మ్యాచ్ గెలుపు ఓటముల విషయములో పెద్దమొత్తములో బెట్టింగ్ చేసే అవకాశం ఉన్నదని. ఇలా చేయడం వలన కోలుకోలేని విధంగా ఆర్థిక నష్టం జరిగి చివరకు ఆత్మహత్య లు చేసుకునే ప్రమాదం ఉందన్నారు.ఈ మ్యాచులు ప్రారంభం అయ్యాయి కావున



తల్లితండ్రులు మీ పిల్లల ప్రవర్తనలో ఏదైనా మార్పులు ఉన్నాయా గమనించి వారితో తరచూ మాట్లాడగలరన్నారు. లేదంటే డబ్బులు, ప్రాణాలు పోయే అవకాశం ఉందన్నారు. ఎవరైనా ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్ లకు బెట్టింగ్ కు పాల్పడితే పోలీస్ వారికీ సమాచారం ఇవ్వగలరు మీ వివరములు గోప్యముగా ఉంచబడుతాయని తెలిపారు.




## బీమాపై జీఎస్టీ 5 శాతం..?

**జనంసాక్షి:**ఆరోగ్య, జీవిత బీమా పాలసీలను జీఎస్టీ నుంచి మినహాయించాలన్న డిమాండ్ చాలా రోజుల నుంచి వినిపిస్తోంది. దీనిపై జీఎస్టీ కౌన్సిల్‌లో పలుమార్లు చర్చించినా నిర్ణయం మాత్రం వాయిదా పడుతూ వస్తోంది. అయితే త్వరలో జరగబోయే సమావేశంలో ఈ పాలసీలపై పన్ను తగ్గించేందుకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకరించవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం 18 శాతంగా ఉన్న జీఎస్టీని పూర్తి రద్దుకు బదులు 5 శాతానికి తగ్గించొచ్చని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి."జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలను జీఎస్టీ నుంచి పూర్తిగా మినహాయించడానికి మేం అనుకూలంగా లేం. కానీ పన్ను రేట్లు తగ్గించాలని కోరుకుంటున్నాం. ఈ దిశగా మా నివేదికను సిద్ధంచేశాం. ఇక దీనిపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత జీఎస్టీ కౌన్సిల్‌దే. కొత్తగా ప్రతిపాదించిన 5 శాతం జీఎస్టీ, పాలసీ తీసుకునేవారిపై భారాన్ని తగ్గిస్తుంది" అని మంత్రుల బృందంలోని సభ్యుడొకరు ఓ ఆంగ్లపత్రికకు వెల్లడించారు. మెజార్టీ సభ్యులు పన్ను తగ్గింపును సమర్థిస్తున్నారు. అటు బీమా సంస్థలు సైతం జీఎస్టీ పూర్తి రద్దును వ్యతిరేకిస్తున్నాయి. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందడానికి అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి నేతృత్వంలోని మంత్రుల బృందం హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్‌లపై నివేదికను ఇప్పటికే జీఎస్టీ కౌన్సిల్ ముందు ఉంచింది. టర్మ్ ఇన్సూరెన్స్‌లపై జీఎస్టీని పూర్తిగా మినహాయించాలని ప్రతిపాదించింది. సీనియర్ సిటిజన్లకు టర్మ్ ఇన్సూరెన్స్‌లు, హెల్త్ ఇన్సూరెన్స్ చెల్లింపులపై పూర్తి మినహాయింపు ఇవ్వాలని పేర్కొంది. అలాగే ఆరోగ్య బీమా పాలసీలపై రూ.5 లక్షల వరకు 5 శాతం జీఎస్టీ విధించాలని మంత్రివర్గం ప్రతిపాదించింది. దీనిపై డిసెంబర్ 21న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో రాష్ట్రాల ఏకాభిప్రాయం వ్యక్తమైనప్పటికీ.. అప్పటికి నిర్ణయం వాయిదా పడింది. ఇటీవల బీమా నియంత్రణ ప్రాధికార సంస్థ (%×=ణూ×%) జీఎస్టీ కోతపై తన అభిప్రాయాన్ని తెలియజేసిన సంగతి తెలిసిందే. దీంతో ఏప్రిల్ నెలాఖరులో గానీ, మే నెలలో గానీ కౌన్సిల్ సమావేశం ఉండొచ్చు. అక్కడ తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

## సెల్లర్లకు అమెజాన్ గుడ్‌న్యూస్..

### ఆ ఉత్పత్తులపై జీరో కమీషన్

ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ అమెజాన్ తమ వేదికపై ఉత్పత్తులు విక్రయించే చిన్న విక్రేతలకు గుడ్‌న్యూస్ చెప్పింది. 135 కేటగిరీలకు చెందిన రూ.300 కంటే తక్కువ విలువ కలిగిన 1.2 కోట్ల ఉత్పత్తులకు సెల్లర్ ఫీజును (రిఫరల్ ఫీజు) రద్దు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించింది. ఏప్రిల్ 7 నుంచి ఇది అమల్లోకి రానుంది. ఇప్పటివరకు తమ వేదికను ఉపయోగించుకొని ఉత్పత్తులు విక్రయించినందుకు గానూ సెల్లర్ల నుంచి అమెజాన్ కమీషన్ తీసుకుంటుంది. ఈ మొత్తం కేటగిరీని బట్టి 2 శాతం నుంచి 16 శాతం వరకు ఉంటుంది. అమ్మకం ధర ఆధారంగా ఈ ఫీజును నిర్ణయిస్తుంటుంది.దీంతోపాటు వెయిట్ హ్యాండ్లింగ్, షిప్పింగ్ ఛార్జీలను సైతం అమెజాన్ తగ్గించింది. ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి ఇతర ఫుల్‌ఫిల్‌మెంట్ ఛానెల్స్ ద్వారా చేసే షిప్పింగ్ రేట్లను రూ.77 నుంచి రూ.65కి తగ్గించినట్లు అమెజాన్ తెలిపింది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 4.20 | ₹ 4.22 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹ 82,150 (22 క్యారెట్లు) | ₹ 89,620 (24 క్యారెట్లు) |
|---|---|

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,10,000

# ఆరో రోజూ అదే జోరు..

### ఇంట్రాడేలో సెన్సెక్స్ 78వేల పైకి!

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాల్లో ముగిశాయి. బ్యాంకింగ్ స్టాక్స్ సూచీలను ముందుండి నడిపించాయి. దీంతో వరుసగా ఆరో ట్రేడింగ్ సెషన్‌లోనూ సూచీలు భారీగా లాభపడ్డాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడడంతో చాలా రోజుల తర్వాత మళ్లీ 78 రోజుల మార్కును అందుకుంది. నిఫ్టీ 23,700 స్థాయిని దాటింది. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. నిఫ్టీ మిడ్ క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర లాభపడ్డాయి.సెన్సెక్స్ ఉదయం 77,456.27 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 76,905.51) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కదలాడింది. ఇంట్రాడేలో 78,107.23 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 1078.87 పాయింట్ల లాభంతో 78వేలకు కాస్త



దూరంలో 77,984.38 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 23,700 పాయింట్ల మార్కును దాటింది. చివరికి 307.95 పాయింట్లు లాభపడి 23,658.35 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి 85.64కు చేరింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72.54 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3030 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. గత కొన్ని నెలలుగా విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు తీవ్ర నష్టాలు ఎదుర్కొన్నాయి. గత మూడు నాలుగు సెషన్లుగా నెట్ బయ్యర్లుగా నిలుస్తుండడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. శుక్రవారం పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు దాదాపు రూ.7,470 కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు.అమెరికాలో బాండ్ల రాబడి తగ్గుముఖం పట్టడం కూడా మన మార్కెట్లకు పాజిటివ్‌గా మారింది. అమెరికాలో పదేళ్ల ట్రెజరీ రాబడులు ఫిబ్రవరితో పోలిస్తే 40 బేసిస్ పాయింట్లు క్షీణించి 4.28 శాతానికి చేరాయి. దీంతో భారత్ వంటి వర్ధమాన మార్కెట్లవైపు విదేశీ మదుపర్లు దృష్టి సారిస్తున్నారు.

# అప్పులతోనే తిప్పలు

### సరైన ప్రణాళికతో వాటిని వదిలించుకోండిలా..

### ప్రతి రూపాయీ మీ ఖాతాలోనే ఉండాలి

**జనంసాక్షి:**ఆర్థిక నిర్వహణ అంటే.. పొదుపు చేయడం లేదా పెట్టుబడులు పెట్టడం అనే అనుకుంటారు చాలామంది. కానీ, ఆర్థిక నిర్వహణ అంటే 'పొదుపు, మదుపుతో పాటు భవిష్యత్తులో వచ్చే ఖర్చులకూ సిద్ధంగా ఉండటం..అప్పులు లేకుండా ప్రతి రూపాయీ మన ఖాతాలోనే ఉండటం.. చిన్న చిన్న ప్రణాళికలను అమలు చేస్తూ.. రుణాల తిరిగి చెల్లింపు కోసం నెలవారీ కట్టే వాయిదాలను, సాధారణ ఖర్చులనూ సమతౌల్యం చేసుకోవడం'. ముఖ్యంగా అప్పుల భారాన్ని తగ్గించుకోవాలి.ఇల్లు, స్కూటర్, కారు, టీవీ, ఏసీ, మొబైల్.. ఇలా ఏది కొనాలన్నా అప్పు చేస్తున్నారు. సంపాదనలో దాదాపు 80 శాతాన్ని, రుణ వాయిదాలకే కేటాయిస్తున్నారు చాలామంది. సరైన ప్రణాళిక, పట్టుదల ఉంటే ఈ అప్పుల నుంచి విముక్తి పొందడం కష్టమేమీ కాదు. లేకపోతే మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోతారు. రుణాలు తీర్చాలంటే ముందుగా మీ ఆర్థిక పరిస్థితిని అంచనా వేసుకోవాలి. మీ ఆదాయం, ఖర్చులు, ఆస్తులు, అప్పుల గురించి స్పష్టమైన అవగాహన ఉండాలి. అప్పు తీర్చేందుకు రెండు పద్ధతుల్లో ముందుకెళ్లొచ్చు. అత్యధిక వడ్డీ ఉన్న అప్పులపై దృష్టి పెట్టడం. లేదా చిన్న అప్పులను ముందుగా తీర్చేయడం. మీ ఆర్థిక పరిస్థితి ఏ పద్ధతికి సహకరిస్తుందో అంచనా వేయండి. అనేక అప్పులను నిర్వహించడం చాలా కష్టం. అధిక వడ్డీ రుణాలన్నింటినీ కలిపి ఒకే రుణంగా మార్చుకునేందుకు ప్రయత్నించొచ్చు. ఉదాహరణకు రెండు మూడు వ్యక్తిగత రుణాలకు బదులు గృహరుణంపై టాపప్ తీసుకోవచ్చు. మీకు మంచి క్రెడిట్ స్కోరుంటే.. తక్కువ వడ్డీకి రుణం పొందేందుకు వీలుంటుంది. మీ ప్రస్తుత గృహరుణాన్నీ తక్కువ వడ్డీకి మార్చుకోవచ్చు.రుణ వాయిదాలను ఆలస్యంగా చెల్లిస్తే అపరాధ రుసుములు తప్పవు. వాయిదా ఆలస్యమైతే



క్రెడిట్ స్కోరుపైనా ప్రభావం పడుతుంది. సమయం మించిపోకుండా వీలైతే.. గడువు తేదీకి ముందే కార్డు బిల్లులను చెల్లించడం మంచిది. వాయిదాలకు సరిపోయే మొత్తం ఎప్పుడూ మీ ఖాతాలో ఉండాల్సిందేనని మర్చిపోవద్దు. అధిక వడ్డీ రేటుకు లభించే వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డులు, కోరుకున్న జీవన శైలికి ఆర్థిక సహాయం చేస్తాయి. కానీ, ఇవి ఎక్కువ సమయం కొనసాగకుండా.. సాధ్యమైనంత వరకు వీటి అవసరం లేకుండా ఖర్చులు ఉండాలి. అత్యవసరాల్లోనే వీటిని ఉపయోగించుకోవాలి. క్రెడిట్ కార్డుతో అధికంగా ఖర్చు చేస్తుంటే.. కచ్చితంగా కట్టడి చేయాల్సిందే. తక్కువ పరిమితితో ఉండే ఒక క్రెడిట్ కార్డు మాత్రమే వాడాలి. ఎక్కువ బాకీ ఉండి, కనీస మొత్తాన్ని మాత్రమే చెల్లిస్తుంటే.. వీలైనంత తొందరగా బాకీ చెల్లించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలి. అప్పులు త్వరగా తీర్చేసేందుకు వాయిదా మొత్తాన్ని పెంచాలి. గృహరుణం లాంటివి ఉన్నప్పుడు ఏడాదికో అదనపు ఈఎంఐ చెల్లించడం అలవాటు చేసుకోవాలి. అప్పుడే రుణ భారం తగ్గుతుంది. ఉదాహరణకు.. మీరు రూ.50 లక్షల గృహరుణాన్ని 20 ఏళ్ల వ్యవధికి 8.5% వడ్డీతో తీసుకున్నారనుకుందాం. దీనికి నెలకు రూ.43,391 వాయిదా చెల్లించాలి. 20 ఏళ్లకు మొత్తం వడ్డీ రూ.54,13,878 అవుతుంది. ఇలా కాకుండా.. ఏడాదికోసారి రూ.50వేలు అదనంగా రుణానికి చెల్లించారనుకుందాం. అప్పుడు 20 ఏళ్లలో చెల్లించే వడ్డీ.. రూ.42,06,044. అంటే మీకు ఆదా అయ్యే మొత్తం రూ.12,07,834. చూశారుగా ఎంత లాభమో.. క్రమశిక్షణతో ఖర్చులకు కళ్లెం వేసుకోవాలి, విలాసాలను త్యాగం చేయాలి. అప్పు తీరాక.. మన చేతిలో డబ్బు ఉంటే, అప్పుడు ఇలాంటి ఖర్చులు పెట్టుకోవచ్చు. ఆర్థిక నిపుణుల సూచనల ప్రకారం.. నికర ఆదాయంలో నెలవారీ వాయిదాలు 50 శాతానికి మించి ఉండకూడదు. ఈ పరిమితి దాటితే ఆర్థిక గందరగోళం ఏర్పడటమే కాకుండా.. ఆదాయం తగ్గితే.. వాయిదాలు కట్టలేకపోతారు. మీ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఉన్న మార్గాలను అన్వేషించండి. దీనివల్ల మీ రుణ చెల్లింపుల ప్రక్రియను వేగవంతం చేయొచ్చు.బడ్జెట్ రూపొందించుకుని, దానికి కట్టుబడి ఉండటం అలవాటు చేసుకోవాలి. రూపాయి ఆదా చేస్తే.. రూపాయి సంపాదించినట్లే. అవసరాన్ని బట్టి, ఆర్థిక నిపుణులను సంప్రదించి, తగిన సలహాలు తీసుకోవడమూ మంచిదే.అంతిమ లక్ష్యం అప్పు తీర్చడమే అన్నట్లు కాకుండా.. మీ దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకూ ప్రాధాన్యం ఇవ్వడం మర్చిపోవద్దు. ముఖ్యంగా పిల్లల చదువులు, మీ పదవీ విరమణ ప్రణాళికలపై దృష్టి పెట్టండి.ఊహించని ఖర్చులు తట్టుకునేందుకు, ఎలాంటి పరిస్థితుల్లోనైనా వాయిదాలను చెల్లించేందుకు కనీసం 6 నెలల అత్యవసర నిధి సిద్ధంగా ఉంచుకోండి.

# ప్రపంచంలోనే పే........ద్దది


## చైనాలో మెగా ఫ్యాక్టరీ.. అమెరికా సిటీ కంటే పెద్దగా..



*వినూత్న, భారీ ప్రాజెక్టులకు పెట్టింది పేరైన చైనా దేశం మరోమారు తన భారీతనాన్ని చాటుకుంటోంది. ఏకంగా ఒక నగరం కంటే పెద్ద స్థాయిలో నూతనంగా ఫ్యాక్టరీని నిర్మిస్తోంది .అమెరికాలోని శాన్ ఫ్రాన్సిస్కో సిటీ కంటే ఎక్కువ విస్తీర్ణంలో అంటే దాదాపు 32వేల ఎకరాలల్లో నిర్మాణ పనులు చకచకా పూర్తవుతున్నాయి.చైనాలోని హెనాన్ ప్రావిన్స్ లోని ఝెన్‌ఝౌ నగరం శివారు ప్రాంతంలో బీవైడీ సంస్థ ఈ ఫ్యాక్టరీని నిర్మిస్తోంది. అన్ని రకాల ఎలక్ట్రిక్ వాహనాలను ఈ కర్మాగారంలో తయారుచేయనున్నారు. తాజాగా ఈ ఫ్యాక్టరీకి సంబం ధించిన ఒక డ్రోన్ వీడియో ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమవడంతో సామా జిక మాధ్యమాల్లో దీని గురించి చర్చ మొదలైంది. ఉత్పత్తి యూనిట్లు, పెద్ద భవనాలు, టెన్నిస్ కోర్టు, ఫుట్‌బాల్ మైదా నాలతో సకల సదుపా యాలతో కర్మాగార పనులు కొనసాగుతున్నాయి. రోజు ఇక్కడ పనిచేసే కార్మి కులతో ఇప్పటికే ఈ ప్రాంతం కొత్త సిటీలా మారి పోయిందని డ్రోన్ వీడియోను చూస్తే అర్థమ వుతోంది. ఇప్పటికే ఇదే ప్రాంత సమీ పంలో బీవైడీ కంపెనీకి ఒక ఫ్యాక్టరీ ఉంది.ఈ ఫ్యాక్టరీ.. అమెరికాలో నెవడా రాష్ట్రంలో విద్యుత్‌కార్ల దిగ్గజం టెస్లాకు చెందిన ఫ్యాక్టరీ కంటే విస్తీర్ణంలో పెద్దదికావడం విశేషం. కొత్త ఫ్యాక్టరీని ఎనిమిది బ్లాకులుగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే బీవైడీ కంపెనీకి ప్రపంచవ్యాప్తంగా 9,00,000 మంది సిబ్బంది ఉన్నారు. మరో మూడు నెలల్లో 2,00,000 మంది సిబ్బందిని కొత్తగా యమించుకోనున్నారు. ఝెన్‌ఝౌ నగరంలో నిర్మిస్తున్న కొత్త కర్మాగారంలో రోజు 60,000 మంది కార్మికులు పనిచేస్తుండటంతో ఇప్పుడు అదొక కొత్త సిటీలా కనిపిస్తోందని ఒక నెటిజన్ అన్నారు. - బీజింగ్,జనంసాక్షి*

## ఏప్రిల్ 28న కెనడాలో ఎన్నికలు

### పార్లమెంట్ రద్దుకు ప్రధాని కార్నీ సిఫార్సు



**ఒట్టావా:** కెనడాలో ఎన్నికల నగారా మోగింది. ఏప్రిల్ 28న ముందస్తు పోలింగ్ జరపనున్నట్లు ఆదివారం కెనడా ప్రధానమంత్రి కార్నీ ప్రకటించారు.ట్రంప్ అధ్యక్షుడయ్యాక అగ్రరాజ్యం అమెరికాతో సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్న వేళ ఆయనీ ప్రకటన చేయడం గమనార్హం. జస్టిన్ ట్రూడో పదవి నుంచి వైదొలగడంతో రెండు వారాల క్రితమే కార్నీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ముందస్తు ఎన్నికలపై ఊహాగానాలు వెలువడుతున్న వేళ ఆదివారం ఆయన గవర్నర్ జనరల్‌తో భేటీ అయి పార్లమెంట్‌ను రద్దు చేయాలని కోరారు. అక్టోబర్ 20న ఎన్నికలు జరగాల్సి ఉంది. అధికార లిబరల్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తుండటంతో కార్నీ ముందస్తు నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు.

# జాతీయం అంతర్జాతీయం

## అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మ..

### సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**అధికార విధులకు దూరంగా జస్టిస్ వర్మను ఉంచుతూ..సుప్రీం కొలీజియం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ నివాసంలో భారీ ఎత్తున నోట్లకట్టలు బయటపడిన వ్యవహారంలో సుప్రీంకోర్టు కొలీజియం సోమవారంనాడు కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ యశ్వంత్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు పంపాలని అధికారికంగా సిఫారసు చేసింది. ఈ మేరకు సీజేఐ సంజయ్ ఖన్నా, న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, సూర్య కాంత్, ఓసీ ఓకాతో కూడిన కొలీజియం అధికారిక ప్రకటన జారీ చేసింది. దీనికి ముందు, జస్టిస్ యశ్వంత్ వర్మను న్యాయపరమైన విధులకు దూరంగా ఉంచుతూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ సోమవారం ఉదయం నిర్ణయం తీసుకుంది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది. ఈనెల 14న తుగ్లక్ రోడ్డులోని జస్టిస్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం చెలరేగడంతో పెద్దఎత్తున నోట్ల కట్టలు బయటపడటం సంచలన మైంది. అగ్నిప్రమాదం జరిగి సమయంలో వర్మ, ఆయన భార్య భోపాల్‌లో ఉన్నారు. అగ్నిప్రమాదం సందర్భంగా స్టోర్‌రూమ్‌లో కాలిన నోట్ల కట్టలు కనిపించిన వీడియోను ఢిల్లీ పోలీసు కమిషనర్ ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు సమర్పించారు. ఆయన ఈ వీడియోతో సహా తన నివేదికను సీజేఐ సంజీవ్ ఖన్నాను అందజేశారు. సుప్రీంకోర్టు తన వెబ్‌సైట్‌లో ఈ సమాచారం ఉంచింది. ఈ మొత్తం వ్యవహారంపై విచారణకు మూడు రాష్ట్రాల న్యాయమూర్తులతో కమిటీ-ని సీజేఐ నియమించారు. కాగా, తనకు కానీ, తన కుటుంబ సభ్యులకు కానీ ఈ నోట్ల కట్టలతో ఎలాంటి సంబంధం లేదని, తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు జరిగిన కుట్ర ఇదని జస్టిస్ వర్మ హైకోర్టు చీఫ్ జస్టిస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. తన ఆర్థిక లావాదేవీలన్నీ బ్యాంకులు, యూపీఐ, కార్డులతోనే జరిపానని, తన స్టోర్‌రూమ్‌ను కేవలం చెత్తను ఉంచేందుకే వాడతామని తెలిపారు.

**వద్దు వద్దంటున్నా..**

**అలహాబాద్ హైకోర్టుకే యశ్వంత్ వర్మ..**

అవినీతి మరక అంటుకుని దాని నుంచి ఎలా బయటపడాలో తెలియని అయోమయ స్థితిలో ఉన్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మను.. అలహాబాద్ హైకోర్టుకే బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం మరోమారు నిర్ణయం తీసుకుంది. యశ్వంత్ వర్మ బదిలీ అంశానికి సంబంధించి గురువారం, సోమవారాల్లో ప్రత్యేకంగా రెండు సార్లు సమావేశమైన సుప్రీంకోర్టు కొలీజియం చివరకు అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పంపాలని నిర్ణయించింది.ఈ మేరకు సీజేఐ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు కొలీజియం తీసుకున్న నిర్ణయాన్ని.. కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే యశ్వంత్ వర్మ అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా వెళ్లాల్సి ఉంటుంది. అవినీతి ఆరోపణల అనంతరం ఏం జరుగుతుందా అని ఉత్కంఠ ఏర్పడింది. యశ్వంత్ యథావిధిగా ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా కొనసాగుతారా.. లేక అలహాబాద్ హైకోర్టు వెళతారా అనే సందిగ్ధంలో ఉండగా సుప్రీంకోర్టు కొలీజియం ఎట్టకేలకు అలహాబాద్ హైకోర్టుకు పంపడానికే మొగ్గుచూపింది. ఢిల్లీ హైకోర్టులో యశ్వంత్ కు ఎటువంటి బాధ్యతలు అప్పగించకపోవడంతోనే.. సుప్రీంకోర్టు కొలీజియం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే అలహాబాద్ హైకోర్టు బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం తొలుత తీసుకున్న నిర్ణయంపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది.

## పార్లమెంట్‌ను కుదిపేసిన డీకే శివకుమార్ వ్యాఖ్యలు




బెంగళూరు/న్యూఢిల్లీ: రిజర్వేషన్లపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ చేసిన వ్యాఖ్యలు.. సోమవారం పార్లమెంట్ ఉభయ సభలను కుదిపేశాయి. డీకేఎస్ వ్యాఖ్యలతో రాజ్యాంగాన్నే మార్చేయాలన్న కాంగ్రెస్ మనస్తత్వం బయటపడిందని బీజేపీ విమర్శించగా.. ప్రతిపక్ష కాంగ్రెస్ గట్టి కౌంటరే ఇచ్చింది. ఈ క్రమంలో రాజ్యసభ 2గం.దాకా కార్యకలాపాలకు దూరంగా ఉండగా, లోక్‌సభ పదే పదే వాయిదా పడుతూ వచ్చింది.కర్ణాటక ప్రభుత్వం మైనారిటీ కోటా కింద కాంట్రాక్టులలో నాలుగు శాతం ముస్లింలకు కేటాయించడంపై బీజేపీ, కాంగ్రెస్‌లు విమర్శలతో పార్లమెంట్‌ను వేడెక్కించాయి. ప్రత్యేకించి ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం శివకుమార్ వ్యాఖ్యలు దుమారం రేపాయి. ఇది రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నమని బీజేపీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు జేపీ నడ్డా అన్నారు. "మతం పేరుతో రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించలేదు. మైనార్టీలను కాంగ్రెస్ మభ్యపెడుతోంది. ఇలాంటి చట్టాలను(కర్ణాటక తెచ్చిన చట్టం గురించి ప్రస్తావిస్తూ..), విధానాలను ఉపసంహరించుకోవాలి. బీఆర్ అంబేద్కర్ మార్గదర్శకత్వంలో రూపొందించిన రాజ్యాంగాన్ని ఎవరూ మార్చలేరు" అని నడ్డా అన్నారు. అయితే.. నడ్డా వ్యాఖ్యలకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే కౌంటర్ ఇచ్చారు. రాజ్యాంగాన్ని మారుస్తానని డీకే శివకుమార్ అనలేదని.. ఆ మాటకి వస్తే బీజేపీ నేతలే రాజ్యాంగంపై ఇష్టానుసారం వ్యాఖ్యలు చేశారని అన్నారు. అంతేకాదు.. గతంలో ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ భారత రాజ్యాంగాన్ని మారుస్తానని బహిరంగంగా వ్యాఖ్యానించారని గుర్తు చేశారు.ఈ అంశం ఇటు లోక్‌సభలోనూ దుమారం రేపగా.. సభ పదే పదే వాయిదా పడుతూ వచ్చింది. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజ్జు డీకేఎస్ వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఇది రాజ్యాంగంపై జరుగుతున్న దాడిగా ఆయన అభివర్ణించారు. ఈ క్రమంలో.. కాంగ్రెస్ ఎంపీలు కౌంటర్‌లతో సభ హీటెక్కింది.మతపరమైన రిజర్వేషన్లు.. ప్రత్యేకించి ముస్లింల కోసం రాజ్యాంగానికి కొన్ని మార్పులు అవసరం అని శివకుమార్ అన్నట్లు ప్రచారం జరిగింది. అయితే తాను అనలేదని తాజాగా నడ్డా విమర్శల నేపథ్యంలో శివకుమార్ స్పందించారు. బీజేపీ తప్పుడు వార్తలను ప్రచారం చేస్తోంది. నేను %జీ% నడ్డా కంటే ఎక్కువ సెన్సిబుల్, సీనియర్ పొలిటీషియన్ అని అన్నారు. నేను గత 36 ఏళ్లుగా అసెంబ్లీలో ఉన్నాను.

## ప్రపంచంలోనే తొలి 3డీ ప్రింటెడ్ రైల్వేస్టేషన్

### త్వరలో జపాన్‌లో నిర్మాణం

టోక్యో: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా 3డీ ప్రింటెడ్ రైల్వేస్టేషన్ నిర్మాణానికి జపాన్‌లోని ఓ రైల్వే ఆపరేటింగ్ సంస్థ శ్రీకారం చుట్టింది. ఈ స్టేషన్ చుట్టకొలత 108 చదరపు అడుగులు. జపాన్‌లో జనాభా పరంగా మూడో అతిపెద్ద నగరమైన ఒసాకా నుంచి 60 మైళ్ల దూరంలోని దక్షిణ వకయామ ప్రావిన్స్‌లో ఈ స్టేషన్‌ను నిర్మించబోతున్నట్లు వెస్ట్ జపాన్ రైల్వే(జేఆర్ వెస్ట్) సంస్థ తాజాగా ప్రకటించింది.ప్రస్తుతం ఇక్కడ కలపతో నిర్మించిన రైల్వే కాంప్లెక్స్ ఉంది. అది చాలావరకు దెబ్బతినడంతో పూర్తిగా కూల్చివేసి 3డీ ప్రింటెడ్ స్టేషన్ నిర్మించాలని నిర్ణయించారు. ఈ కొత్త స్టేషన్ చిత్రాలను ఇప్పటికే విడుదల చేశారు. ఈ నెల 25వ తేదీ తర్వాత నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. సెరెండిక్స్ అనే నిర్మాణ సంస్థ సైతం ఇందులో భాగస్వామిగా మారుతోంది.3డీ ప్రింటింగ్ టెక్నాలజీలో ఈ సంస్థకు మంచి అనుభవం ఉంది. కొత్త టెక్నాలజీతో రైల్వే స్టేషన్‌నిర్మాణం కేవలం ఆరు గంటల్లో పూర్తి కానుంది. జపాన్‌లో ప్రస్తుతం పనిచేసే సామ ర్థ్యం కలిగిన యువత సంఖ్య తగ్గుతోంది. వృద్ధు ల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో శ్రామిక శక్తి అందుబాటులో లేకుండాపోతోంది. అందుకే తక్కువ సమయంలో నిర్మాణాలు పూర్తయ్యే టెక్నాలజీపై జపాన్ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ సాయంతో తక్కువ మంది కార్మికులతో నిర్మాణాలు చకచకా పూర్తి చేయొచ్చు. ఇందులో భవనం విడిభాగాలను ముందుగానే తయారు చేస్తారు. నిర్మాణ స్థలానికి తీసుకెళ్లి వాటిని బిగించేస్తారు.


# 8 ఏళ్ళు.. నలుగురు కలెక్టర్లు..

## అయినా నా సమస్య పరిష్కారం కావడంలేదు
## ప్రజావాణిలో స్వాతంత్ర సమరయోధుడి కుమారుడి ఆవేదన



రంగారెడ్డి (జనంసాక్షి)

ఏనిమిది ఏళ్ల నుండి నలుగురు కలెక్టర్లు మారిన తన భూ సమస్య కోసం కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కుటుంబంలో వయసు పైబడి ఒక్కొక్కరు ప్రాణాలు కోల్పోతున్న మా భూ సమస్య మాత్రం అలాగే ఉండిపోయిందని చెప్పుకొచ్చారు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధుడైన నేతుల గంగారాం అనే వ్యక్తికి సర్వే నెంబర్ 512 లో మూడు ఎకరాల 20గుంటల భూమిని జీవనోపాధి కోసం కేటాయించారని అయితే తన తండ్రి గంగారం చనిపోయాక తండ్రి పేరు మీద నుండి తన తల్లి అడివమ్మ పేరు మీదికి విరాసత్ అయిందని తల్లి పేరు మీద నుండి తన పేరు మీదికి విరాసత్ చేసుకోవడా నికి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన సమస్య పరిష్కారం కావడం లేదని గత ఎనిమిదేళ్ల నుండి తిరుగుతున్న నలుగురు కలెక్టర్లు మారిన తమ సమస్య మాత్రం తీరడం లేదని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు జిల్లేడు చౌదర్ గూడా మండలం పద్మారం గ్రామానికి చెందిన శామలమ్మ అనే మహిళ చాలా కాలంగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని తెలిపారు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 56 ఫిర్యాదులు అందాయి జిల్లాలోని వివిధ



ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కి విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు ఆర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు మొత్తం 56 ఆర్జీలలో రెవెన్యూ శాఖ 25 ఇతర శాఖలకు 31 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ జిల్లా రెవెన్యూ అధికారి సంగీత వివిధ శాఖల జిల్లా అధికారులు మున్సిపల్ అధికారులు మండల తాహశిల్దర్లు పాల్గొన్నారు.

# టీబీ నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలి

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 24 (జనంసాక్షి)



: రాజన్న సిరిసిల్ల జిల్లాలో క్షయ (టీబీ) నియంత్రణలో అందరూ పాలు పంచుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై ప్రారంభించారు. ముందుగా టీబీ నియంత్రణ ప్రతిజ్ఞను ఉద్యోగుల అందరితో చేయించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు కలెక్టర్ ప్రశంస పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ టీబీపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని స్పష్టం చేశారు. టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వైద్యులు, సిబ్బంది కృషి చేయాల న్నారు. వైద్యులు,సిబ్బంది సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు,జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీబీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలని, వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించాలన్నారు. టీబీ పేషెంట్ల పేషెంట్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి వైద్యం,మందులు ఇప్పించాలని ఆదేశించారు. టీబీ రహిత గ్రామాలుగా శివంగా లపల్లె, అనంతపల్లి, రామన్నపేట, కంచర్లను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ వెల్లడించారు. ఇందుకు కృషి చేసిన వైద్యులు, సిబ్బందిని అభినందించారు. మిగతా వైద్యులు, సిబ్బంది వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎం హెచ్ ఓ రజిత, జీజీహెచ్ సూపరింటెండెంట్ లక్ష్మీనారాయణ,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### ఇఫ్తార్ విందులో మంత్రి శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి)



: అన్ని వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయ మని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆదివారం రాత్రి పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో రంజాన్ పండుగ పురస్కరించుకొని ప్రభుత్వం తరపున ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. మత పెద్దలకు పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతిరోజు ఉపవాసం చేస్తూ అల్లాను కొలుస్తున్న మైనారిటీ సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మైనారిటీ సోదరులకు బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులను కేటాయించిందని తెలిపారు. రాబోయే కాలంలో మైనారిటీలలో పేదలకు ఇండ్లు, కనీస సౌకర్యాలను కల్పించే విధంగా ముందుకు పోతామన్నారు. మంథని నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

### యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, (జనంసాక్షి) :



తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూల తలను వివరించి... ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ – ఇండియానాకు చెందిన పారిశ్రామి కవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహాకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీని ప్రారంభిం చామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానం లో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని

చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబును డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరెజ్ పెరేయ్రా, ఇండియానా– ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# యస్.ఓ.యఫ్. గణిత ఒలంపియాడ్లో అల్ఫోర్స్ ఇ-టెక్నో విద్యార్థులకు అత్యుత్తమ జోనల్ ర్యాంకులు, బంగారు పతకాలు



కరీంనగర్ బ్యూరో, మార్చి 24 (జనంసాక్షి) :

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే గణితం పట్ల ప్రత్యేక శ్రద్ధ ఉండాలని, తద్వారా వారు అందులో నైపుణ్యం సాధించి నిపుణులు అవుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ–టెక్నో స్కూల్ విద్యార్థులకు జోనల్ స్థాయి గణిత ఒలింపియాడ్ లో అత్యధిక సంఖ్యలో పతకాలు సాధించడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులకు గణితం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలోని అంశాలను సమగ్రంగా విద్యార్థులకు విశ్లేషాత్మకంగా తెలుపాలని తద్వారా వివిధ అంశాల పట్ల అవగాహన పెరుగుతుందని, వివిధ స్థాయిలలో పాల్గొనడానికై విశ్వాసం కల్గుతుందని తెలిపారు. విద్యార్థులకు తరగతిగదుల్లో ప్రతి అంశం గురించి చాలా అవగాహన కల్పించి, విషయాలను తెలియపర్చడం జరుగుతుందని చెప్పారు. పాఠశాలలో ఇచ్చిన ప్రోత్సాహంతో వివిద పోటీ పరీక్షలకు ఎంపిక చేస్తూ విజయం సాధింపచే స్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో యస్. ఓ.యఫ్ వారు నిర్వహించిన జోనల్ స్థాయి గణిత ఒలంపియాడ్లో పాఠశాలకు చెందిన జతిన్

సిద్దార్థ్ 4వ తరగతి, సాయి విగ్నేశ్ 4వ తరగతి, పి.మాయాంక్ పేరటి 5వ తరగతి, ఎ.విహన్ క్రిష్ణ 5వ తరగతి, జోయెల్ దేవిన్ 65 తరగతి, బి.కార్తికేయ 6వ తరగతి, తన్మయి బొల్లి 7వ తరగతి,అవంతిక

తిపిరెడ్డి 7వ తరగతి, తదితర విద్యార్థులు అసమాన ప్రతిభను కనబర్చి విజేతలుగా నిలవడమే కాకుండా

బంగారు పతకాలు సాధించి అత్యధిక సంఖ్యలో జోనల్ స్థాయిలో చాలా ప్రశంసనీయమైన ఫలితాలను సాధించిన సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన టువంటి సభలో పుష్పగుచ్చాలను అందజేసి, అర్హత పత్రాలను అందజేసి శుభాబినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫిర్యాదుదారులకు తక్షణమే స్పందించి న్యాయం చేయాలి



భూపాలపల్లి, మార్చి 24 (జనం సాక్షి):

పోలీసులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన 21 మంది ఆర్జీ దారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు సమస్యలతో పోలీసు స్టేషన్ వచ్చినప్పుడు తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా చేసినప్పుడే పోలీసులపై నమ్మకం కలుగుతుందని అన్నారు.

# దేశంలో జిఎస్టి.. మంచిర్యాలలో పిఎస్టి

మంచిర్యాల ప్రతినిధి, మార్చి 24 (జనంసాక్షి) :



**ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అక్రమ వసూళ్లకు అడ్డూ అదుపు లేదు**

**స్మశానవాటిక మెయింటెనెన్స్ కొరకు వ్యాపార సంఘాల నుండి నెలకు లక్ష డిమాండ్**

**మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపణలు**

మంచిర్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అక్రమ వసూళ్లకు తెరలేపారని, కోట్లాది రూపాయల వసూలు చేస్తున్నారని వాణిజ్య వ్యాపార సంస్థల యజమానులు, అధికారులను ప్రతినెల డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడుతున్నాడని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు ఆరోపించారు. సోమవారం నాడు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపల్లి దివాకర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రేమ్ సాగర్ రావు వసూళ్ల పర్వం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతుందని ఆయన అన్నారు. కలెక్టర్ ఆఫీస్ సమీపంలో 42 సర్వే నెంబర్ లో అక్రమ నిర్మాణాలు అని చెప్పి కూల కొట్టిన ఇండ్లు నేడు యదా స్థానంలో అక్కడే నిర్మాణాలు కొనసాగుతున్నాయి . ఆ నిర్మాణాలను కొనసాగించడానికి కోట్లాది రూపాయల అక్రమ వసూలు చేశారని ఆరోపించారు . మంచిర్యాల పట్టణంలో ఉమర్ మియా సొసైటీలో ఇంటికి 6 లక్షల చొప్పున దాదాపు 60 ఫ్లాట్లు ప్లాట్ల యజమాని నుండి 6 లక్షల చొప్పున వసూలు చేశారని పేర్కొన్నారు.మంచిర్యాల పట్టణంలోని వ్యాపారస్థులురా వ్యాపారస్తుల దగ్గర దాదాపు 40 లక్షలు వసూల్ చేశాడని పేర్కొన్నారు.మంచిర్యాల పట్టణంలో మరొక బిల్డింగ్ కూల కొట్టకుండా ఉండడానికి 50 లక్షల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. లక్షెట్టి పేట, హాజీపూర్ మండలలో నూతనంగా ఏర్పాటు చేసిన వెంచర్ల యజమానుల దగ్గర కోట్లాది రూపాయలు వసూలు చేస్తున్నారని తెలిపారు. ఇటిక్యాల చెరువు ఎఫ్‌టీఎల్ పరిధి అనే నెపంతో రెండు కోట్ల రూపాయలలో కోటి రూపాయలు ముట్టాయి. ఎఫ్‌టీఎల్ విషయంలో డబ్బులు ఇచ్చి మోసపోకండి, మీరు డబ్బులు ఇచ్చినంత మాత్రాన ఎఫ్‌టీఎల్ భూమి పట్టా భూమి కాదని తెలిపారు .అధికారులు తప్పు చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయి ఉద్యోగాలు కూడా ఊడుతాయని చట్టం పరిధిలో పనిచేయాలని కోరారు . ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచిర్యాల లో భూమి కొనేవాళ్లు దయచేసి 100 సార్లు ఆలోచించి కొనండి, ఇప్పుడు కొంతమంది గుండాయిజం తోని,రౌడీయిజం తోని ,కబ్జాలు చేసి, దౌర్జన్యంగా బెదిరించి కొంతమంది అమాయక ప్రజల భూములు లాక్కుంటున్నారు. అట్టి భూములను మీరు కొన్నట్టయితే భవిష్యత్తులో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీకు నష్టం జరిగే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఎక్సైజ్ అధికారులను పిలిపించి నాకు అర్జెంటుగా 10 లక్షల రూపాయలు కావాలని అడిగితే ప్రతి మద్యం దుకాణం నుండి 25 వేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కు డబ్బులు అడిగి ఇచ్చిన అధికారిపై ఉన్నత అధికారులకు రిపోర్ట్ చేస్తున్నారని తెలిపారు .నిరుద్యోగులు ఉపాధి కోసం వ్యాపారం చేసుకుంటుంటే వారి దగ్గర మంచిర్యాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు డబ్బులు తీసుకోవడం అంటే దిగజారుడుతనానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. చివరికి స్మశానసవాటిక మెయింటెనెన్స్ కొరకు మార్వాడి సమాజం నుంచి, వైశ్య సోదరుల నుండి, బంగారు దుకాణదారుల నుండి, నెలకు లక్షల రూపాయలు రూపాయలు ఇవ్వాలని చెప్పడంతో వారు భయభ్రాంతులకు గురై ఒప్పుకున్నారని , ఆ డబ్బులు అతని జేబులోకి పోతాయని , ఒక దిక్కు దీనిని మెయి ంటెనెన్స్ చేయలేని మున్సిపల్ అధికారులకు చెప్పి,స్మశాన వాటిక పేరు వాడుకొని కూడా డబ్బులు తీసుకుంటున్నారు అంటే ఎమ్మెల్యే ఎంత దిగజారిండో ప్రజలు తెలుసుకోవాలని తెలిపారు. అలాగే మంచిర్యాల వ్యాపారస్తుల నుండి అక్రమంగా తీసుకున్న డబ్బులను తిరిగి వారికి చెల్లించి మున్సిపాలిటీ సిబ్బందిచే దానిని మెయింటినెన్స్ చేయాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్ డిమాండ్ చేశారని, తనకు 1400 కోట్ల ఆస్తి ఉంది ఎవరి దగ్గర ఏది ఆశించను ఒకసారి ఓటు వేయండి అని దీనాతి దీనంగా ఓట్లు అడిగి ఐదుసార్లు చీరలు ఇచ్చానని, రెండుసార్లు ఓడిపోయినాను అయినా కూడా ప్రజా సేవ చేస్తున్నాను అని సానుభూతి వచ్చే విధంగా నాటకాలు వాడి ఇప్పుడు ప్రజలను గోస పెడుతున్నాడని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో పట్టణ,మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు, టీజీబీకేఎస్ నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.



# క్రీడల్లో రాణిస్తే యువతకు ఉజ్వల భవిష్యత్తు

కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 (జనం సాక్షి)

**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**


**జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం**

: యువత క్రీడల్లో రాణిస్తే వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీసు అధికారి డి.వి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లాలోని కౌటాల మండల కేంద్రంలో 3 రోజుల పాటు నిర్వహించే వాలీబాల్ పోటీలను ఆయన ప్రారంభి ంచారు. ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ మండలాల నుంచి 64 జట్లు పాల్గొన్నాయి. పోటీల్లో గెలుపొందిన జట్లకు నగదు పురస్కారం, ప్రశంస పత్రాలు ప్రధానం చేయబడతాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత చదువులో రాణిస్తూ, క్రీడలపై ఆసక్తి పెంచుకొని, శిక్షణ పొందాలని సూచించారు. యువత ఆన్లైన్ గేమ్మైన బెట్టింగులు, లోన్ యాప్స్, వంటి వాటి జోలికి వెళ్లకూడదని తెలిపారు. ప్రజలకు, దేశానికి ఉపయోగపడే విధంగా యువత ప్రయత్నించాలని అన్నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవంలో అడిషనల్ పోలీస్ అధికారి ఆర్. ప్రభాకర్ రావు, ఆసిఫాబాద్ సబ్ డివిజన్ ఏఎస్పి చిత్తరంజన్, కాగజ్ నగర్ డివిజన్ పోలీస్ అధికారి రామానుజం , కౌటాల, కాగజ్ నగర్ టౌన్, కాగజ్ నగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు ముత్యం రాజు, రాజేంద్రప్రసాద్, శ్రీనివాసరావు, తోపాటు పలువురు ఎస్సైలు, పోలీసులు, క్రీడాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు పంట నష్ట పరిహారం ఎకరాకు రూ.30 వేలు చెల్లించాలి

### శాసనసభలో బిజెపి ఎమ్మెల్యేల నిరసన

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో మార్చి 24 ( జనం సాక్షి)



: తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగండ్ల వానకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రతి రైతుకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలని బిజెపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ శాసనసభ ఆవరణలో వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి, మొక్కజొన్న, కూరగాయల మొక్కలను చేత పట్టి శాసనసభ ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. అంతకు ముందు శాసనసభ హాల్లోకి వెళ్లేందుకు బిజెపి ఎమ్మెల్యేలు వెంకటరామ్ రెడ్డి, పాయల శంకర్, డాక్టర్ హరీష్ బాబు, రామారావు పటేల్, సూర్యనారాయణ ధన్ పాల్ లు ప్ ప్రయత్నించారు. కానీ శాసనసభ నియమాల ప్రకారం శాసనసభ హాల్లోకి ఎలాంటి వస్తువులు, పంట మొక్కలను తీసుకొని వెళ్లరాదని మార్షల్ లు ఎమ్మెల్యేలను అడ్డుకున్నారు. దీంతో ఎమ్మెల్యేలకు, మార్షలకు మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం ఎమ్మెల్యేలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వడగండ్ల వానకు చాలా జిల్లాల్లో రైతులు పంటలు నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన మామిడి, మొక్కజొన్న, జొన్న, కూరగాయలతోటలు తదితర పంటలు తీవ్రంగా నష్టపోయినట్లు పేర్కొన్నారు.వెంటనే వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా సర్వేలు నిర్వహించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం అమలు చేసి ఉంటే ఈరోజు రైతులకు ఈ దు స్థితి దాపురించి ఉండేది కాదని పేర్కొన్నారు.

# ట్రంప్ మాజీ కోడలితో టైగర్ వుడ్స్ డేటింగ్



గోల్ఫ్ సూపర్‌స్టార్ టైగర్ వుడ్స్ షాకింగ్ విషయాన్ని వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాజీ కోడలు వెనెసా ట్రంప్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా లో ఓ పోస్ట్ పెట్టారు. 'నీ ప్రేమలో ఉంటే గాల్లో తేలినట్లుంది..' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్టు వెనెసాతో సన్నిహితంగా ఉన్న ఫొటోలను షేర్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్ నెట్టింట తెగ వైరల్ అవుతోంది. వెనెసా సైతం తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో టైగర్ వుడ్స్‌తో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ తమ బంధాన్ని ధ్రువీకరించారు. కాగా, ట్రంప్ కుమారుడైన డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌తో 2005 నవంబర్ 12న వెనెసా వివాహం జరిగింది. ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ మార్ ఎ లాగో క్లబ్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. వీరికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. అయితే, ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో 2018లో విడాకులు తీసుకున్నారు. అనంతరం ట్రంప్ జూనియర్‌కు 2020లో ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో నిశ్చితార్థం జరిగింది. ఇక టైగర్ వుడ్స్ గతంలో స్వీడిష్ మోడల్ ఎలిన్ నార్డెగ్రెన్‌ను వివాహం చేసుకున్నాడు. అయితే, 15 సార్లు మేజర్ ఛాంపియన్‌గా నిలిచిన ఈ గోల్ఫర్ పలువురు మహిళలతో వివాహేతర సంబంధాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో 2010లో ఎలిన్ విడాకులు తీసుకుంది. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎలిన్‌తో విడాకుల తర్వాత అమెరికన్ స్కీయింగ్ లెజెండ్ లిండ్సే వాన్, ఎరికా హెర్మన్ సహా పలు హై ప్రొఫైల్ ఉన్న వారితో సహజీవనం చేశాడు. ఇప్పుడు ట్రంప్ మాజీ కోడలితో రిలేషన్‌లో ఉన్నట్లు ప్రకటించాడు.

# ఖలీల్‌పై టాంపరింగ్ ఆరోపణలు?

### సోషల్ మీడియాలో వీడియో హల్చల్



2025 ఐపీఎల్‌లో బాల్ ట్యాంపరింగ్ ఆరోపణలు కలకలం సృష్టిస్తున్నాయి. చెపాక్ వేదికగా ఆదివారం ముంబయితో జరిగిన మ్యాచ్‌లో చెన్నై బౌలర్ ఖలీల్ అహ్మద్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ ఓ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో ఖలీల్ అహ్మద్ తన జేబులో నుంచి ఏదో తీసి చెన్నై కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్‌కు ఇచ్చినట్లు కనిపిస్తోంది. దీంతో రుతురాజ్- ఖలీల్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడ్డారని క్రికెట్ ఫ్యాన్స్ ఆరోపిస్తున్నారు. ఈ బాల్ ట్యాంపరింగ్ అంశం సోషల్ మీడియాను కుదిపేస్తోంది. చెన్నై సూపర్ కింగ్స్ బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిందని, అందుకే ఆ జట్టును బ్యాన్ చేయాలంటూ కొందరు డిమాండ్ చేస్తున్నారు. ఈ పిక్చర్లను ఐపీఎల్ నుంచి శాశ్వతంగా నిషేధించాలని పోస్టులు పెడుతున్నారు. ఈ వీడియో పెద్ద చర్చకు దారి తీసింది. అసలు వాళ్లిద్దరి మధ్య జరిగిన సంభాషణ ఏంటా అని చర్చించుకుంటున్నారు.అయితే ఖలీల్ తన జేబులోంచి చిన్న అట్ట ముక్కలాంటిది రుతురాజ్‌కు ఇచ్చాడని అనుకుంటున్నారు. అలా అట్టముక్కతో బంతిపై రుద్దితే స్వింగ్ చేసే బౌలర్లకు ఆ బంతి బాగా సహకరిస్తుందని అంటున్నారు. ఏది ఏమైనా ఈ వీడియో మాత్రం ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్‌గా మారింది. దీంతో ఈ బాల్ ట్యాంపరింగ్ అంశంపై బీసీసీఐ దర్యాప్తు చేయాలని కోరుతున్నారు.



# మరో కుల్దీప్ అవుతాడా?

## మలప్పురం మణికట్టు మాంత్రికుడు విఘ్నేశ్

ఐపీఎల్.. యువ క్రికెటర్లకు అద్భుతమైన వేదిక అని మరోసారి రుజువైంది. టీమ్ ఇండియాకు ఆడుతోన్న చాలామంది కుర్రాళ్లు ఈ లీగ్లోనే మెరిసి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించారు. ఈ జాబితాలోకి మరో యువ స్పిన్నర్ విఘ్నేశ్ పుతుర్ చేరాడు. తొలిసారి ఐపీఎల్లో అడుగు పెట్టిన ఈ కుర్రాడు నాణ్యమైన ప్రదర్శనతో దిగ్గజం ఎంఎస్ ధోనీ నుంచి మెప్పు పొందడం విశేషం. ముంబయి తరపున బరిలోకి దిగిన విఘ్నేశ్ నాలుగు ఓవర్ల కోటాలో 32 పరుగులు ఇచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. స్పిన్ బౌలింగ్ను దంచేసే దీపక్ హుడా, శివమ్ దూబెను ఔట్ చేశాడు. దూకుడుగా ఆడిన రుతురాజ్ను కూడా పెవిలియన్కు పంపాడు. రోహిత్ కు బదులు ఇంపాక్ట్ వచ్చి సత్తా చాటాడు. మరి ఇలాంటి ప్రదర్శన చేసిన విఘ్నేశ్ చిన్నప్పటినుంచి ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఈ స్థాయికి చేరాడంటే అద్భుతమనే చెప్పాలి.

**తండ్రి ఆటో డ్రైవర్..**



24 ఏళ్ల విఘ్నేశ్ కేరళ తరపున సీనియర్ క్రికెట్ ఆడుతున్నాడు. అతడి తండ్రి సునీల్ కుమార్ ఓ ఆటో డ్రైవర్. విఘ్నేశ్ తల్లి బిందు.. గృహిణి. ఆర్థికంగా కష్టాలు ఉన్నా సరే అతడి ఇష్టాలను మాత్రం కాదనకుండా పెంచారు. క్రికెట్ ప్రయాణం కొనసాగించడంలో వీరి పాత్రే కీలకం. మలప్పురంలో పుట్టిన విఘ్నేశ్ క్రికెట్ పాఠాలను నేర్చుకొనేందుకు త్రిస్సూర్కు మారిపోయాడు. కళాశాల స్థాయిలో అతడు మీడియం పేసర్ మొదలు పెట్టిన అతడు తర్వాత స్పిన్నర్గా మారాడు. మాస్టర్ ఆఫ్ లిటరేచర్ చేసిన సెయింట్ థామస్ కాలేజీ తరపున అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించాడు. దీంతో కేరళ క్రికెట్ లీగ్ తొలి సీజన్లో అలెప్పీ రిపి ల్స్ జట్టుకు ఆడే అవకాశం దక్కింది. ఆ తర్వాత తమిళనాడు ప్రీమియ ర్లోనూ అడుగు పెట్టాడు. కేరళ తరపున అండర్-23 క్రికెట్ ఆడాడు.

**మరో కుల్దీప్ అవుతాడా?**

కేసీఎల్ సమయంలో ముంబయి ఇండియన్స్ అతడిలోని ప్రతిభను గుర్తించింది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ.30 లక్షలకు సొంతం చేసుకుంది. ఈ సీజన్ ప్రారంభానికి ముందు అతడిని ఐపీఎల్20 లీగ్‌కు పంపించింది. అక్కడ ముంబయి కేయౌన్ జట్టు నెట్బౌలర్గా సేవలంది ంచాడు. రషీదాఖాన్ వంటి టాప్ స్పిన్నర్తో ట్రైనింగ్ అయ్యే అవకాశం విఘ్నేశ్కు దక్కింది. అతడిని చూస్తుంటే మరో కుల్దీప్ యాదవ్ అవుతాడని ప్రముఖ కామెంటేటర్ హర్షాభోగ్లే వ్యాఖ్యానించాడు. చెన్నైతో మ్యాచ్లోనూ 70 కి.మీ. వేగంతో ఈ లెఫ్టార్మ్ స్పిన్నర్ సంధించే ఫ్లైటెడ్ డెలివరీలను ఆడటంలో బ్యాటర్లకు ఇబ్బంది తప్పలేదు. కుల్దీప్ స్లో టర్న్ బంతులను వేయడంలో విఘ్నేశ్ కూడా నేర్పరే అనేది క్రికెట్ విశ్లేషకుల మాట. మణికట్టుతో అద్భుతాలు కుల్దాప్ను రిప్లేస్ చేయదగ్గ నైపుణ్యం విఘ్నేశ్లో ఉంది.

### ధోనీ నుంచి ప్రశంసలు

**ఒక దశలో ముంబయితో మ్యాచ్ను సులువుగా సీఎస్కే సొంతం చేసుకుంటుందని అంతా భావించారు. లక్ష్యం కూడా 160 లోపే కావడమే దీనికి కారణం. రచిన్ (65), రుతురాజ్ (53) హాఫ్ సెంచరీలు చేశారు. అంతా సాఫీగా సాగిపోతున్నవేళ.. విఘ్నేశ్ బౌలింగ్ ముంబయి చివరివరకూ పోరాడేలా చేశాడు. దీంతో యువ క్రికెటర్ ప్రదర్శనను చూసిన ధోనీ మ్యాచ్ చివర్లో ప్రత్యేకంగా అభినందించాడు. అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టాలనుకొనే కుర్రాడికి ఇంతకుమించిన గొప్ప జ్ఞాపకం ఇంకేం ఉంటుంది. ఇలాగే కొనసాగితే తప్పకుండా జాతీయ జట్టులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.**



# మాజీ కెప్టెన్‌కు తీవ్ర గుండెపోటు

ప్రపంచ క్రికెట్లో సంచలన ఇన్నింగ్స్లు ఆడిన బంగ్లాదేశ్ మాజీ సారథి తమీమ్ ఇక్బాల్ అనూహ్యంగా ఆస్పత్రి పాలయ్యాడు. సోమవారం అతడికి తీవ్రమైన గుండెపోటు రావడంతో అతడిని హుటాహుటిన దవాఖానకు తరలించారు. ప్రస్తుతం తమీమ్ పరిస్థితి విషమంగానే ఉందని వైద్యులు చెబుతున్నారు. దాంతో, అతడి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులు, బంగ్లా అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం తమీమ్ లైఫ్ సపోర్టింగ్ మీద ఉన్నాడని.. అతడిని మళ్లీ మామూలు మనిషిని చేసేందుకు డాక్టర్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని బీసీబీ తెలిపింది. అసలేం జరిగిందంటే.. ఢాకా ప్రీమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్ సమయంలో తమీమ్ ఛాతిలో నొప్పితో బాధ పడ్డాడు. ఉన్నట్టుండి కుప్పకూలిపోయాడు. అతడిని గమనించిన సహచరులు వెంటనే బీసీబీని అప్రమత్తం చేశారు. మొదట హెలిక్యాప్టర్ ద్వారా అతడిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. కానీ, సాధ్యం కాకపోవడంతో సిబ్బంది తమీమ్‌ను సమీపంలోని హాస్పిటల్‌కు తీసుకెళ్లారు.
అక్కడ ఈ మాజీ సారథి ఆరోగ్యాన్ని పరీక్షించిన వైద్యులు లైఫ్ సపోర్టింగ్ ఏర్పాటు చేసి చికిత్స అందిస్తున్నారు. అయితే.. మెరుగైన వైద్యం కోసం తమీమ్‌ను ఢాకాకు తీసుకెళ్లాలని బీసీబీ భావిస్తోంది. కానీ.. అతడి ఆరోగ్యం దృష్ట్యా అది సాధ్యం కాదని.. కాస్త కోలుకున్నాక ఢాకాకు తరలించడం మంచిదని డాక్టర్లు సూచించారు. దాంతో, తమ అభిమాన ఆటగాడు త్వరగా కోలుకోవాలని బంగ్లాదేశ్ వ్యాప్తంగా ఫ్యాన్స్ ప్రార్థనలు చేస్తున్నారు.

ప్రధాని చొరవతో యూటర్న్

అంతర్జాతీయ క్రికెట్‌లో బంగ్లాదేశ్‌కు గుర్తింపు తీసుకొచ్చిన ఆటగాళ్లలో తమీమ్ ముందువరుసలో ఉంటాడు. విధ్వంసక ఇన్నింగ్స్‌లతో జట్టుకు శుభారంభాలు ఇస్తూ.. బంగ్లా చిరస్మరణీయ విజయాల్లో భాగమయ్యాడీ మాజీ ఓపెనర్. గతేడాది జూలైలో ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తమీమ్.. అప్పటి ప్రధాని షేక్ హసీనా చొరవతో యూటర్న్ తీసుకున్నాడు. స్టార్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్‌తో వివాదం కారణంగా అతడు తిరిగి జట్టుతో కలిసేందుకు విముఖత చూపించాడు. ఈ క్రమంలోనే చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడేందుకు నిరాకరించిన తమీమ్.. టీ20 లీగ్స్‌పై దృష్టి సారించాడు.

# ఎమర్జింగ్ ప్లేయర్’కు వార్షిక కాంట్రాక్ట్..

### గ్రేడ్ సీలో హైదరాబాదీ క్రికెటర్



మహిళా క్రికెటర్లకు బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులను ప్రకటించింది. గత ఏడాది నుంచి నిలకడగా రాణిస్తున్న యువ క్రీడాకారిణులను ప్రోత్సహించేలా ఈసారి వాళ్లకు తగు ప్రాధాన్యమిచ్చింది. పేలవ ప్రదర్శన కనబరుస్తున్న సీనియర్లకు షాకిస్తూ.. ప్రతిభావంతులకు వార్షిక ఫీజు చెల్లించేందుకు బీసీసీఐ సిద్ధమైంది. 2024-25కు గానూ పలువురు యంగ్‌స్టర్స్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్టు ఇచ్చింది బీసీసీఐ . మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు గెలుపొందిన యువకెరటం అమన్‌జోత్ కౌర్, టీ20ల్లో పునరాగమనం చేయడంతో పాటు వన్డేల్లోనూ అరంగేట్రం చేసిన హైదరాబాదీ క్రికెటర్ అరుంధతి రెడ్డి, కాంట్రాక్టు సాధించారు. టిటస్ సాధు, ఆల్‌రౌండర్ శ్రేయాంక పాటిల్‌లు సైతం గ్రేడ్ సీ కాంట్రాక్టు దక్కించుకున్నారు. అయితే.. ఈమధ్యే వన్డేల్లో సెంచరీతో మెరిసిన హర్లీన్ డియోల్‌కు మాత్రం చుక్కెదురైంది. ఆమెతో పాటు మేఘనా సింగ్, దేవికా వైద్య, అంజలీ సర్వానీలకు కూడా కాంట్రాక్టు దక్కలేదు.

బీసీసీఐ ప్రకటించిన వార్షిక కాంట్రాక్టు 2024 అక్టోబర్ 1వ తేదీ నుంచి 2025 సెప్టెంబర్ 30 వరకు వర్తిస్తుంది. ఊహించినట్టుగానే కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధాన, సీనియర్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మలు తమ కాంట్రాక్ట్ నిలబెట్టుకున్నారు. గ్రేడ్ ఏలో ఉన్న వీళ్లకు బీసీసీఐ రూ.50 లక్షలు చెల్లించనుంది. ఇక 30 లక్షల విభాగమైన గ్రేడ్ బీలో డాషింగ్ ఓపెనర్ షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్, పేసర్ రేణుకా ఉన్నారు. గ్రేడ్ సీలో చోటు దక్కించుకున్న అమన్‌జీత్, స్నేహ్ రానా, శ్రేయాంక, రాధా యాదవ్, టిటస్ సాధులు వార్షిక ఫీజు కింద రూ. 10 లక్షలు ఆర్జించనున్నారు.

**గ్రేడ్ ఏ** - హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, దీప్తి శర్మ.

**గ్రేడ్ బీ** -రేణుకా సింగ్ ఠాకూర్, జెమీమా రోడ్రిగ్స్, రీచాఘోష్, షఫాలీ వర్మ.

**గ్రేడ్ సీ** - యస్తికా భాటియా, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్, టిటస్ సాధు, అరుంధతి రెడ్డి, అమన్‌జోత్ కౌర్, ఉమా ఛెత్రీ, స్నేహ్ రానా, పూజా వస్త్రాకర్.

# అరంగేట్రంలోనే వరల్డ్ క్లాస్ బ్యాటర్లకు ముకుతాడు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి సీజన్ నుంచి పలు రికార్డులకు కేరాఫ్‌గా నిలుస్తోంది. ఓవైపు స్టార్ ఆటగాళ్లు తమ బ్యాటింగ్ విన్యాసాలతో ఫ్యాన్స్‌ను అలరిస్తుంటే.. కొత్త కుర్రాళు సంచలన ప్రదర్శనతో వార్తల్లో నిలుస్తుంటారు. 18వ సీజన్ ఆరంభంలోనే విఘ్నేశ్ పుతూర్ రూపంలో ఓ తార పుట్టుకొచ్చాడు. ముంబై ఇండియన్స్ తరఫున అరంగేట్రం చేసిన ఈ మలయాళీ సెన్సేషనల్ బౌలింగ్‌లతో వారెవా అనిపించాడు. చెపాక్ స్టేడియంలో బంతిని ఫ్లైట్ చేస్తూ.. వరల్డ్ క్లాస్ బ్యాటర్లను బోల్తా కొట్టించాడు 24 ఏళ్ల విఘ్నేశ్. బంతిని గింగిరాలు తిప్పిన అతడు 32కే మూడు వికెట్లు ఖాతాలో వేసుకున్నాడు. తద్వారా సీఎస్కే నినాదాలతో మార్మోగుతున్న చెపాక్‌లో ఒక్కసారిగా నిశబ్దాన్ని నింపాడీ చైనామన్ బౌలర్. ఐపీఎల్‌లో.. అదీ మొదటి మ్యాచ్‌లో గుర్తిండిపోయే గణాంకాలు నమోదు చేసిన ఈ కుర్రాడిని ముంబై తరపుముక్కగా అభివర్ణిస్తున్నారు క్రికెట్ పండితులు. 'ఐపీఎల్‌లో ఆడాలనేది నా కల. ఈ సీజన్‌తో అది నిజమైంది. నా జీవితం ఒక్కసారిగా మారిపో యింది. వరల్డ్ క్లాస్ ఆటగాళ్లతో డ్రెస్సింగ్ రూమ్ పంచుకుంటానని నేను అస్సలు ఊహించలేదు. ఐదు సార్లు చాంపియన్ ముంబై ఇండియన్స్ తరఫున ఐపీఎల్ అరంగేట్రం చేసినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. ఎడిషన్‌లో మా జట్టుకు తొలి మ్యాచ్‌లోనే నాకు అవకాశమిచ్చి కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు ధన్యవాదాలు. అతడు నన్ను ఎంతో ప్రోత్సహించాడు. చెపాక్ స్టేడియంలో నా ప్రదర్శన పట్ల హ్యాపీగా ఉన్నాను. కాకపోతే మా టీమ్ గెలిచి ఉంటే మరింత సంతోషించేవాడిని. ప్రస్తుతం నా దృష్టంతా తర్వాతి మ్యాచ్‌ల మీదే ఉంది' అని వెల్లడించాడు విఘ్నేశ్.

# కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై ఓయూ పీఎస్‌లో పిర్యాదు



**ఓయూ మార్చి 23 ( జనం సాక్షి):** కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పై ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో పిర్యాదు, మతిస్థిమితం తప్పి కేసీఆర్ పైన అర్ధంపర్ధం లేని మాటలు మాట్లాడుతున్నా బండి సంజయ్ ఆరోపణలు కాదు దమ్ముంటే నిరూపించమని హెచ్చరించిన బిఆర్ఎస్వీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నది మీరే ప్రస్తుతం ఉన్నది మీ ప్రభుత్వమే కనుక మీరే రాయండి నిజానిజాలు ఏందో ఎంక్వయిరీ చేసి తెలంగాణ ప్రజలకు తేల్చి చెప్పాలి అన్నారు.

# భారీగా బంగారు వెండి నగదును స్వాధీనం చేసుకున్న పోలీసులు ఏఎస్పి మౌనిక



**కొండమల్లేపల్లి, మార్చి 24 జనంసాక్షి :**
నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం తెల్లవారుజామున ఓ ఇంట్లో జరిగిన చోరీ ఘటన తీవ్ర ఉత్కంఠతకు దారి తీసింది. పట్టణ కేంద్రంలోగల వాసవీ బజార్ లో విశ్రాంత గ్రంథాలయాధికారి గుర్రం వాసుదేవ్-లక్ష్మికాంతమ్మ దంపతులు నివాసముండేవారు. వారికి వివాహమైన ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు. కుమార్తె, పెద్ద కుమారుడు కుటుంబ కలహాలతో తల్లిదండ్రుల వద్దనే ఉంటున్నారు. ఈ క్రమంలో మూడేళ్ల క్రితం వాసుదేవ్ మృతి చెందడంతో వాసవీబజార్ లో గల నివాసాన్ని వదిలి వేరే చోట నివాసముంటున్నారు. ఈ క్రమంలో కుమారులకు తెలువకుండా తల్లి లక్ష్మికాంతమ్మ సుమారు 45 తులాల బంగారం, కొంత వెండి, రూ 13లక్షల నగదును వాసవీబజార్ లో గల ఇంటిలో ఉన్న బీరువా, సెల్ఫులలో అక్కడ కొంత అక్కడ కొంత దాచింది ఇలా ఉంటే సోమవారం ఉదయం ప్రభుత్వ అధ్యాపకుడైన చిన్న కుమారుడు మహేష్ పాత ఇంటికి వచ్చి చూడగా తాళం పగులగొట్టి ఉంది. వెంటనే తల్లి, అన్నకు సమాచారం ఇవ్వగా ఘటనాస్థలానికి వచ్చి వారు ఇంట్లో సరిగ్గా చూడకుండానే తమ ఇంట్లో దొంగలు పడి భారీగా బంగారం, నగదు ఎత్తుకెళ్లారని పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఏఎస్పీ మౌనిక రంగంలోకి దిగి ఘటనా స్థలాన్ని పరిశీలించడంతో పాటు పోలీసు జాగిలాలను రప్పించి పూర్తిగా ఇంటి పరిసరాలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో ఇంటిలో అక్కడ కొంత అక్కడ కొంత దాచిన 35 తులాల బంగారం, కేజీన్నర వెండి, రూ.8లక్షల నగదును పోలీసులు గుర్తించారు. వాటిని పోలీసులు స్వాదీనం చేసుకుని విచారణ అనంతరం చట్టం ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు ఇవ్వనున్నట్లు ఎస్ఐ ముత్యాల రాంమూర్తి తెలిపారు. లక్ష్మికాంతమ్మ ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇంకా పది తులాల బంగారం, రూ. 5లక్షల నగదు పోయిందని పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు తీవ్రంగా ఇంటిని సోదా చేయడంతో లభించిన బంగారం, నగదు కాకుండా ఇంకా సుమారు పది తులాల బంగారం, రూ. 5లక్షల నగదు కన్పించడం లేదని వారి చిన్నకుమారుడు మహేష్ తెలిపారు.

# సాలార్జింగ్ కంచెలోని భూమికి కరువైన రక్షణ




## ఇంత పెద్ద వ్యవస్థలో కూడ జోరుగా కబ్జాల పర్వం

- రికార్డులోని 37ఎకరాల భూమి అందుబాటులోకి తేవాలి
- ప్రభుత్వ భూములను పరిరక్షించడం మా భాద్యతే
- చట్టపరమైన చర్యలు తప్పవు మేడిపల్లి ఎమ్మార్వో హసీనా



**బోడుప్పల్-జనంసాక్షి :**
మేడిపల్లి మండల పర్వతాపూర్ సాలార్జింగ్ కంచె సర్వే నెంబర్ 1,10,11లో 37 ఎకరాల సీలింగ్ భూమి ఉందని రెవిన్యూ రికార్డులు స్పష్టంగా చెబుతున్నాయి.ఇదే కంచెలోని రిజిస్ట్రేషన్ గల భూమితో పాటు 37 ఎకరాల సీలింగ్ భూమిని కలుపుకొని లేఅవుట్ చేసి ధర్జాగ ప్లాట్లను విక్రయించారు. ఈ తతాంగం మొత్తం సుమారు ఇరవై అయిదు సంవత్సరాల క్రితం జరిగింది.పీర్జాదిగూడ,మేడిపల్లి,పర్వతాపూర్ గ్రామ పంచాయతీలను కలిపి పీర్జాదిగూడ మున్సిపాలిటీగా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.దీంతో పాలక వర్గం ఏర్పాటు అయిన కొద్ది రోజులకు సర్వే నెంబర్ 1లోని సీలింగ్ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు మున్సిపల్ విధులతో రెండు శాఖల సమన్వయంతో ఫెన్సింగ్ వేయడం జరిగింది.కానీ సర్వే నెంబర్10, 11లో గల సీలింగ్ భూమిని అప్పటి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు విక్రయాలు జరిపి కోట్లు దండుకున్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో పీర్జాదిగూడ కార్పొరేషన్ లో కూడ మేయర్ పీఠం కైవసం చేసుకోవాలని దృడసంకల్పంతో ప్రస్తుత అదికార పార్టీ పన్నాగంతో కబ్జారాయుళ్లపై ఒత్తిడి తేవాలని సీలింగ్ భూమిలో నిర్మించిన నిర్మాణాలను రెవిన్యూ అధికారులు పోలీసుల పహరాతో భారి బందోబస్తుతో తూతూ మంత్రంగా కూల్చివేయించి ప్రజాప్రతినిధిని భయపెట్టే అదికార పార్టీలో చేరే విదంగా చేసి మేయర్ పీఠం కైవసం చేసుకున్నారు.ఎవరి స్వార్దం కోసం వారు చేసిన పన్నాగాలు ఇంత వరకు బాగానే ఉన్నాయి కానీ 10,11లో సీలింగ్ భూమి కబ్జాచేశారని కూల్చిన వాటినే నేడు మళ్లీ పునర్మిణాలు చేపడుతుండడం, రెవెన్యూ అదికారులు మౌనం వహించడంతోనే పలు అనుమానాలకు తావిస్తుంది.

**సీలింగ్ భూమిని గుర్తించాం,రక్షించే భాద్యత మాదే**

**మేడిపల్లి మండల తాహసీల్దార్ హసీనా..**

మండల పరిదిలో ప్రభుత్వ భూములను పరిరక్షించే పూర్తి భాద్యత మాదే. సాలార్జింగ్ కంచెలోని రిజిస్ట్రేషన్ భూమితో పాటు సర్వే నెంబర్ 1,10,11 లోని సీలింగ్ భూమిని కలుపుకొని గతంలో లేఅవుట్ చేశారు. ఇదంత కొన్ని సంవత్సరాల క్రితం జరిగింది. పీర్జాదిగూడ కార్పొరేషన్ పాలక వర్గం ఆర్ధిక సాహయంతో సర్వే వెంబర్ 10,11 లో గల సీలింగ్ భూమిని గుర్తించి ఫెన్సింగ్ వేసి పరిరక్షించడం జరిగింది.అదే విదంగా సర్వే నెంబర్ 1లో కూడ సీలింగ్ స్థలాన్ని గుర్తించాము.దానిలో కొందరు నిర్మాణాలు చేపడుతుండడంతో ఆ నిర్మాణాలను కొంతమేరకు కూల్చివేసి వాటిలో ఎలాంటి పనులు చేపట్ట వద్దని నోటీసులు కూడ ఇవ్వడం జరిగింది.వాటిని మరలా పునర్నిర్మాణం చేస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు నాతో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగింది.అక్కడ పనులు జరుగుతున్న మాట వాస్తవం.నిర్మాణ దారులను పనులు ఆపాలని చెబితే కోర్టు ఆర్డర్ ఉందని చూపెట్టడం జరిగింది.కోర్టు ఆర్డర్ ను దిక్కరించి నిర్మాణం వద్దకు వెళ్లామని కోర్టు నుండి పదివేల రూపాయలను ఫైన్ కూడ వేయించడం జరిగింది.అయిన కూడ చట్ట ప్రకారం ఉన్నత అధికారుల సూచనలతో ముందుకు సాగుతున్నాం.ప్రభుత్వ భూముల పరిరక్షించడంలో ఎవరికైన భయపడేది లేదని చట్టప్రకారం నడుచుకుంటు వాటిపై కోర్టులో తేలుస్తామని అన్నారు.కొందరు పని గట్టుకొని మమ్మల్ని బదనాం చేస్తున్నారు వారందరికి త్వరలోనే సమాదానం చెబుతానని,ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని మేడిపల్లి మండల తహసీల్దారు హసీనా తెలిపారు.

### ఆరోగ్యాన్ని కాపాడుకుందాం : రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రణీత్ కుమార్

**మొయినాబాద్, మార్చి 24(జనం సాక్షి):** ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు అన్ని విధాలుగా కృషి చేసుకుందామని రాష్ట్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రణిత్కుమార్ పేర్కొన్నారు. సోమవారం క్షయ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని అజీజ్నగర్ గ్రామంలో ఔషధ తయారీ, శాస్త్రంపై ప్రభావం అనే దానిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాట్కో ఫార్మా ఉపాధ్యక్షులు జ్ఞానదేవ్ తో పాటు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ప్రణిత్కుమార్ పాల్గొని ర్యాలీ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్షేయ వ్యాధి దినోత్సవం సందర్భంగా చిలుకూరు బాలాజీ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటు చేయడం వారు అభినందించారు. ప్రజలకు అవగాహన ఎంతో అవసరమన్నారు. ఆరోగ్యం పట్ల ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో నిదర్శనమని సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు బాలాజీ కళాశాల చైర్మన్ రమేష్బాబు, కార్యదర్శి మధుసుధన్రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర్రావు బారు తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో భద్రాద్రి బ్యాంక్ 20వ శాఖ ప్రారంభం



**హుజురాబాద్, జనం సాక్షి :** పట్టణంలో విద్యానగర్, కరీంనగర్ రోడ్, భద్రాద్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, 20వ శాఖను బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి బ్యాంక్ శాఖను సోమవారం ప్రారంభించారు. కరీం నగర్ జిల్లా సహకార అధికారి సముద్రాల రామానుజాచార్య స్ట్రాంగ్ రూమ్ ను ప్రారంభించారు.ప్రెసిడెంట్ షీలా రాజేంద్ర ప్రసాద్ ప్రత్యేక అతిథిగా పాల్గొని క్యాష్ కౌంటర్ ను ప్రారంభించారు.బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి మాట్లాడుతూ తమ బ్యాంక్ ఒక శాఖతో ప్రారంభమై నేడు 20వ శాఖ వరకు అంచెలంచెలుగా వ్యాపార విస్తరణ జరిగిందన్నారు. తమ బ్యాంక్ రూ. 930 కోట్లతో వ్యాపారం నడుస్తున్నదని తెలిపారు. గృహ, వ్యాపార, విద్య, చిన్న తరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు రుణాలను తక్కువ వడ్డీకి అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని అర్హులందరూ వినియోగించుకోవాలని ఛైర్మన్ అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంక్ సిఈ ఓ దాసరి వేణుగోపాల్, సన్నె ఉదయ్ ప్రతాప్. వైస్ చైర్మన్, వేముల పల్లి వెంకటేశ్వరావు , డైరెక్టర్స్ దేవత రాజా రావు, మద్ది పిచ్చయ్య, రేఖల భాస్కర్, బలుసు సాంబ మూర్తి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంఎస్ క్రికెట్ అకాడమీని ప్రారంభించిన సీఐ సూర్య నాయక్

**హయత్ నగర్, మార్చి 24 (జనం సాక్షి):** బండ్లగూడ వసంత విహార్ ఫంక్షన్ హాల్ సమీపంలో సాయి సుప్రభాత్ కాలనీ ఫతుల్ గూడలో ఎం ఎస్ క్రికెట్ కోచింగ్ సెంటర్ ను నాగోలు సీఐ సూర్య నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్య నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉండాలని క్రీడాకారులైన కోరుకుంటారని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసినటువంటి క్రికెట్ అకాడమీ లో ప్రతి ఒక్కరూ క్రీడలు ఆడి అటు ఊరికి రాష్ట్రానికి దేశానికి ఒక చక్కటి పేరు తీసుకురావాలని వారు అన్నారు. క్రీడలు ఆడటం వలన శరీర దారుఢ్యం చక్కగా పెరిగి చక్కటి ఆరోగ్యాన్నిస్తుందని అన్నారు. అకాడమీ యాజమాన్యం మురళి కుమార్ మాట్లాడుతూ పిల్లలు నేటి భవిష్యత్తుకి మీరే పునాదులని చక్కగా క్రీడల్లో రాణించాలన్నదే మా అకాడమీ ఉద్దేశమని అన్నారు. నైపుణ్యం కలిగిన వారితో శిక్షణ బౌలింగ్ బ్యాటింగ్ ఫీలింగ్ కసరత్తులు ఫిట్నెస్ సెక్షన్స్ నైపుణ్య అభివృద్ధి వ్యక్తిగత స్కిల్స్ ప్రొఫెషనల్ కోచింగ్ బాలురు, బాలికలు కోచింగ్ ఇవ్వబడునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోచ్ రమాకాంత్, విజయానంద్, అభిమానులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
25 మార్చి 2025

## రియల్ ఎస్టేట్ క్షీణత దేశవ్యాప్తంగా ఉన్న సమస్య

- అక్బరుద్దీన్ వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు కౌంటర్



**మంథని, (జనంసాక్షి) :** హైడ్రాతో హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఎంఐఎం శాసనసభ్యుడు అక్బరుద్దీన్ ఓవైసీ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడిన మాటలకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. రియల్ ఎస్టేట్ క్షీణత దేశవ్యాప్తంగా ఉన్న సమస్య అని, ఇది హైదరాబాద్‌ను మాత్రమే కాకుండా ముంబై, ఢిల్లీ బెంగళూరు వంటి మహానారాల్లో సైతం ఉందన్నారు. హైడ్రా (హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తి రక్షణ సంస్థ) విజయం, ప్రజలు దానిపై కలిగి ఉన్న నమ్మకంలో స్పష్టంగా కనిపిస్తున్నదన్నారు. 9వేలకు పైగా ఫిర్యాదులు హైడ్రాకు అందగా, 7000కు పైగా ఫిర్యాదులను హైడ్రా పరిష్కరించిందన్నారు. వాస్తవాలపై దృష్టి పెడదాం, కల్పనపై కాదు..అని మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపక్షాలకు హితవు పలికారు. అలాగే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన ఏ ప్రభుత్వ భూమిని అమ్మడం లేదని, తప్పుడు ప్రచారాన్ని అంతం చేయాలన్నారు.

# కత్తులు నూరుతున్న పార్టీలు

- పరస్పర విమర్శలతో వేడెక్కిన తెలంగాణ



**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** తెలంగాణలో టీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు దూకుడుగా తమ రాజకీయాలకు పదును పెడుతున్నాయి. ఎవరికి వారు పరస్పర విమర్శలతో వ్యూహ రచనలకు పూను కుంటున్నారు. ప్రత్యర్థులకు ఆలోచనలకు అందకుండా వ్యూహాలు రచించేస్తున్నారు. బిఆర్ఎస్ లక్ష్యంగా బిజెపి, కాంగ్రెస్ విమర్శలకు దిగుతున్నారు. గతంలో పదేళ్ల బిఆర్ఎస్ పాలనా పాపాలను లక్ష్యంగా చేసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి పాలనాతీరుపై ప్రజల్లో చర్చ చేస్తున్నారు. ఆయన పట్ల ప్రజల్లో ఆరాధనా భావం పోయిందని, అసలు రంగు బయటపడుతోందని బిఆర్ఎస్, బిజెపలు విమర్శకు పదను పెడుతున్నాయి. ఆరు గ్యారెంటీలు మాయమయ్యాయని, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఎదురుదాడి చేస్తున్నాయి. ఏదైనా చేయగలడన్న నమ్మకం ఇప్పుడు కెసిఆర్‌పై బలపడిందని బిఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు పాలనా వైఫల్యాలను కూడా ఎండగడుతున్నది. మరోవైపు రానున్న రోజుల్లో కెసిఆర్ వ్యూహం ఎలా ఉంటుందో చెప్పడం కష్టం. ప్రజల్లో ఆదరణ కోల్పోవడంతో ఆ పార్టీకి గడ్డుపరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే బిజెపి, కాంగ్రెస్ లక్ష్యంగా కెటిఆర్ విమర్శలకు దిగుతున్నారు. డీలిమిటేషన్ పై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. స్థానిక ఎన్నికల్లో గెలవడం ఈ మూడు పార్టీలకు అవసరం. అందుకే ఆచితూచి అడుగులు వేస్తున్నారు. బీజేపీ నేతలు సైతం తమ సర్వే ఫలితాల్లో పార్టీ ఏ చోట బలహీనంగా ఉంది.. ప్రజలు దృష్టిని ఆకర్షించేందుకు వేయాల్సిన ఎత్తుగడలేంటని కసరత్తు మొదలెట్టారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బిఆర్ఎస్‌కు ప్రత్యమ్నాయంగా నిలిచింది. సిఎంగా బాధ్యతలు చేపట్టాక అందరినీ కలుపుకోని వెళ్తున్న రేవంత్ రెడ్డికి అంతర్గత సమస్యలు చికాకు పెడుతున్నాయి. కాంగ్రెస్‌పై ప్రజల్లో నమ్మకం సడలుతోంది. అందుకు స్థానిక ఎన్నికల కోసం బిసి రిజర్వేషన్లు, కులగణన, వంటి అంశాలను అన్ని పార్టీలు బలంగా చటుతున్నాయి. ఎన్నికల నాటికి సిద్ధమయ్యేందుకు అన్ని పార్టీలు వ్యూహాలు పన్నుతున్నాయి.

## ఒకే ఏడాదిలో ఐదుసార్లు గుండెపోటు

- ఆరోగ్య సమస్యలున్నా పట్టించుకోలేదు
- తీవ్ర మనోవేదనకు గురైన తహసీల్దార్ గుండెపోటుతో మృతి




**కామారెడ్డి, మార్చి 24 (జనంసాక్షి) :** ఆ దంపతులిద్దరు ప్రభుత్వ ఉద్యోగులు. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదుసార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారి అధికారుల వేదనతో తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం.. నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

## రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు

- ఎంఎంటీఎస్ ఘటనపై బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతోనే ఘటనలని మండిపాటు



**హైదరాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మహిళలకు రోజురోజుకూ రక్షణ లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎంటీఎస్ రైలులో యువతిపై అత్యాచారయత్నం ఘటన పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రైల్వే ఎస్పీ చందన దీప్తితో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. తనను రక్షించుకునేందుకు రైలు నుంచి దూకిన యువతి ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని రైల్వే ఎస్పీ వద్ద ఎమ్మెల్సీ కవిత ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలపై అత్యాచార ఘటనలు రోజురోజుకూ ఎక్కువ అవుతున్నాయని, ఎక్కడా భద్రత లేకుండాపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఎంఎంటీఎస్, మెట్రో రైలులో కూడా వేధింపులు జరగటం బాధాకరమని, ఇప్పటికైనా లోకల్ రైల్లోనూ భద్రతను పెంచాలని ఆమె డిమాండ్‌చేశారు. మహిళలకు భద్రత కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం చెందాయని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని తాము పదేపదే చెబుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.

## కెసిఆర్‌పై అసత్య ఆరోపణలు

- బండి సంజయ్‌పై పోలీసులకు బిఆర్ఎస్ ఫిర్యాదు

**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణమాజీ సీఎం కేసీఆర్ దొంగ నోట్లు ముద్రించి ఎన్నికల్లో పంచాడంటూ కేంద్రం మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ మండిపడింది. ఈ మూరకు బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రావణ్‌తో పాటు పలువురు నేతలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, కిషోర్ గౌడ్, మన్నె గోవర్ధన్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. కేంద్ర మంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న బండి సంజయ్ తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్‌ను ఉద్దేశించి బీదర్‌లో దొంగ నోట్లు ప్రింటింగ్ చేసే మిషన్ ఉందంటూ చేసిన ఆరోపణలు ప్రజల మధ్య వైషమ్యాలు పెంచేలా ఉన్నాయన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలపై వెంటనే క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని కోరారు. తాను కేంద్రమంత్రి అనే విషయం మర్చిపోయి ఎలాంటి అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న బండి సంజయ్ తీరు సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు డా. కుర్వ విజయ్ కుమార్, అశ్విన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల బాధిత రైతులను ఆదుకోవాలి

- నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి
- మక్క కంకులు, మామిడి పిందెలతో బిజెపి ఆందోళన



**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** అసెంబ్లీకి బిజెపి సభ్యులు మక్క జొన్న కంకులతో ర్యాలీగా వచ్చారు. రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాలవర్షాలతో నష్టపోయని రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలోని పలు జిల్లాలో కురిసిన అకాల వర్షాలకు భారీగా పంట నష్టం వాటిల్లిందని, రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వడగండ్ల ,ఈదురు గాలుల కారణంగా వరి, మామిడి, మొక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. అకాల వర్షాల, వడగండ్ల కారణంగా కరీంనగర్, నిజామాబాద్ నష్టం వాట్టిందని ఆరోపించారు. అయితే వరి, మక్క కంకులతో రావడాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో బిజెపి సభ్యులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా వరి, మక్కజొన్న పంటలు నేలకొరిగాయి. పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షాలు అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చాయి. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో పంటలు దెబ్బ తిన్నాయి. వారం, పది రోజుల్లో కోతకొచ్చే పైర్లు నేలవాలాయి. మక్కజొన్నతో పాటు మామిడి రైతులు తీవ్రంగా నష్టపోయారు. సాగునీటి కష్టాలను అధిగమించి పంటలను కాపాడుకున్న రైతులను అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బ కొట్టాయి. చేతికొచ్చిన పంట ఎటూ కాకుండా పోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలు...వడగండ్లు, ఈదురుగాలుల వంటి ప్రకృతి వైపరిత్యం రైతన్నలకు గుండెకోతను మిగిల్చింది. గత రెండు రోజులుగా ఈదురుగాలులు, అకాల వర్షాలు, వడగళ్ల వానలకు అనేక జిల్లాల్లో విపరీతంగా పంట నష్టం వాటిల్లింది. గ్రామీణ ప్రాంతాల్లో ఈదురుగాలులకు విద్యుత్ లైన్లు నేతలకొరిగాయి. మరికొద్ది రోజుల్లో కోతలకు వచ్చే వరిపంట దెబ్బతింది. మామిడి పిందెలు,కాయలు నేలరాలాయి. మొక్కజొన్న, కర్బూజ పంటలకు నష్టం వాటిల్లినట్లు-తెలిపారు. జిల్లాల్లో పంటలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్న రైతులకు అకాల వర్షాలకు కనీటిపర్యంతం అవుతున్నారు. జరిగిన పంటనష్టాన్ని అంచనా వేసేందుకు వ్యవసాయ, రెవెన్యూ, విద్యుత్ యంత్రంగం రంగంలోకి దిగింది. ప్రధానంగా మామిడి, వరి, మొక్కజొన్న పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లుగా గుర్తించారు.

### తానా సదస్సుకు సిఎం రేవంత్‌కు ఆహ్వానం

**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా కాన్ఫరెన్స్ అమెరికాలో జూలై 3 నుంచి 5 వరకు జరగనున్నది. ఇందుకోసం ప్రముఖులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు సిఎం రేవంత్‌ను కూడా తానా ప్రతినిధులు ఆహ్వానించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి 24 వ తానా సదస్సుకు ఆహ్వానించారు.

### స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉన్నిక షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. ఎమ్మెల్సీ ఎంఎస్ ప్రభాకర్ పదవీ కాలం మే 1తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. మార్చి 28న నోటిఫికేషన్ విడుదలకానుంది. ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అదే నెల 7న నామినేషన్లను పరిశీలించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఏప్రిల్ 9 వరకు గడువు ఉంటుంది. అదే నెల 23న పోలింగ్ నిర్వహించనున్నారు. 25న ఫలితాలు ప్రకటిస్తారు.

### అక్రిడేషన్లు మరో 3నెలలు పొడిగింపు

**హైదరాబాద్, మార్చి24 (జనంసాక్షి) :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువును మరో మూడు నెలల పాటు పొడిగించారు. ఈ మేరకు సమాచారశృాఖ కమిషనర్ హరీశ్ ఉత్తర్వులు జారీ చేశారు. మార్చి 30వ తేదీతో ముగియనున్న అక్రిడేషన్ కార్డుల కాల పరిమితిని జూన్ 30వ తేదీ వరకు పొడిగించారు. అక్రిడేషన్ కార్డుల గడువును పొడిగించడం ఇది నాలుగోసారి. ఇప్పటికే అక్రిడేషన్ల పరిమితి, విధివిధానాలపై ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి ఓ నివేదిక సమర్పించారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

- కేసీఆర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని విన్నపం




**హైదరాబాద్, మార్చి 24 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కలిశారు. బీఆర్ఎస్ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరారు. గజ్వేల్ కాంగ్రెస్ నేత నర్సారెడ్డి ఆధ్వర్యంలో సిద్దపేట నుంచి పాదయాత్రగా ఆ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హైదరాబాద్‌కు తరలివచ్చారు. కేసీఆర్ అసెంబ్లీకి హాజరుకావడం లేదని... ఆయన కేసీఆర్ శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని వినతి పత్రం అందజేశారు. అదే విధంగా రాజ్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు కూడా వినతిపత్రం ఇవ్వనున్నారు.

2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే. 2023 డిసెంబరులో జరిగిన శాసనసభ సమావేశాల్లోనే కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే ఆ సమయంలో తుంటి ఎముకకు గాయమైన నేపథ్యంలో కేసీఆర్... శాసనసభకు వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయలేకపోయారు. ఆ తర్వాత గతేడాది ఫిబ్రవరిలో అసెంబ్లీ ప్రాంగణంలోని స్పీకర్ కార్యాలయంలో కేసీఆర్‌తో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేయించారు. అయితే ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ తొలిసారిగా గతేడాది జూలై 25న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా శాసనభకు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం సమయంలో దాదాపు రెండు గంటల పాటు కేసీఆర్ సభలో ఉన్నారు. ఆ రోజు తర్వాత మళ్లీ కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాలేదు. దాదాపు 7 నెలల తర్వాత మళ్లీ ఈ ఏడాది మార్చిలో కేసీఆర్ శాసనసభకు వచ్చారు. మార్చి 12వ తేదీన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగం వేళ కేసీఆర్ సభకు హాజరయ్యారు. ఆ తర్వాత ఇప్పటివరకు మళ్లీ కేసీఆర్ శాసనసభలో అడుగుపెట్టలేదు.

## ఎలక్ట్రిక్ వాహనాలకు భారీగా ప్రోత్సాహకాలు

- విద్యుత్ ఛార్జింగ్ సెంటర్ల ఏర్పాటుపై దృష్టి



**న్యూఢిల్లీ, మార్చి24 (జనంసాక్షి) :** ప్రస్తుతం అడ్డూ అదుపు లేకుండా పెరిగిపోతున్నపెట్రోల్, డీజిల్ ధరలతో వాహనదారులకు మరింత భారంగా మారుతోంది. ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాల్సిన ఆగత్యం ఏర్పడింది. ఎలక్ట్రిక్ వాహనాల ఆవశ్యకత పెరిగింది. ముఖ్యంగా వాహనాల ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పలు వాహనాల తయారీ కంపెనీలు ఎలక్ట్రిక్ వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నాయి. దీంతో వాహనదారులు కూడా ఎలక్ట్రిక్ వాహనాల వైపు మొగ్గు చూపుతున్నారు. తయారీదారులను ప్రోత్సాహించాని కేంద్రం కూడా ఆలోచిస్తోంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలను గణనీయంగా తగ్గిస్తున్నాయి. ఇది అమల్లోకి వస్తే రానున్న రెండు మూడేళ్లలో ఈ తరహా వాహనాలకు గిరాకీ పెరగ గనుంది. కేంద్ర ప్రభుత్వం కాలుష్యానికి కారణమవుతున్న పెట్రోల్, డీజిల్ వాహనాలను తగ్గించి కేవలం ఎలక్ట్రిక్ వాహనాలనే నడపాలని భావిస్తోంది. ఇందుకోసం ఓ భారీ ప్రణాళిక సైతం రచించింది. ఇప్పటికే చాలా మంది పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతుండటంతో ఎలక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేస్తున్నారు. ముందుగా ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అందుబాటులోకి రాగా, కార్లు కూడా వచ్చేస్తున్నాయి. ఇక రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ వాహనాలు ధరలు తగ్గనున్నాయని కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. అలాగే ఛార్జింగ్ స్టేషన్లు కూడా అధిక మొత్తంలో ఏర్పాటు అయ్యేందుకు అనుమతులు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. వచ్చే రెండేళ్లలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు సమానంగా ఎలక్ట్రిక్ వాహనాల ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెద్దగా లేవు. ధరల విషయంలో పలు డిస్కౌంట్లు, ఆఫర్లు చేస్తోంది ప్రభుత్వం. భారత్‌లో భారీ మొత్తంలో ఎలక్ట్రిక్ వాహనాలను తీసుకువచ్చేందుకు అటు కేంద్రం, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. దీంతో వాహనాల ధరలు దిగి వస్తాయని మంత్రి తెలిపారు. ఇక ఎలక్ట్రిక్ వాహనాలు అందుబాటులోకి వస్తుండటంతో ఛార్జింగ్ స్టేషన్లు కూడా భారీగా ఏర్పాటు కానున్నాయి. ఫేమ్ ఇండియా స్కీమ్ ఫేస్ 2 కింద 16 జాతీయ రహదారులు, 9 ఎక్స్‌ప్రెస్‌వేలపై 1576 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్‌లను మంజూరు చేసింది కేంద్ర మంత్రిత్వశాఖ. జాతీయ రహదారుల వెంట ఇరు వైపులా ప్రతి 25 కిలోమీటర్ల దూరంలో ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు కానుంది. అలాగే హేవీ డ్యూటీ వెహికిల్స్ కోసం జాతీయ రహదారులపై ప్రతి 100 కి.మీలకు ఇరు ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తోంది. వీటిలో 266 ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్లను ఏపీలోని రహదారులపై, తెలంగాణలో 138 స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్టు భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ గతంలోనే ప్రకటించింది. ఇందులో భాగంగా 25 రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 68 నగరాలలో 2,877 ఛార్జింగ్ స్టేషన్‌లు మంజూరు చేసింది. ఇవి పక్కాగా అమలు చేస్తే ఇంధనల ధరలపై పెట్టుబడులు పెట్టాల్సిన ఆగత్యం ఉండదు. అలాగే ధరల భయం కూడా ఉండదు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370